అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

మంగళవారం 21-3-2023 సమగ్ర తెలుగు దినపత్రిక www.navatelangana.com

సంపుటి : 9 సంచిక : 28 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | 10 పేజీలు వెల : 6.50



10 గంటలు ఇంటరాగేషన్

నేడు మళ్లీ ఈడీ ముందుకు కవిత

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితను పది గంటలపాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ చేసింది. మరోసారి విచారణకు రావాలంటూ ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. కవితను మంగళవారం (మార్చి 21) ఉదయం 11 గంటలకు రమ్మన్నారు. సోమవారం కవితను ఈడీ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. డాక్యుమెంటేషన్, వాంగ్మూలంపై కవిత సంతకాలు కూడా తీసుకున్నారు. ఈడీ సంధించిన పలు ...2లో



రైతులను రక్షించండి... దేశాన్ని కాపాడండి

కార్పొరేట్లను తరిమికొట్టండి

- ఆత్మహత్యలు కాదు.. పోరాటమే మార్గం
- రైతు వ్యతిరేక మోడీ సర్కార్‌కు ఇక గడ్డు రోజులే
- దేశం నలుమూలలకు ఆందోళన : కిసాన్ మహాపంచాయత్‌లో ఎస్కేఎం నేతలు

న్యూఢిల్లీ: 'రైతులను రక్షించండి, దేశాన్ని కాపాడండి...కార్పొరేట్లను తరిమికొట్టండి" అంటూ సంయుక్త్ కిసాన్ మోర్చా (ఎస్కేఎం) నేతలు పిలుపు ఇచ్చారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడొద్దని, నిరంతర పోరాటమే మార్గమని స్పష్టం చేశారు. సోమవారం నాడిక్కడ రాంలీలా మైదానంలో జరిగిన కిసాన్ మహాపంచాయత్‌లో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది రైతులు పాల్గొన్నారు. ఢిల్లీ నలుమూలల నుంచి ప్రదర్శనలతో రైతులు ప్లకార్డులు చేబూని నినాదాల హోరెత్తిస్తూ రాంలీలా మైదానానికి చేరుకున్నారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ బుజ్జగింపు విధానాలపై రైతాంగం పోరాట ఘోషగా ఈ మహా పంచాయత్ మారింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ...2లో

బీజేపీవి బరితెగింపు దాడులు

తెలంగాణ ప్రగతికి అడుగడుగునా అడ్డంకులు



- పనికిమాలిన పార్టీల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- మరోసారి బ్రహ్మాండమైన విజయం తథ్యం
- కార్యకర్తలే నాబలం..బలగం...
- ఇది ఎన్నికల సంవత్సరం.. ప్రజల్లోనే ఉండండి... : బీఆర్‌ఎస్ శ్రేణులకు సీఎం కేసీఆర్ సందేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


కేంద్రంలోని బీజేపీ బరితెగింపు దాడులకు పాల్పడుతూ తెలంగాణ ప్రగతికి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నదని బీఆర్‌ఎస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కుల మతాల కుమ్ములాటల వల్ల అన్ని వనరులూ వసతులూ ఉండి కూడా భారతదేశం భంగపడుతున్నదని చెప్పారు. ఒక్క తెలంగాణ రాష్ట్రం బాగుంటే సరిపోదనీ, దేశం కూడా బాగుండాలనే ఉద్దేశంతోనే బీఆర్‌ఎస్‌కు శ్రీకారం చుట్టినట్టు పేర్కొన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయనీ..మరోసారి తమ పార్టీ బ్రహ్మాండమైన విజయం సాధించడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలే తన బలం,బలగమంటూ పేర్కొన్న సీఎం... పనికిమాలిన పార్టీల దుష్ప్రచారాన్ని ఎక్కడికక్కడ తిప్పికొడుతూ ఎన్నికల వేళ నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం కేసీఆర్ రెండు పేజీల ఆత్మీయ సందేశాన్ని బీఆర్‌ఎస్ శ్రేణులకు విడుదల ...9లో

పాలక ప్రతి పక్షమా!

పార్లమెంట్‌లో బీజేపీ వింత ధోరణి

- యూకేలో రాహుల్ ప్రసంగమే సాకు
- క్షమాపణలకు అధికార పార్టీ డిమాండ్
- నిరసనలు, నినాదాలతో ప్రతిపక్షంపై ఎదురుదాడి
- అదానీ, ఇతర సమస్యలను పక్కదారి పట్టించే వ్యూహం : రాజకీయ విశ్లేషకులు

దేశంలో అదానీ అంశం మొదలుకుని అధిక ధరల వరకు.. భారత్ అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. వీటిపై పార్లమెంటులో ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేంద్రంపై ఉన్నది. అయితే, మోడీ సర్కారు మాత్రం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ తమ బాధ్యతను విస్మరిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలకపక్షమే ప్రతిపక్షంగా మారి ఎదురుదాడికి దిగుతున్నదని అంటున్నారు.



న్యూఢిల్లీ : పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షం గొంతును మోడీ సర్కారు ఉద్దేశపూర్వకంగా అణచివేస్తోంది. ప్రతిపక్ష నాయకుల గొంతు బయటి ప్రపంచానికి వినిపించకుండా చేస్తున్నది. ఇందుకు యూకేలో రాహుల్ గాంధీ చేసిన ప్రసంగాన్ని సాకుగా వాడుకుంటున్నది. రాహుల్ క్షమాపణలు చెప్పాలని రభస సృష్టిస్తున్నది. పార్లమెంటులో ...9లో



మోడీ షేమ్ షేమ్.. 'వుయ్ వాంట్ జేపీసీ'

- స్తంభించిన పార్లమెంట్

న్యూఢిల్లీ: అధికార, ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలతో పార్లమెంట్ స్తంభించింది. దీంతో గందరగోళం మధ్య పార్లమెంటు ఉభయ సభలు మంగళవారానికి వాయిదా పడ్డాయి. దీంతో పార్లమెంటులో ప్రతిష్టంభన ఆరో రోజు కొనసాగింది. అదానీ కేసులో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) విచారణకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష ఎంపీలు ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేయగా, అధికార బీజేపీ ఎంపీలు యూకేలో రాహుల్ గాంధీ చేసిన ప్రజాస్వామ్య వ్యాఖ్యలకు ...9లో

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

ఎకరాకు రు.20వేలు ఇవ్వాలి : తమ్మినేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రు.20వేల నష్టపరిహారమిచ్చి ఆదుకో వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత నాలుగు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు రాష్ట్రంలో ఐదు లక్షల ఎకరాల్లో ధాన్యం, మామిడి, మొక్కజొన్న, జొన్న, పసుపు, పొద్దుతిరుగుడు, కూరగాయలు తదితర పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. పిడుగులు పడటంతో ప్రాణనష్టం, ఆస్తినష్టం జరిగిందని తెలిపారు. గొర్రెలు, మేకలు, ...9లో

హిందూ మతానికి బీజేపీకి సంబంధం లేదు

మతాల మధ్య చిచ్చు పెట్టడమే ఆపార్టీ సిద్ధాంతం

- అందుకోసం రాముడిని వాడుకుంటున్నారు
- భద్రాచలం సీపీఐ(ఎం)దే...
- మరోసారి ఎర్రజెండా ఎగరేస్తాం : జనచైతన్యయాత్రలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

దుమ్ముగూడెం నుంచి ఎస్ఎస్ఆర్ శాస్త్రి

హిందూమతానికి బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఓట్లు దండుకోవడం కోసం మతాల మధ్య చిచ్చు పెట్టడమే బీజేపీ సిద్ధాంతం అనీ, దానికోసం వారు శ్రీరాముడిని వాడుకుంటున్నారని స్పష్టం చేశారు. చాతుర్వర్ణ వ్యవస్థను అమలు చేయాలని ఆపార్టీ సిద్ధాంతకర్త గోల్వాల్కర్ పేర్కొన్నారనీ, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం స్థానంలో మనుధర్మశాస్త్రాన్ని అమలు చేయాలని ప్రయత్నిస్తున్నారనీ చెప్పారు. సీపీఎం జనచైతన్యయాత్ర సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల నుంచి ప్రారంభమై దుమ్ముగూడెం, భద్రాచలం టౌన్‌కు చేరింది. రెండు చోట్లా జరిగిన బహిరంగ సభల్లో తమ్మినేని వీరభద్రం మాట్లాడారు. భద్రాచలం అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ అవినీతి కుంభకోణాలకు పాల్పడిందంటూ వాటిని ...10లో



CPIM జన చైతన్య యాత్ర




ప్రమాదంలో దేశం

అర్థం చేసుకోవటమే మల్లు స్వరాజ్యానికి నిజమైన నివాళి

- ప్రథమ వర్ధంతి సభలో ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె శ్రీనివాస్
- స్వరాజ్యమంటే పోరాటం... అదే స్ఫూర్తితో ఉద్యమిద్దాం : ఎస్ పుణ్యవతి
- బతుకంతా పోరాటమే:తెలకపల్లి రవి
- సభలో 'యోధ' పుస్తకావిష్కరణ

వివరాలు 2లో..



గిట్టుబాటు ధర రాక రైతు, ధరలు పెరిగి సామాన్యుడు విలవిల!!

సిట్‌కు ఆధారాలు ఇవ్వ.. సీబీఐకి ఇస్తా

- కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉన్న ప్రశ్నాపత్రాలు తీసుకెళ్తే.. చైర్మెన్‌కు తెలియదా? : రేవంత్‌రెడ్డి

వివరాలు 9లో..



సీల్డ్ కవర్లు వద్దు

- ఈ సంప్రదాయానికి ముగింపు పలకాలి
- న్యాయస్థానంలో పారదర్శకత ఉండాలి : ఓఆర్‌ఓపీ కేసులో సుప్రీం చురకలు



న్యూఢిల్లీ: దేశంలో అర్హులైన మాజీ సైనికులకు వన్ ర్యాంకు-వన్ పెన్షన్ (ఓఆర్‌ఓపీ) బకాయిల చెల్లింపుల అంశంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ అంశంపై అభిప్రాయాలను సీల్డ్ కవర్‌లో సమర్పించడంపై సర్వోన్నత ...9లో

ఎర్ర బంగారం రికార్డ్ బ్రేక్

క్వింటా మిర్చి రూ.25,550

- వేలం జెండా పట్టిన మంత్రి పువ్వాడ
- ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో రికార్డు స్థాయి ధర



నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో తేజ రకం కొత్త మిర్చికి రికార్డు స్థాయిలో ధర పలికింది. ఖమ్మం మార్కెట్ చరిత్రలో అత్యధికంగా క్వింటా మిర్చికి ధర రూ. 25,550 పలకడం ఇదే ప్రథమం. ఖమ్మం మార్కెట్‌ను అంతర్జాతీయ మార్కెట్‌కు చిరునామాగా తీర్చిదిద్దుతామని చిల్లీస్‌కు హబ్‌గా చేస్తామని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఖమ్మం వ్యవసాయ మిర్చి మార్కెట్‌లో నిర్వహించిన వేలం పాటలో మంత్రి పాల్గొని జెండా పట్టి ధర నిర్ణయించారు. ఈ ...9లో

మన భూములపై అదానీ కార్పొరూట్

మచిలీపట్నం పోర్టు దారి కోసం ఖమ్మం జిల్లాలో భూసేకరణ

- ఖనిజ నిక్షేపాలు, సారవంతమైన భూములు లాక్కునే యత్నం
- నాగపూర్ - అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే పనులు స్పీడప్
- మొదటి ప్యాకేజీకి రూ.984 కోట్లు.. కేంద్ర మంత్రి గడ్కరీ ట్వీట్
- ప్రజాభిప్రాయ సేకరణలో రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత
- అలైన్‌మెంట్ మార్చాలన్న కలెక్టర్.. కుదరదంటున్న ఎన్‌హెచ్ అధికారులు
- సీపీఐ (ఎం), రైతుసంఘాల పోరాటం.. నేడు జిల్లాకు 'జన చైతన్య యాత్ర'



(ఫైల్)

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి (కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి)

తమ దోస్త్ అదానీ కోసం మోడీ అండ్ కో ఎంతకైనా తెగిస్తుంది.. ఎందాకైనా వెళ్తుందనేందుకు ఖమ్మం జిల్లా మీదుగా వెళ్ళే గ్రీన్ ఫీల్డ్ (ఎక్స్‌ప్రెస్) హైవేనే ఓ నిదర్శనం. కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రాతినిధ్యం వహిస్తున్న మహారాష్ట్రలోని నాగపూర్ పార్లమెంటరీ స్థానం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి వరకు నిర్మించే గ్రీన్ ఫీల్డ్ హైవేకు భూములిచ్చేందుకు రైతులు నిరాకరిస్తున్నారు. అయినా మచిలీపట్నం పోర్టును హస్తగతం చేసుకున్న కార్పొరేట్ దిగ్గజం అదానీ ప్రయోజనం కోసం నిర్మించే ఈ హైవే ఏ ఒక్కచోటా ఇప్పటికే ఉన్న రహదారులను అనుసరించదు. కేవలం పంట చేల మీదుగా నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించి.. తదనుగుణంగా భూ సేకరణ చేసేందుకు విశ్వయత్నాలు చేస్తున్నారు. తెలంగాణలోని ...2లో

రైతులను రక్షించండి...దేశాన్ని కాపాడండి

(మొదటిపేజీ తరువాయి)

ఎస్కేఎం నేతలు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాల అమలు, రైతు వేధింపులకు పాల్పడిన మోడీ ప్రభుత్వానికి గడ్డు రోజులు రానున్నాయని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన ఈ మహా పంచాయితీతో ఆందోళన దేశం నలుమూలలకూ విస్తరిస్తుందని తెలిపారు. గ్రామాలవారీగా రైతులను సంఘటితం చేసి పోరాటంలో భాగస్వామ్యం చేస్తామన్నాని పేర్కొన్నారు.

దేశమంతటా పోరాటం: విజ్జూ కృష్ణన్

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు, కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా దేశమంతటా పోరాటం విస్తరిస్తుందని ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జూ కృష్ణన్ అన్నారు.కిసాన్ సభ నేతృత్వంలో విజయవంతమైన మహారాష్ట్ర రైతుల లాంగ్ మార్చ్‌ను విజ్జూ కృష్ణన్ ఉదహరించారు. రైతులు ఎక్కడ సంఘటితమై పోరాడారో, అక్కడ ప్రభుత్వం దిగొచ్చిందని అన్నారు. దేశంలో రైతుల పరిస్థితి మరీ అధోగతిలో ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రత్యామ్నాయ విధానాల కోసం దేశం బలమైన పోరాటాన్ని చూస్తుందని ప్రకటించారు.

కేరళ తరహాలో రైతు రుణ ఉపశమన చట్టం తీసుకురావాలి :వడ్డే శోభానాద్రీశ్వరరావు

కేరళ తరహాలో జాతీయస్థాయిలో రైతు రుణ ఉపశమన చట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం రైతుల పట్ల అంతులేని వివక్ష చూపుతోందని విమర్శించారు. అధి కారంలోకి వస్తే స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించిన మోడీ ప్రభుత్వం, దాన్ని అమలు చేయ లేదని దుయ్యబట్టారు. రైతాంగాన్ని, వ్యవసాయాన్ని, కార్పొరేట్లకు కట్టబెట్టి విధానాలు అమలు చేస్తుందని విమర్శించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌కు మంగళం పాడే విద్యుత్ బిల్లును తీసుకొచ్చారని విమర్శించారు. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో మరణించిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీ నుంచి ఎస్కేఎం నేతలు రావుల వెంకయ్య, కెవివి ప్రసాద్, ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, కుర్రా నరేంద్ర, కొల్లా రాజమోహన్, చుండూరు రంగారావు, గుండపనేని ఉమా వరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు ఎం. యెల్ల మందారావు తదితరులు పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

ఏప్రిల్ 30న భవిష్యత్ కార్యాచరణ

ఏప్రిల్ 30న కిసాన్ మోర్చా జనరల్ బాడీ సమావేశమై భవిష్యత్ పోరాటాలను వివరిస్తుందని చెప్పారు. అంతకంటే ముందు రాష్ట్రాల్లో ప్రదర్శనలు, యాత్రలు నిర్వహిస్తామన్నారు. మహా పంచాయతీలో రైతు నాయకులు రాకేశ్ తికాయత్, దర్శన్ పాల్, అవిక్ సాహా, విజ్జూ కృష్ణన్, రుల్దు సింగ్ మాన్సా, తాజిందర్ సింగ్ విర్క్, జోగిందర్ సింగ్, ఉగ్ర హాన్ వంటి దాదాపు 50 మంది నాయకులు మాట్లా డారు. కేంద్ర ప్రభుత్వం రాంలీలా మైదానం, పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు, పారామిలిటరీ బలగాలు మోహరించాయి.

అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలి :జక్కుల వెంకటయ్య

అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య డిమాండ్ చేశారు. అటవీ నియమాల పేరుతో అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేయడాన్ని ఆపాలని, 2006 అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎండి కాజా మొద్దీన్, మహేష్, పరంజ్యోతి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రితో ఎస్కేఎం బృందం భేటీ

అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడు హన్నన్ మొల్లా ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా నాయకులు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, సహాయ మంత్రి కైలాష్ చౌదరిని కలిసి పది డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. తమకు ఇచ్చిన లిఖితపూర్వక హామీలను సకాలంలో అమలు చేయకుంటే దేశంలో తీవ్ర ఆందోళనలు తప్పవని 15 మంది సభ్యుల బృందం హెచ్చరించింది. దీంతో చర్చలకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి తెలిపారు. అక్కడ నుంచి ఎస్కేఎం నాయకులు మహా పంచాయతీ వేదిక వద్దకు వచ్చి ప్రభుత్వం ఇచ్చిన సమాచారాన్ని రైతులకు వివరించారు. కనీస మద్దతు ధర, రుణమాఫీ, మద్దతు ధరపై కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఏర్పాటు చేసిన కమిటీని రద్దు చేసి, రైతు నాయకులతో కూడిన కొత్త కమిటీని వేయాలని, విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలని, రైతులకు, వ్యవసాయ కార్మికులకు పెన్షన్ వంటి డిమాండ్లను కేంద్రమంత్రికి వివరించారు.

10గంటలు ఇంటరాగేషన్

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నలకు కవిత నుంచి ఎలాంటి రియాక్షన్ కూడా లేదని తెలిసింది. మొత్తం 20 ప్రశ్నలు కవితకు సంధించినట్టు తెలిసింది. ఉదయం కవిత, అరుణ్ పిళ్లైని కలిపి ఈడీ అధికారులు విచారించారు. ముఖ్యంగా పిళ్లైతో కవితకు ఉన్న వ్యాపార సంబంధాలు, మద్యం కుంభకోణంలో సౌత్ గ్రూప్ పాత్రపై కవితను ఈడీ ప్రశ్నించినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. తొలుత ఉదయం 10.20 గంటలకు సీఎం కేసీఆర్ నివాసంలో అందరికీ పిడికిలి చూపిస్తూ అభివాదం చేశారు. అక్కడ నుంచి తన భర్త అనిల్‌తో కలిసి కవిత ఈడీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఆమె భర్తను నిలిపివేశారు. ఆమె ఒక్కరినే అనుమతించారు. విచారణ అనంతరం కవిత ఈడీ కార్యాలయం నుంచి బయటకు వచ్చే ముందు కారు ఎక్కుతూ విక్టరీ సింబల్ చూపించారు. ఈడీ కార్యాలయానికి తెలంగాణ అడిషనల్ ఏజీ, సోమా భరత్, గండ్ర మోహన్ రావు వెళ్లారు.

భయపడి కాదు... చట్టంపై గౌరవంతో: ఎంపీ రంజిత్ రెడ్డి

ఈడీ ముందు కవిత విచారణకు హాజరవుతారని బీఆర్ఎస్ ఎంపీ రంజిత్ రెడ్డి ముందుగానే మీడియాకు వెల్లడించారు. కవిత భయపడి ఈడీ ముందు విచారణకు హాజరుకావడం లేదని, చట్టంపై ఉన్న గౌరవంతో విచారణకి వెళ్తున్నట్టు చెప్పారు. ప్రతిపక్షాలను టార్గెట్ చేసి కేంద్రం దర్యాప్తు సంస్థలతో దాడులు చేస్తోందని ఆరోపించారు. ఇతరులపై విచారణ చేయకుండా, కేవలం ప్రతిపక్షాలపై దాడులు జరుపుతున్నారని విమర్శించారు.

ఢిల్లీ లిక్కర్ స్కాంతో కవితకేం సంబంధం: మంత్రి శ్రీనివాస్ గౌడ్

ఢిల్లీ మద్యం కుంభకోణంతో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కవిత విచారణకు హాజరయ్యే ముందు ఆయన తుగ్లక్ లోని నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ ఆడబిడ్డపై కేంద్రం కక్ష గట్టిందని ఆరోపించారు. దర్యాప్తు సంస్థలను ఆమె పై ఉసిగొల్పుతున్నారన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐలు కేంద్రం చేతుల్లో ఉంటాయన్నారు. వాళ్లు ఎలా చెప్తే దర్యాప్తు సంస్థలు అలా వింటాయన్నారు. అదానీ లక్షల కోట్లు దోచుకుంటే దానిపై పార్లమెంట్ లో చర్చ, దర్యాప్తు సంస్థలతో విచారణ లేదని విమర్శించారు.

ఏప్రిల్ 3 వరకు మనీశ్ సిసోడియా కస్టడీ పొడిగింపు

ఢిల్లీ మద్యం కుంభంకేసులో ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడిని ఏప్రిల్ 3 వరకూ రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. మనీశ్ సిసోడియా జ్యుడిషియల్ కస్టడీ ముగియడంతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిబిఐ ప్రత్యేక కోర్టులో ఆయనను సీబీఐ హాజరుపరిచింది.

అరుణ్ పిళ్లైకి 14 రోజుల కస్టడి పొడిగింపు

ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరుణ్ రామ చంద్ర పిళ్లైకి సీబీఐ ప్రత్యేక కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించింది. ఏప్రిల్ 3 వరకు రిమాండ్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు ఈడి కస్టడీకి అప్పగిస్తూ విధించిన 14 రోజుల గడువు ముగియడంతో సోమవారం అరుణ్ పిళ్లై ని అధికారులు సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి నాగ్ పాల్ ముందు హాజరుపరిచారు. అరుణ్ పిళ్లై తరపున సీనియర్ అడ్వకేట్లు మనుశర్మ, అనుజ్ తివారి, కౌశల్ జీట్ కైత్‌లు హాజరయ్యారు.

అభిషేక్ బోయిన్‌పల్లికి బెయిల్ నిరాకరణ

మద్యం కుంభంకోణంలో ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న అభిషేక్ బోయిన్‌పల్లికి ఢిల్లీ హైకోర్టు షాకిచ్చింది. అభిషేక్‌కి మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది.

'తెలంగాణ పిటిషన్‌పై మీ స్పందన ఏంటీ..?'

న్యూఢిల్లీ : తెలంగాణ శాసనసభ ఆమోదించిన పది బిల్లులకు ఆమోద ముద్ర వేసేలా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను ఆదేశించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందన తెలపాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పది బిల్లులను ఆమోదించలేదంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ జెబి పార్దీవాలాతో కూడిన ధర్మాసనం విచారించింది. తెలంగాణ ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే వాదన లు వినిపిస్తూ గవర్నర్ కార్యదర్శికి నోటీసులు ఇవ్వా లని కోరారు. గవర్నర్‌కు నోటీసులు ఇవ్వొద్దని సొలిసి టర్ జనరల్ తుషార్ మెహతా విజ్ఞప్తి చేశారు. దీంతో సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు ఇస్తామని తెలిపారు. గవర్నర్‌కు, కేంద్రా నికి నోటీసులు ఇస్తే అది తప్పుడు సంప్రదాయానికి దారి తీస్తుందనీ, గవర్నర్ పదవి రాజ్యాంగ బద్ధమైన దనీ, అటువంటి వారికి నోటీసులు ఇవ్వడం సరికా దని తుషార్ మెహతా అన్నారు. తెలంగాణ ప్రభు త్వం చెబుతున్న బిల్లుల్లో కొన్నింటిని కొద్ది రోజుల కిం దటే పంపారనీ, అసలు విషయం ఏమిటో తెలు సుకొని కోర్టుకు నివేదిస్తానని తుషార్ మెహతా ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఈ నెల 27 నాటికి కోర్టుకు వివరాలు తెలపాలని సీజేఐ చంద్రచూడ్ సూచించి, తదుపరి విచారణను వాయిదా వేశారు.

కష్టజీవుల వ్యతిరేక విధానాలపై ప్రతిఘటన

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ :ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్



న్యూఢిల్లీ : కార్మిక, కర్షక, కష్టజీవులపై భారాల మోపుతున్న మోడీ విధానాలను ప్రతిఘటించటానికి ఏప్రిల్ 5న చలో ఢిల్లీకి తరలిరావాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పిలుపునిచ్చారు. పంజాబ్‌లోని జలంధర్‌లో ప్రజా పోరాటాల యోధుడు హరి కిషన్ సింగ్ సూర్జీత్ ఫోటోతో ముద్రించిన టీషర్ట్‌లను చలో ఢిల్లీ ప్రచార ఉద్యమం లో భాగంగా ఆయన ఆవిష్కరించారు. ఆ టీ షర్ట్‌లతో చలో ఢిల్లీకి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున కష్టజీవులు తరలిరానున్నారని వెంకట్ తెలిపారు. వామపక్షాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు దశాబ్దాలుగా చేసిన పోరాటాల ఫలితంగా యూపీఏ ప్రభుత్వ హయాంలో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నిధులు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు.

గతేడాది కంటే ఈ ఏడాది 33శాతం నిధులు తగ్గించిందని అన్నారు. దీనివల్ల వేతనాలు రాక కూలీలు పనులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. కూలీలు పనులకు రావటం లేదనే కారణంతో ఉపాధి చట్టాన్ని కనుమరుగు చేయాలని మోడీ ప్రభుత్వం కుట్ర పన్నిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్లకు కట్టబెడుతున్నారనీ, ఈ విధానాలను ప్రతిఘటిస్తూ కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ ర్యాలీ ఏప్రిల్ 5న ఢిల్లీలో లక్షలాది మందితో జరుగుతుందని ఆయన తెలిపారు.

ప్రమాదంలో దేశం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రస్తుతం మనదేశం ఎదుర్కోబోయే ప్రమాదం గురించి మాట్లాడటమే మల్లు స్వరాజ్యానికి మనమిచ్చే నిజమైన నివాళి అని ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె శ్రీనివాస్ చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభను ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు బి హైమావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ... స్వరాజ్యం తపన, మాటలు, పోరాట కాంక్ష, ఉద్యమం..ఇలా అన్ని అంశాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. పేదలంతా బాగుండాలని ఆమె కోరుకున్నదనీ, చివరి వరకు ఏ రంగంలో ఉన్నా పోరాటాన్ని కొనసాగించిందని గుర్తుచేశారు. చనిపోయే ముందు కూడా బిగించిన పిడికిలితో పలకరించిందనీ, ఆ పిడికిలి ఒక పోరాట రూపమని గుర్తుచేశారు. స్వరాజ్యం చివరి దశలో సైతం దేశ పరిస్థితుల గురించి ఆందోళన చెందారని తెలిపారు. ఆ పోరాట యోధురాలినే కలవరపాటుకు గురిచేసిన అలాంటి ప్రమాదకర పరిస్థితుల గురించి అందరం మాట్లాడాల్సిందేనన్నారు. నాడు తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయుధం చేతబట్టుకుని ఎన్ని పనులు చేశారనే విషయాన్ని ఓ సందర్భంలో తనతో చెప్పారని గుర్తుచేసుకున్నారు. సమాజంలోని అనేక పొరల్లో దాగిన, ప్రజల్ని పీడిస్తున్న సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు స్వరాజ్యం కృషి చేశారని చెప్పారు. ఆమె పోరాట స్ఫూర్తితో దేశం ఎదుర్కొంటున్న ఒక పెద్ద ప్రమాదాన్ని నిర్వీర్యం చేసేందుకు ఎలాంటి శషబిషలు లేకుండా, మీనమేషాలు లెక్కించకుండా లక్ష్యంతో పనిచేయాలన్నారు. ఆమె స్ఫూర్తికి న్యాయం చేయాలంటే రాజకీయాల్లో కాలయాపన పనికి రాదని చెప్పారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కమిటి ప్రచురించిన 'యోధ' స్వరాజ్యం యాదిలో అనే పుస్తకాన్ని ఆ సంఘం జాతీయ కోశాధికారి ఎస్ పుణ్యవతి అవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ.. స్వరాజ్యానికి మరణం లేదనీ, స్వరాజ్యమంటేనే పోరాటమని చెప్పారు. ఆమె జీవితమే ఒక పోరాట గ్రంథమన్నారు. స్వరాజ్యం యాదిలో ఇప్పుడు మనం ఎలా బతకాలన్నదే పెద్ద ప్రశ్నగా ఉందన్నారు. ఆమె ఏ లక్ష్యం కోసం బతికారో..ఆ లక్ష్య సాధనకోసం ప్రతినబూనాలని చెప్పారు. నాలుగు వేల మంది పోరాట యోధుల అమరత్వంతో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగితే..ఆ ఎర్రజెండా భిక్షనే నేడు మనం తినే మెతుకులని చెప్పారు. పెత్తనానికి, బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వీరనారి మల్లు స్వరాజ్యమని నివాళులర్పించారు.

మల్లు స్వరాజ్యం ఓ అరుణ తారని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రజాశక్తి పూర్వ సంపాదకులు తెలకపల్లి రవి అన్నారు. ఆమెను తలుచుకుంటేనే చైతన్యం ఉరకలెత్తుతుందని చెప్పారు. దేశ వ్యాప్తంగా సామాజిక పోరాటాలకు ఆమె ప్రతిబింబమని తెలిపారు. ఆమె జీవితమంతా పోరాటమేనని చెప్పారు. స్వరాజ్యం ఒక వికసించిన విద్యుత్‌తేజమన్నారు. ఆమెను కదలికలో తప్ప స్తబ్దతలో చూడలేమన్నారు. మహిళా చైతన్యానికి ఆమె సజీవ నిర్వచనమని తెలిపారు.

స్వరాజ్యం స్వతంత్రురాలని ఐద్వా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి చెప్పారు. ఆమె వ్యక్తికాదు.. ఒక ఉద్యమమన్నారు. సామాజిక ఆర్థిక విషయాలను ఒడిసిపట్టుకోవటంలో శక్తివంతురాలని పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలో ప్రారంభమైన సారా ఉద్యమాన్ని రాష్ట్రమంతా విస్తరించటంలో ఆమె పాత్ర మరవలేనిదన్నారు. ప్రస్తుతం దేశం తిరోగమనవాదుల చేతుల్లో ఉందనీ, దాన్ని కాపాడుకోవాలంటే..స్వరాజ్యం స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పెత్తందార్ల దోపిడికి వ్యతిరేకంగా అలుపెరగని పోరాటాలు నిర్వహించిన వీర వనిత మల్లు స్వరాజ్యమని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి చెప్పారు. పువ్వు పుట్టగానే పరిమళించినట్టు ఆమె చిన్న నాటి నుంచే దోపిడి వ్యతిరేక పోరాట మార్గాన్ని ఎంచుకున్నారని చెప్పారు. నిత్యం జనంలో ఉండాలని ప్రబోధించేవారని గుర్తుచేశారు. ఆమె స్ఫూర్తితో ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఐద్వా ఉపాధ్యక్షులు టి జ్యోతి, ఎంవీ ఫౌండేషన్ నాయకులు వెంకటరెడ్డి, పీఓడబ్ల్యు నాయకులు వి. సంధ్య జి. ఝాన్సి, భూమిక ఎడిటర్ కొండవీటి సత్యవతి, సజయ, కపోతం రెడ్డి, కొండపల్లి పవన్, సారంపల్లి మల్లారెడ్డి, మహిళా సమాఖ్య నాయకులు సృజన, కృష్ణబాయి, ఐద్వా అధ్యక్షులు ఆర్ అరుణజ్యోతి, రాష్ట్ర నాయకులు కెఎన్ ఆశాలత, మాచర్ల భారతి, పాలడుగు ప్రభావతి, బుగ్గవీటి సరళ, అరుణోదయ విమలక్క, టీపీఎస్‌కే కన్వీనర్ హిమబిందు, తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి పశ్యపద్మ, ఇందిర, అనురాధ, శశికళ, వినోద, నాగలక్ష్మి, శాంత, బండి పద్మ ప్రసంగించారు.

ప్రధాని మోడీతో జపాన్ ప్రధాని భేటీ

- ద్వైపాక్షిక చర్చలు




న్యూఢిల్లీ: భారత్ పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా ఢిల్లీకి చేరుకున్నారు. భారత్ జపాన్‌ల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించడంలో భాగంగా ప్రధాని మోడీతో ఆయన చర్చించినట్టు పీఎం కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. భారత గడ్డపై స్వేచ్ఛాయుత ఇండో పసిఫిక్ (ఎఫ్ఓఐపీ) పై తన కొత్త ప్రణాళికను ప్రకటించనున్నట్టు జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా తెలిపారు. తమ దేశానికి భారత్ అత్యవసర భాగస్వామి అని స్పష్టం చేశారు. ఎఫ్ఓఐపీని సాధించడంలో తమ అనివార్య భాగస్వామి అయిన భారత్ గడ్డపై తన కొత్త దృక్పథాన్ని ప్రకటించడం తనకు సంతోషాన్ని కలిగించిందని ద్వైపాక్షిక చర్చల అనంతరం కిషిదా తెలిపారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, అంతర్జాతీయ భాగస్వామ్యం అత్యవసరమని అన్నారు. ఈ ఏడాది మేలో జరగనున్న జీ-7 హిరోషిమా సదస్సుకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోడీని అధికారికంగా ఆహ్వానించారు. ప్రధాని వెంటనే అంగీకరించారని అన్నారు. జీ-7, జీ-20 సదస్సులను విజయవంతం చేయడానికి ఇరుదేశాలు సహకరిస్తాయని అన్నారు. అంతర్జాతీయ భాగస్వామ్యంలో ముఖ్యంగా అభివృద్ధి, ఆర్థిక, ఆహారం, భద్రత, పర్యావరణంతో పాటు ఇతర అంశాలపై తమ ఆలోచనలను పంచుకున్నామని అన్నారు. భారత్‌తో తమ ఆర్థిక సహకారం వేగంగా వృద్ధి చెందడంతో భారత్ మరింత అభివృద్ధి చెందడమే కాక జపాన్‌కు గణనీయమైన ఆర్థిక అవకాశాలు కూడా సృష్టిస్తుందని తెలిపారు.

వెయ్యికి చేరువలో కోవిడ్ కేసులు



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 918 కరోనా కేసులు నమోదయ్యాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సోమవారం వెల్లడించింది. తాజాగా నమోదైన కేసులతో ఇప్పటివరకు కరోనా ప్రారంభం నుంచి 44.8 లక్షల మందికిపైగా కరోనా బారిన పడ్డారని ఆరోగ్యశాఖ తెలిపింది. ఇక ఇప్పటివరకు దేశంలో 5,30,806 కంటే ఎక్కువ మంది కరోనాకు బలయ్యారు. రోజువారీ పాజిటివిటీ రేటు 2.08శాతంగా ఉంది. ఇక దేశవ్యాప్తంగా కరోనా కేసుల సంఖ్య పెరుగుతున్నదని ఆరోగ్యశాఖ అంచనా. ప్రస్తుతం కర్నాటకలో 616, కేరళలో 1796, మహారాష్ట్ర 1308, గుజరాత్ 740, ఢిల్లీ 208, తమిళనాడు 363, తెలంగాణ 237 యాక్టివ్ కేసులున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య 6350కు చేరింది. కాగా, కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కరోనా కేసులను తక్షణమే గుర్తించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించింది. కరోనా నియంత్రణా చర్యల్లో భాగంగా ఇప్పటివరకు 220.65 కోట్ల డోసులను కేంద్రం పంపిణీ చేసింది. తాజాగా గడచిన 24 గంటల్లో 1,246 వ్యాక్సిన్ డోసుల్ని ఇచ్చినట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది.

కేరళలో మొదటి ట్రాన్స్ జెండర్ లాయర్‌గా పద్మాలక్ష్మీ..



తిరువనంతపురం: కేరళలో మొదటి జెండర్ న్యాయవాదిగా పద్మాలక్ష్మీ చరిత్ర సృష్టించారు. కేరళ రాష్ట్ర బార్ కౌన్సిల్‌లో లాయర్‌గా ఆమె తన పేరును నమోదు చేయించుకున్నారు. జీవితంలో ఎదురైన అన్ని అడ్డంకులను అధిగమించి కేరళలో మొదటి ట్రాన్స్‌జెండర్ న్యాయవాదిగా నమోదు చేసుకున్న పద్మాలక్ష్మికి ఈ సందర్భంగా కేరళ మంత్రి పి. రాజీవ్ అభినందనలు తెలిపారు. అనేక మంది ట్రాన్స్‌జెండర్లకు ఆమె ప్రేరణగా నిలుస్తా రని అన్నారు. బార్ ఎన్‌రోల్‌మెంట్ సర్టిఫికేట్ కోసం బార్ కౌన్సిల్ నిర్వహిం చిన కార్యక్రమంలో పాల్గొన్న 1500 మందిలో పద్మాలక్ష్మీ కూడా ఒకరని, ఆమె ఎర్నాకులం ప్రభుత్వ న్యాయ కళాశాల నుంచి పట్టభద్రురాలయ్యారని అన్నారు. అడ్వకేట్ కమ్యూనిటీకి అభినందనలు, స్వాగతం అంటూ తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పేర్కొన్నారు. భారత్‌లో మొట్టమొదటి ట్రాన్స్‌జెండర్ జడ్జిగా మారిన జోయితా మోండల్ లాగే పద్మాలక్ష్మీ ఘనత సాధించారని నెటిజన్లు ఆమెను ప్రశంసించారు. జోయితా మోండల్ 2017లో పశ్చిమ బెంగాల్ ఇస్లాంపూర్ లోక్ అదాలత్‌లో న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో ట్రాన్స్ జెండర్ కార్యకర్త విద్యా కాంబ్లే మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో లోక్ అదాలత్‌లో జడ్జిగా నియమితులయ్యారు. ఆ తరువాత ఏడాది దేశంలో మూడో ట్రాన్స్ జెండర్ న్యాయమూర్తిగా గువహతికి చెందిన స్వాతి బిధాన్ బారుహ్ నియమితులయ్యారు.

మన భూములపై అదానీ కార్పొరూట్

(మొదటిపేజీ తరువాయి)

ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం మీదుగా కృష్ణా జిల్లా అమరావతి వరకు ఈ రహదారి నిర్మిస్తున్నారు. దీనివల్ల భూనిక్షేపాలు, సారవంతం, విలువైన భూములు నిర్వాసితులు కోల్పోవాల్సి ఉంటుంది. అటువంటి ఈ రహదారి మాకొద్దంటూ రైతులు ప్రతి ప్రజాభిప్రాయ సేకరణలోనూ చెప్పారు. ఈ రహదారి నిర్మాణం కోసం జిల్లాలో 107 కి.మీల పొడవునా వెయ్యి ఎకరాలకు పైగా సేకరించేందుకు 2019 జూన్ నుంచి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి.

పనులు స్పీడప్..

నాగ్‌పూర్ - విజయవాడ ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఖమ్మం - విజయవాడ మధ్య నిర్మిస్తున్న ఎక్స్‌ప్రెస్ వే పనులు స్పీడప్ అవుతున్నాయి. నాలుగు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైవేలో భాగంగా ఖమ్మం కలెక్టరేట్‌ను ఆనుకొని వి.వెంకటాయపాలెం నుంచి బ్రాహ్మణపల్లి మధ్య మొదటి ప్యాకేజీగా విభజించి త్వరలో పనులు మొదలుపెట్టనున్నారు. 29.92 కిలోమీటర్ల ఈ మొదటి ప్యాకేజీ కోసం తాజాగా రూ.983.90 మంజూరు చేస్తూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ట్వీట్ చేశారు. నేషనల్ హైవే 163 (జి)లో భాగంగా ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే అదానీ, ఇతర కార్పొరేట్ కంపెనీల వెహికిల్స్ ఖమ్మం నుంచి గంటలోపే విజయవాడ చేరుకోవచ్చనేది ఎత్తుగడ. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో నిర్మించనున్న ఈ రోడ్డు కోసం డిసెంబర్‌లో కేంద్రం టెండర్లను ఆహ్వానించింది. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్‌తో పాటు మొత్తం 9 కంపెనీలు ఈ రోడ్డు కోసం టెక్నికల్ బిడ్లు దాఖలు చేశాయి. ప్రస్తుతం ఖమ్మం నుంచి విజయవాడకు 130 కిలోమీటర్ల దూరం ఉండగా సుమారు మూడు గంటల ప్రయాణ సమయం పడుతోంది. హైవే నిర్మాణం కంప్లీట్ అయితే ప్రయాణ సమయం 60 నుంచి 70 నిమిషాలు మాత్రమే పట్టనుంది. నాగ్‌పూర్ - విజయవాడ కారిడార్ మొత్తం 405 కిలోమీటర్లు కాగా, తెలంగాణలో ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్, ఖమ్మం జిల్లాల మీదుగా హైవే నిర్మాణం కానుంది. మొత్తం రూ.14,666 కోట్లతో దీన్ని ప్లాన్ చేయగా, గ్రీన్ ఫీల్డ్, బ్రౌన్ ఫీల్డ్ అప్ గ్రేడెడ్ సెక్షన్లుగా విభజించారు. 2027లోగా ఈ ప్రాజెక్టును కంప్లీట్ చేయడం లక్ష్యంగా ఈ హైవేను చేపట్టినట్టు కేంద్రమంత్రి గడ్కరీ చెబుతున్నారు. ఇదే రోడ్ ప్రాజెక్టులో భాగంగా ఖమ్మం నుంచి వరంగల్ హైవే కూడా నిర్మాణం జరుగుతోంది. మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య రోడ్డు ప్రయాణ సమయాన్ని, దూరాన్ని తగ్గించడంతో పాటు సరుకు రవాణా, ఏపీలో ఉన్న పోర్టులను తెలంగాణ, మహారాష్ట్రలకు అనుసంధానం కోసం ఈ ఎక్స్‌ప్రెస్ హైవేను నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఖమ్మం -విజయవాడ మధ్య 1098 ఎకరాలు, ఖమ్మం - వరంగల్ మధ్య 1315 ఎకరాలను భూసేకరణ చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నారు.


అభ్యంతరాలు తెలిపినా బలవంతంగా...

ఖమ్మం జిల్లాలో కొణిజర్ల మండలం గోపతి, చింతకాని మండలం నాగిలికొండ, ప్రొద్దుటూరు, బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి, చిన్నబీరవల్లి, పెద్దబీరవల్లి, మధిర మండలం ఆత్కూర్, మాటూరు, నిదానపురం, రొంపిమల్ల, సిరిపురం మీదుగా భూసేకరణ చేస్తున్నారు. అధికారులు ఎకరానికి రూ.20 లక్షలకు పైగా పరిహారంగా వస్తుందని గ్రామసభల్లో చెబుతుండగా, భూములు కోల్పోతున్న బాధితులు మాత్రం తమకు మార్కెట్ రేటును పరిహారంగా ఇవ్వాలని గ్రామసభల్లో డిమాండ్ చేస్తున్నారు. కొత్తగా ఈ హైవేల నిర్మాణం కారణంగా గ్రామాల్లో రూ.కోటి వరకు భూముల ధరలు పెరిగాయని, రోడ్డు కోసం భూమి సేకరిస్తే తాము నష్టపోతామంటూ చెబుతున్నారు. ఆఫీసర్లు మాత్రం కేంద్ర ప్రభుత్వ భూసేకరణ చట్ట ప్రకారమే పరిహారం నిర్ణయించామని చెబుతూ బలవంతంగానైనా భూములు లాక్కునేందుకు పూనుకునే ప్రయత్నంలో ఉన్నారు.

నగర విస్తరణకు అడ్డువస్తుందన్నా...

ఖమ్మం నగర విస్తరణకు అడ్డువస్తుందని, నూతన కలెక్టరేట్‌కూ ఆటంకమని కలెక్టర్ వీపీ గౌతమ్ అభ్యంతరం చెబుతున్నా కేంద్రం మాత్రం భూ సేకరణ విషయంలో ఏమాత్రం తగ్గట్లేదు. కనీసం అలైన్‌మెంట్ మార్చమన్నా మార్చే పరిస్థితి కూడా లేదంటూ మొండిగా వ్యవహరిస్తోంది. ఇదే విషయమై మంత్రి పువ్వాడ అజయ్, సీపీఐ(ఎం), తెలంగాణ రైతుసంఘం అభ్యంతరం చెప్పినా పట్టించుకునే పరిస్థితి లేదు.

అదానీ కోసం ఎంతకైనా తెగింపు..



అదానీ కోసం ఎంతకైనా బీజేపీ తెగిస్తుంది. రైతుల బాగోగుల కన్నా అదానీ, కార్పొరేట్ల బాగోగులు వారికి కావాల్సింది. ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలను అయనకు ధారాదత్తం చేస్తున్న కేంద్రానికి రైతుల భూములు ఓ లెక్కా. ప్రజాభిప్రాయ సేకరణలో రైతుల నుంచి నిరసన వ్యక్తమైనా వారికి పట్టదు.

పోతినేని సుదర్శన్, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు

మహారాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె విరమణ

- ఓపీఎస్ తరహా ప్రయోజనాలకు ప్రభుత్వం హామీ

ముంబయి : పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలంటూ వారం రోజుల పాటుగా సమ్మె చేస్తున్న మహారాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ ఆందోళనను విరమించారు. ఓపీఎస్‌కు తరహా ప్రయోజనాలను అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోవడంతో సమ్మె విరమిస్తున్నట్టు ఉద్యోగుల తరపు ప్రతినిధి విశ్వాస్ కట్కర్ తెలిపారు.

రాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండేతో ఉద్యోగ ప్రతినిధుల సమావేశం అనంతరం ఈ నిర్ణయం వచ్చింది. ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించేందుకు ఇప్పటికే ఒక కమిటీ ఏర్పాటైందని సీఎం తెలిపారు. ఈనెల 14 నుంచి ఉద్యోగులు ఆందోళనలు చేస్తున్న విషయం విదితమే.

అమెరికాలో భారత రాయబార కార్యాలయంపై ఖలిస్తాన్ మద్దతుదారుల దాడి

వాషింగ్టన్ : అమెరికాలోని భారత రాయబార కార్యాలయంపై సోమవారం దాడి జరిగింది. ఖలిస్తాన్ డిమాండ్‌కు అనుకూలంగా ఆందోళన చేస్తున్న వ్యక్తులు ఈ దాడికి తెగబడ్డారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత రాయబార కార్యాలయంపై ఈ దాడి జరిగింది. రక్షణ బారికేడ్లను ధ్వంసం చేసుకుంటూ రాయబార కార్యాలయం ప్రాంగణంలోకి దూసుకొచ్చారు. తలుపులు, కిటికీలపై రాడ్లతో దాడి చేశారు. ఖలిస్తాన్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ, ఖలిస్తాన్ జెండాలను ప్రాంగణంలో ఎగురవేశారు. కాగా, ఈ దాడిపై శాన్‌ఫ్రాన్సిస్కో పోలీసులు ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. అయితే ఈ దాడిని అమెరికాలోని సిక్కు మత నాయ కులు అజయ్ భుటోరియా తీవ్రంగా ఖండించారు. ఇలాంటి హింసాఘటన కేవలం భారత్-అమెరికా మధ్య దౌత్య సంబంధాలకు ముప్పు మాత్రమే కాదని, సిక్కుల శాంతి, సామరస్యంపై కూడా దాడి అని తెలిపారు. ఈ దాడికి కారణమైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు విజ్ఞప్తి చేశారు. అలాగే సమాజాన్ని ఐక్యంగా ఉంచడానికి, శాంతి- సామరస్యాన్ని కాపాడ్డానికి కృషి చేయాలని సిక్కులకు పిలుపునిచ్చారు.

భారత్ నిరసన

లండన్‌లో హై కమిషన్ భవనంపై నుంచి ఖలిస్తాన్ అనుకూల ఆందోళనకారులు భారత త్రివర్ణ పతాకాన్ని తొలగించడం పట్ల భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ మేరకు బ్రిటన్ సీనియర్ దౌత్యవేత్తను ఆదివారం పిలిపించిన భారత విదేశాంగ శాఖ తన నిరసన తెలియచేసింది. భారత దౌత్య ఆవరణ భద్రత పట్ల బ్రిటన్ వివక్ష ప్రదర్శించిందని విమర్శించింది.

దర్యాప్తు పురోగతిపై స్టేటస్ రిపోర్టు ఇవ్వండి

- వివేకా హత్య కేసులో సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ : మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి హత్య ఘటన జరిగి నాలుగేండ్లు పూర్తయినా దర్యాప్తులో ఎలాంటి పురోగతి లేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దర్యాప్తు తాజా పరిస్థితిపై సీల్డు కవర్‌లో స్టేటస్ రిపోర్టు ఇవ్వాలని సీబీఐని ధర్మాసనం ఆదేశించింది. దర్యాప్తు తర్వగా పూర్తి చేయలేకపోతే, అధికారిని మార్చాలని సూచించింది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకేసు దర్యాప్తుపై నిందితుడు దేవిరెడ్డి శంకర్‌రెడ్డి భార్య తులసమ్మ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సిటి రవికుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. కేసు దర్యాప్తు తాజా పరిస్థితి ఏంటని జస్టిస్ ఎంఆర్ షా ప్రశ్నించారు. దర్యాప్తు సక్రమంగానే సాగుతున్నదని దర్యాప్తు సంస్థ తరపు అదనపు సొలిసిటర్ జనరల్ నటరాజన్ తెలిపారు. సక్రమంగా సాగుతుంటే ఇన్నేండ్లు పడుతుందా? జాప్యం చేస్తుంటే దర్యాప్తు అధికారిని మార్చండి.. లేదంటే డైరెక్టర్‌కు సూచించండని ధర్మాసనం పేర్కొంది.

మోడీ ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి..

రాష్ట్రానికి బీజేపీ సర్కార్ చేసిన అన్యాయాన్ని ఎండగట్టాలి

- నిధులివ్వకుండా ప్రగతిని అడ్డుకుంటున్న తీరును వివరించాలి
- పార్టీ ఇన్‌ఛార్జీలు, సమన్వయకర్తలు, ప్రజా ప్రతినిధులకు కేటీఆర్ దిశానిర్దేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలకు మోడీ ప్రభుత్వ విధానాలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. వీటితో పాటు బీజేపీ నాయకుల వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. వీటన్నింటినీ కార్యకర్తలకు అర్థమయ్యేలా విడమరిచి చెప్పాలని బీఆర్ఎస్ బీఆర్ఎస్ కార్యకర్తలను ఆయన ఆదేశించారు. సోమవారం పార్టీ విస్తృతంగా నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలు, ఇతర కార్యక్రమాలను సమన్వయ పరుస్తున్నఇన్ ఛార్జీలు, సమన్వయకర్తలు, ప్రజా ప్రతినిధులతో సోమవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

చర్చించిన విషయాలను ప్రజా బహుళ్యంలోకి తీసుకువెళ్లేలా చూడాలని సూచించారు. దీంతోపాటు దేశంలోని ప్రస్తుత సామాజిక, ఆర్థిక పరిస్థితులతో పాటు మోడీ ప్రభుత్వం దేశానికి, రాష్ట్రానికి చేసిన అన్యాయాలను ప్రత్యేకంగా చర్చించాలని కోరారు. రాష్ట్రానికి నిధులు రాకుండా అడ్డుకోవడం, ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టడం, తద్వారా తెలంగాణ ప్రగతిని అడ్డుకుంటున్న తీరును కూడా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపైన్నేఉందని కేటీఆర్ గుర్తుచేశారు.

అకాల వర్షాల వల్ల సమస్యలు ఎదుర్కొంటున్న రైతులను స్థానిక వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరామర్శించాలనీ, నష్టానికి గురైన వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి వారికి భరోసా ఇచ్చేలా మమేకం కావాలని కోరారు. ప్రభుత్వం వేగంగా చేపడుతున్న కార్యక్రమాలను పార్టీ ఎమ్మెల్యేలు పర్యవేక్షించాలనీ, పంచాయతీరాజ్ రోడ్ల బలోపేతంపైన దృష్టి సారించి వర్షాకాలంలోపు పనులు పూర్తయ్యేలా సమన్వయం చేసుకోవాలని తెలిపారు. గ్రామస్థాయిలో ఉపాధి హామీతో పాటు పంచాయతీరాజ్ శాఖ, పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి వంటి కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కేటీఆర్ వారిని కోరారు. ఉపాధి హామీకి సంబంధించిన రూ.1,300 కోట్లను కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిందని వివరించారు.

ఏప్రిల్ 29 నాటికి ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి...

వచ్చే నెల 29 నాటికి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు పూర్తి కావాలనీ, ప్రతి కార్యకర్తా ఉద్యమ కాలం నుంచి పార్టీకి అండగా ఉంటూ రెండుసార్లు ప్రభుత్వం ఏర్పాటుకు దోహదం చేసిన విషయాన్ని వారికి గుర్తు చేయాలని కేటీఆర్ ఈ సందర్భంగా కోరారు. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి పంపే ప్రత్యేక సందేశాన్ని ప్రతి కార్యకర్తకు చేరేలా చూడాలని కోరారు. ప్రతి నాలుగైదు డివిజన్లకు కలిపి ఒక ఆత్మీయ సమ్మేళనాన్నీ, పార్టీ కార్యకర్తల ప్రాధాన్యత, వారితో ఉన్న అనుబంధాన్ని వివరించేలా కార్యక్రమాలుండాలని ఆయన స్పష్టం చేశారు. సమావేశాల్లో పార్టీ శ్రేణుల ప్రాధాన్యత, రాష్ట్ర ప్రగతి ప్రస్థానం, తెలంగాణ రాకముందు ఉన్న పరిస్థితులు, వచ్చిన తర్వాత మారిన రాష్ట్ర ముఖచిత్రం వంటి అంశాలను అర్థమయ్యేలా వివరించాలని కోరారు.

రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వారికి చేరేలా చూడాలని కేటీఆర్ కోరారు. ఇంకా ఎక్కడైనా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు ప్రారంభం కాకుంటే వెంటనే ప్రారంభించాలని కార్యకర్తలకు, నాయకులకు సూచిచారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆత్మీయ సమ్మేళనాలకు రాష్ట్రస్థాయి నాయకులు, పార్టీ నేతలు ప్రత్యేక అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఏప్రిల్ 20 నాటికి ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి చేసుకుంటే ఆ నెల 25న నియోజకవర్గస్థాయిలో పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించుకోవచ్చని చెప్పారు. ఒక్కో పార్టీ ప్రతినిధుల సమావేశంలో 1,000 నుంచి 1,500 మంది పార్టీ ప్రతినిధులతో ఈ సమావేశాలుంటాయని తెలిపారు. అదే నెల 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో జెండా పండుగ కార్యక్రమం ఉంటుందని వివరించారు. అదే రోజు పార్టీ ప్లీనరీని నిర్వహిస్తారని తెలిపారు. పార్టీ ఆహ్వానించిన ప్రతినిధులు మాత్రమే హాజరవుతారని కేటీఆర్ తెలిపారు.

విద్యార్థి ఉద్యమకారుల సంఘర్షణ

- సభకు రండి
- టీడీపీ అధ్యక్షుడు కాసానికి కేయూ విద్యార్థి జేఏసీ నేతల వినతి



నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ను తెలంగాణ విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) సభ్యులు కలిశారు. ఈ కమిటీ మార్చ్ 25న నిర్వహించే ఛలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమకారుల సంఘర్షణ సభకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు కాసానిని కోరారు. విద్యార్థి, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను జ్ఞానేశ్వర్ దృష్టికి తీసుకురావడంతోపాటు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ఆయనకు వివరించారు. ఈ మేరకు సోమవారం కాసానికి వినతిపత్రం సమర్పించారు. విద్యార్థి, ఉద్యమకారులు చేపట్టే పోరాటానికి టీడీపీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన కేయూ విద్యార్థి జేఏసీ నేతలకు హామీ ఇచ్చారు.

రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో దరఖాస్తులకు ఆహ్వానం

- 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో(టీఎస్ఆర్‌జేసీ) 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశం కోసం దరఖాస్తులకు తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ ఆహ్వానం పలికింది. సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో పదో తరగతి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఈ నెల 31 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని స్పష్టం చేసింది. మిగతా వివరాల కోసం http://tsrjdc.cgg.gov.in సంప్రదించాలని సూచించింది.

సింగరేణి సెక్యూరిటీ వ్యవస్థను ఎత్తివేసే యోచనలో యాజమాన్యం

- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గట్టయ్య

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

సింగరేణి యాజమాన్యం సెక్యూరిటీ గార్డు వ్యవస్థను (ఎస్ అండ్ పీసీ) ఎత్తివేసే ఆలోచనలో ఉన్నదని కార్మికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య ఆరోపించారు. సోమవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని బాతల రాజు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2012 నుంచి ఇప్పటి వరకు దాదాపు పదకొండేండ్లుగా సింగరేణిలో సెక్యూరిటీ గార్డు శాశ్వత నియమకాలు చేపట్టలేదని, ఖాళీగా ఉన్న దాదాపు 1000 పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో గుర్తింపు ఎన్నికల గడువు ముగిసినప్పటికీ గుర్తింపు సంఘంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం, ప్రాతినిధ్య సంఘంగా ఏఐటీయూసీ సింగరేణిలో కొనసాగుతున్నాయని తెలిపారు. ఇవి కేవలం పైరవీలు, స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే పనిచేస్తున్నాయని అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఐదేండ్లు గడుస్తున్నప్పటికీ యాజమాన్యంతో స్ట్రక్చర్ మీటింగ్ కూడా పెట్టలేదన్నారు. సింగరేణిలో ప్రయివేటీకరణ లేదంటూనే రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ గుర్తింపు కార్మిక సంఘం టీబీజీకేఎస్ కార్మికులను తప్పుదోవ పట్టిస్తూ ప్రయివేటు కార్మికులను నింపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు సింగరేణిలో 30,000 మంది ప్రయివేటు కార్మికులు పనిచేస్తున్నారని, వారికి పర్మినెంట్ కార్మికులతో సమాన పనికి సమాన వేతనం ఇవ్వట్లేదని, కనీస సౌకర్యాలు కల్పించడంలో యాజమాన్యం విఫలమైందన్నారు. గనులపై ఫైబర్ ఉడ్‌తో పర్మినెంట్ షెల్టర్లను, చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని, నాణ్యమైన బూట్లు, పోలీస్ సిబ్బందికి ఇచ్చిన విధంగా యూనిఫామ్ అలవెన్స్, పనిముట్లు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం భూపాలపల్లి ఉపాధ్యక్షులు దాసరి జనార్ధన్, నాయకులు కాసర్ల ప్రసాద్ రెడ్డి, నామాల శ్రీనివాస్, రాళ్లబండి బాపు, జయశంకర్, కలకోటి లింగయ్య, ఈ శ్రీధర్, పి. నరసయ్య, ఈ. రవి తదితరులు పాల్గొన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- సమగ్ర పంటల బీమా పథకాన్ని తేవాలి : సీఎంకు బండి లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల మూలంగా నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర పంటల బీమా పథకాన్ని తేవాలని కోరారు. సోమవారం ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. అకాల వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఎకరాలకుపైగా పంట దెబ్బతిన్నట్టు తెలుస్తోందని పేర్కొన్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రాష్ట్రంలో ఇప్పటి వరకు సమగ్ర పంటల బీమా పథకాన్ని రూపొందించకపోవడం సిగ్గు చేటని తెలిపారు.

కొత్త పేస్కేలుతో సెర్ప్ ఉద్యోగుల్లో హర్షం

- మంత్రి ఎర్రబెల్లితో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కొత్త పేస్కేలు ప్రకటనతో పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఉద్యోగులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును సోమవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ చిత్రపటానికి మంత్రితో కలిసి పాలాభిషేకం చేశారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎర్రబెల్లికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ, కొత్త పే స్కేల్ ఇవ్వడం సీఎం కేసీఆర్ ఉదారతకు నిదర్శనమన్నారు. ఓపికతో ఉన్న వారికి తప్పకుండా ఆయన కచ్చితంగా న్యాయం చేస్తారనడానికి సెర్ప్ ఉద్యోగులకు పే స్కేలే ఉదాహరణ అని వివరించారు. మంత్రి ఎర్రబెల్లిని సెర్ప్ ఉద్యోగులు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం నేతలు సుదర్శన్, వెంకట్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

- మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో డిడబ్ల్యూఓ అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో మహిళల అభివృద్ధి శిశు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం భావించి, ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా వారి ఆరోగ్యం కోసం అంగన్ వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. మాతాశిశు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యమిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ అందిస్తుందని, బిడ్డకు జన్మనిచ్చాక కేసీఆర్ కిట్ వంటి భారీ పథకాలను అమలు చేస్తున్నదని చెప్పారు.ఈ పథకాల అమలుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు మంత్రి సూచించారు.

రెగ్యులర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- టీవీవీపీ కమిషనర్‌కు టీయుఎంహెచ్ఇయూ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డాక్టర్ల నుంచి దిగువస్థాయి రెగ్యులర్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్‌కు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహ్మద్ ఫసియొద్దీన్, కె.యాదానాయక్, టీవీవీపీ విభాగం కార్యదర్శి భైరపాక శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించారు. వైద్యవిధాన పరిషత్ లో ఉద్యోగులకు జీవో 317 అమలు చేయకపోవడానికి కారణాలేంటని వారు ప్రశ్నించారు. 1999 బ్యాచ్‌కి చెందిన స్టాఫ్ నర్సులతో పాటు, చాలా ఏండ్లుగా ఎదురు చూస్తున్న మినిస్టీరియల్ స్టాఫ్, పారామెడికల్ సిబ్బందికి పదోన్నతులు కల్పించాలని కోరారు. ఫార్మసీ సూపర్ వైజర్ పోస్టులను జిల్లాకు ఒకటి చొప్పున కేటాయించాలనీ, రేడియోగ్రాఫర్లకు చీఫ్ రేడియోగ్రాఫర్‌గా పదోన్నతులు కల్పించాలని, ఎంప్లాయిస్ ఐడీ నెంబర్‌తో పాటు హెల్త్ కార్డులను ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఇటీవల ఎనిమిది టీవీవీపీ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలుగా ఉన్నతీకరించిన నేపథ్యంలో వాటిలో పని చేస్తున్న డాక్టర్లకు డీఎంఈ పరిధిలో పని చేసేందుకు అనుమతించారని వారు తెలిపారు. కానీ అదే ఆస్పత్రుల్లో పని చేసే నర్సింగ్, మినిస్టీరియల్ స్టాఫ్, ఇతర ఉద్యోగులకు మాత్రమే ఆ అవకాశాన్ని నిరాకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రభుత్వంతో సంప్రదించి అనుమతి ఇప్పించాలని కమిషనర్‌కు విన్నవించారు. నాలుగో తరగతి ఉద్యోగులకు విద్యార్హతలను బట్టి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఏకరూప దుస్తుల బకాయిలు చెల్లించాలి : డీటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గతేడాది సరఫరా చేసిన ఏకరూప దుస్తుల బకాయిలను వెంటనే చెల్లించాలని డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సోమయ్య, టి.లింగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఈ ఏడాది దుస్తులు కుట్టడానికి ఎవరూ ముందుకు రావడం లేదని తెలిపారు. ఒక డ్రెస్ కుట్టుకూలి కింద కేవలం రూ. 50 మాత్రమే చెల్లిస్తున్నారనీ, మార్కెట్ రేట్‌తో పోలిస్తే ఇది చాలా తక్కువని చెప్పారు. కుట్టుకూలిని రూ.300కి పెంచాలని డిమాండ్ చేశారు. 6,7 తరగతి విద్యార్థులకు నిక్కర్ కాకుండా ప్యాంటునే కుట్టించాలని కోరారు.

25 నుంచి విభజన హామీలపై పాదయాత్ర

- ఏప్రిల్ 9న సీపీఐ, సీపీఐ(ఎం) కీలక ఉమ్మడి సభ
- బీజేపీ అవినీతి పుట్ట..అందులో అన్నీ అవినీతి అనకొండలే
- ప్రతిపక్షాలపై వేధింపులకే సీబీఐ,ఈడీ
- గ్రూప్-1లో 90 మార్కులలోపు అర్హుల పరీక్ష రద్దు చేయొద్దు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్ర వైఫల్యాన్ని ఎండగడుతూ ఈ నెల 25 నుంచి తమ పార్టీ ఆధ్వర్యంలో బయ్యారం నుండి హన్మకొండ వరకు 'సిపిఐ ప్రజా పోరు యాత్ర' పేరుతో పాదయాత్ర నిర్వహించనున్నట్టు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. దానికి తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు నేతృత్వం వహిస్తారని చెప్పారు. ఏప్రిల్ 9న హైదరాబాద్‌లో సీపీఐ, సీపీఐ(ఎం) ఉమ్మడి సభ నిర్వహించబోతున్నామనీ, కిందిస్థాయి నుంచి పై స్థాయి నాయకత్వం వరకు కలిపి ఉమ్మడి సభ పెట్టడం ఇదే తొలిసారి అని తెలిపారు. అందులో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.నారాయణ, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, విజయరాఘవన్ పాల్గొంటారని చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏప్రిల్ 5న హన్మకొండలోని కుడా గౌండ్స్‌లో జరిగే ముగింపు సభకు తమ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా హాజరవుతారన్నారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ఖాజీపేటలో రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ, ములుగు గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు, నియోజకవర్గాల పునర్విభజన, రెవెన్యూ లోటు భర్తీ అంశాలను కేంద్రం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. తొమ్మిదేండ్లలో కేంద్ర ప్రభుత్వం 7 ఐఐటీలు, 7 ఐఐఎంలు, 16 ట్రిపుల్ ఐటీలు, 157 మెడికల్ కాలేజీలు, 50 కేంద్రీయ విద్యాలయాలు, 87 నవోదయ పాఠశాలలు మంజూరు చేస్తే అందులో తెలంగాణకు ఒక్కటి కూడా కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు.

బీజేపీ అవినీతి పుట్ట అనీ, అది అవినీతి అనకొండలకు అడ్డాగా మారిందని కూనంనేని విమర్శించారు. సిసోడియా, కవిత బీజేపీకి లొంగిపోతే వారిపై కేసులు ఉండబోవన్నారు. ప్రతిపక్ష పార్టీల నేతలపై వేధింపులకే ప్రధాని మోడీ తన అమ్ముల పొదిలోని ఈడీ, సీబీఐ లాంటి సంస్థలను వాడుకుంటున్నారని ఆరోపించారు. చట్టాల ముందు అందరూ సమానులే అని చెబుతున్న బీజేపీ.. ఆదానీ విషయంలో ఎందుకు వాటిని తొక్కిపెడుతున్నదో చెప్పాలని ప్రశ్నించారు. ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా, ఆయన కొడుకు జయ్ షాలపై అనేక అవినీతి కేసులున్నాయనీ, వారందరూ జైలుకెళ్లడం ఖాయమని చెప్పారు. దేశంలో బీజేపీ వ్యతిరేకించే పార్టీలను ఒక తాటిపై తీసుకొచ్చే పాత్ర పోషిస్తామనీ, ఆ పార్టీల్లో కాంగ్రెస్ కూడా ఉంటుందని స్పష్టం చేశారు. గ్రూప్- 1 లో 90 మార్కుల లోపు అర్హులకు పరీక్ష రద్దు చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కూనంనేని కోరారు. టీఎస్‌పీఎస్సీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర ప్రజలకు, యువతకు క్షమాపణ చెప్పాలన్నారు. ప్రశ్నపత్రాలు లీకేజీ చేసేవారికి ఐపీసీ 302 తరహాలో శిక్షలు పడేలా కఠిన చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు.

సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా మాట్లాడుతూ..చరిత్రలో తొలిసారి అధికార బీజేపీ పార్టీనే పార్లమెంట్ సమావేశాలను అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఆదానీ వ్యవహారంలో 18 రాజకీయ పార్టీలు ఏకతాటిపై వచ్చి జేపీసీ వేయాలని డిమాండ్ చేస్తుంటే కేంద్రం పెడచెవిన పెడుతున్నదన్నారు. ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగిందనీ, జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్య పద్మ, తక్కెళ్లపల్లి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

బీజేపీ కో హటావో..దేశ్ కో బచావో

ఏప్రిల్ 5న చలో పార్లమెంట్‌ను విజయవంతం చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- పటాన్‌చెరులో జీపు యాత్ర ప్రారంభం



వతెలంగాణ-పటాన్‌చెరు

'బీజేపీ కో హటావో.. దేశ్ కో బచావో' నినాదంతో ఏప్రిల్ 5న ఢిల్లీ పురవీధుల్లో కదం తొక్కుతూ కార్మిక, కర్షక వర్గం నిర్వహించనున్న చలో పార్లమెంటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్, మతోన్మాద అనుకూల విధానాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఛలో ఢిల్లీ మజ్దూర్, కిసాన్ సంఘర్ష ర్యాలీ జయప్రదం చేయాలని ప్రచార జీపు యాత్రను సోమవారం ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేశారు. అనంతరం చుక్క రాములు మాట్లాడుతూ.. బీజేపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరికీ అర్థం అయ్యేలా చెప్పడానికి సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జీపు యాత్ర చేపట్టినట్టు తెలిపారు. మోడీ ప్రభుత్వ కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాలతో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని విమర్శించారు. విదేశీ, స్వదేశీ, బహుళ జాతి సంస్థల ప్రయోజనాల కోసం, కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నారని, దేశంలో వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని ఆరోపించారు. పేదరికం, నిరుద్యోగం దేశ ప్రజలను పట్టిపీడిస్తున్నాయన్నారు. కార్మిక హక్కులు, కార్మిక చట్టాల రక్షణ, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరణ, గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ కేటాయింపులు, పని దినాల పెంపు, ధరల పెరుగుదలను నియంత్రించడం, రైతు పండించే అన్ని ఉత్పత్తులకు కనీస మద్దతు ధర నిర్ణయించి, కొనుగోలు గ్యారెంటీ చేయాలని, ఒకేసారి కేంద్ర ప్రభుత్వ రుణమాఫీ చేయడం, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడడం లాంటి డిమాండ్ల సాధన కోసం చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం తన విధానాలను మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక ఉద్యమాలు ఉధృతం చేస్తామని, బీజేపీని గద్దె దించే వరకు ప్రతిఘటన సాగిస్తామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సింహారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, నాయకులు నాగేశ్వరరావు, జార్జ్, వెంకటేష్, రామకృష్ణ, శ్రీనివాస్, గంగాధర్, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అకాల వర్షానికి నష్టపోయిన రైతును ఆదుకోవాలి


- ఎకరాకు లక్షన్నర నష్టపరిహారం ఇవ్వాలి
- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు



నవతెలంగాణ-చర్ల

అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు రైతులకు నష్టపరిహారం వెంటనే అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు తడిసి ముద్దయిన మిర్చి పంటలను, మిర్చి కల్లాలను సోమవారం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో కలిసి పరిశీలించారు. అనంతరం పోతినేని మాట్లాడుతూ.. రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు కౌలుకు తీసుకొని లక్షల రూపాయల పెట్టుబడితో సేద్యం చేస్తూ ఉంటే.. అకాల వర్షాలకు నోటి కాడికి వచ్చిన మిర్చి పంట అంతా తడిసి ముద్దయిందని వాపోయారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పంట నష్టం అంచనా వేసే బృందాలను పంపి నష్టపరిహారం ఎకరాకి రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకు అందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోకపోతే సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. గొంపల్లి, మొగలపల్లి, చింతకుంట, ఆనంద కాలనీ గోదావరి తీర ప్రాంత మిర్చి పంటలను సీపీఐ(ఎం) బృందం పరిశీలించింది. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొక్కెర పుల్లయ్య, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చీమలమర్రి మురళీకృష్ణ, రైతులు కొత్తపల్లి ఉన్నారు.

22న జనచైతన్య యాత్ర సభ : సిపిఎం



నవ తెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ఈనెల 22వ తేదీన సాయంత్రం 6 గంటలకు జరిగే జన చైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు కోరారు. మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో సోమవారం రాత్రి సిపిఎం గ్రామ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో మూడు టీములుగా జన చైతన్య యాత్రలు ప్రారంభమయ్యాయని తెలిపారు. బోనకల్ మండల కేంద్రానికి ఈనెల 22వ తేదీన యాత్ర చేరుకుంటుందన్నారు. ఈ యాత్ర జయప్రదం కోసం మండల వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో వివిధ రూపాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాజీ ఎంపీపీ తుళ్లూరు రమేష్ ఆ గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు సిపిఎం శాఖ కార్యదర్శి బండి నాగేశ్వరరావు పలువురు పాల్గొన్నారు. మండల పరిధిలోని రావినూతల, ముష్టికుంట గ్రామాలలో బహిరంగ సభను జయప్రదం చేయాలని సోమవారం విస్తృతంగా సిపిఎం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. జన చైతన్య యాత్ర కు సంబంధించి కరపత్రాలను, బహిరంగ సభ కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి అందజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గూగులోతు పంతు శాఖా కార్యదర్శులు మందా వీరభద్రం, కొంగర భూషయ్య, నాయకులు గండు సైదులు, గుగులోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు. ముష్టికుంట్ల లో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు ఆ గ్రామ మాజీ సర్పంచ్ బంధం వెంకటరాజ్యం, దూబ భద్రాచలం పాల్గొన్నారు.

సంపాదకీయం

కరెంటు డామిట్ కథ అడ్డం తిరిగింది!

సంస్కరణల వేటగాళ్ళు జనం మీద పడి పీక్కుతినే కాలంలో... వాటి వైఫల్యం ఆ సంస్కరణలపై పోరాడే శక్తుల చేతికి కొత్త ఆయుధమై అంది వస్తుంది. విద్యుత్ రంగ సంస్కరణలు చేస్తేనే పోటీతత్వం పెరుగుతుందన్నారు. నాణ్యమైన, నిరంతరాయ కరెంటు వస్తుందన్నారు. రాష్ట్రాల విద్యుత్ బోర్డులన్నీ నిలువుగా ఏకమై ఉండటమే (వర్టికల్ ఇంటిగ్రేషన్) సమస్యలకు మూలకారణమన్నారు. వాటిని ముక్కలు చేస్తే

విద్యుత్ రంగాన్ని అంబానీ, అదానీ, టాటా వంటి గుత్త పెట్టుబడిదారుల చేతిలో పెట్టేందుకేననేది స్పష్టం. ఇప్పటి వరకు విద్యుత్ ఉద్యోగులే పోరాడి ప్రయివేటీకరణను అడ్డుకుంటున్నారు. సాధారణ ప్రజల భాగస్వామ్యం పెద్దగా లేదు. దీన్ని పెద్ద ప్రజాపోరాటంగా మలవగలిగితేనే ఈ జగన్నాథ రథచక్రాలను నిలువరించగలం. రైతులు చూపిన తెగువ, మృత్యువునే ఎదిరించిన తీరు, విద్యుత్‌రంగ ఉద్యోగులు కార్మికులు చూపగిలిగితే, దానికి అపారమైన ప్రజలు మద్దతుగా నిలబడితే 'మోదానీ'లు నిలువగలరా?!

ప్రభుత్వ, ప్రయివేటు జనరేటర్లు ఒకరితో ఒకరు పోటీపడి తక్కువ ధరకు కరెంటు అమ్ముతారు కాబట్టి వినియోగదార్లకు చౌకైన విద్యుత్ లభిస్తుందన్నారు. 1998లో ఎ.పి. విద్యుత్ సంస్కరణల చట్టం అసెంబ్లీలో పాస్ చేసేకునేందుకు నాటి ముఖ్యమంత్రి అసెంబ్లీలో చెప్పిన మాటలు నేటికీ మన చెవుల్లో రింగుమంటూనే ఉన్నాయి. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ పోటీ కనపడదు. టారిఫ్‌లు తగ్గిన దాఖలాల్లేవు. ఆ మాటకొస్తే దేశంలో ఎక్కడా టారిఫ్‌లు తగ్గలేదు. డిస్కాంల నష్టాలు తగ్గలేదు. రూ.5లక్షల కోట్ల బకాయిలు పేరుకు పోయాయి. ప్రస్తుతం మన తెలంగాణ ప్రజల నెత్తిన రూ.36,124కోట్ల ట్రూ అప్ చార్జీల భారం ఏక్షణానైనా పడేందుకు సిద్ధంగా వేలాడుతోంది.

ఇంత జరిగిన తర్వాత ఈ "సంస్కర్తల"కి (పాపం శమించుగాక) గిరీశం గుర్తుకి రావడంలో ఆశ్చర్యమేముంది?



ప్రస్తుతం ప్రజల మీద భారాలు పడటంతో పాటు యావత్ విద్యుత్‌రంగమే ప్రయివేటు పరం అయ్యే ముంగిటున్నాం. అందుకు విద్యుత్ చట్టం 2003 దారులు పరిచింది. ఆలస్యాన్ని భరించలేని పెట్టుబడిదారులు మోడీ రాగానే దానికి సవరణ ప్రారంభించారు. విద్యుత్ సవరణ బిల్లు 2014కు వ్యతిరేకంగా అఖిల భారత స్థాయిలో విద్యుత్ ఉద్యోగులు పోరాడారు. మొత్తానికి 2022లో సదరు సవరణ చట్టం పాస్ అయ్యింది. అంతకంటే ముందే అన్ని కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలుకు ఒక ప్రయత్నం చేసింది మోడీ సర్కార్. చండీఘర్‌లో విద్యుత్ ఉద్యోగులు తిప్పికొట్టారు. తన ఏలుబడిలోని జమ్మూ-కాశ్మీర్‌లో ప్రయత్నించి విద్యుత్ ఉద్యోగుల ప్రతిఘటనతో వెనక్కి తగ్గింది. తాజాగా పాండిచేరిలో ప్రయత్నించి విఫలమైంది. వీటి మధ్యలో హర్యానాలో కూడా ఒక విఫల ప్రయత్నం చేసింది. ఆఖరికి నేడు యూపీలో బుల్‌డోజర్ సర్కార్ సైతం ప్రయత్నించి వెనక్కి తగ్గాల్సి వచ్చింది. యూపీ విద్యుత్ ఉద్యోగుల సమ్మెకు దేశవ్యాప్తంగా మద్దతు లభించింది.

కరెంటు చార్జీల పెంపుదల నేడు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల చేతిలో లేదు. పంజాబ్ ఒడిషా నుండి బొగ్గు కొంటోంది. రైలు రవాణా చార్జీలే పంజాబ్ వినియోగదారులు భరించాల్సి వచ్చేది. ఇప్పుడు మోడీ పుణ్యాన ఒడిషా బొగ్గు శ్రీలంక పోర్టుకెళ్ళి, అక్కడి నుంచి గుజరాత్ పోర్టుకి వెళ్ళి, అక్కడి నుంచి రైలెక్కి పంజాబ్ చేరాలట! పైరెండు పోర్టులు శ్రీమాన్ అదానీవని వేరే చెప్పక్కర్లేదు కదా! భారం తడిసి మోపెడవుతోంది. ఇదంతా పంజాబ్ వినియోగదార్లు మొయ్యాల్సివస్తోంది. అన్ని రాష్ట్రాలూ కనీసం పదిశాతాన్ని దిగుమతి చేసుకున్న బొగ్గునే తమ విద్యుత్ ప్రాజెక్టుల్లో వాడాలన్న నిబంధన చేసింది మోడీ ప్రభుత్వం. ఆపేరున ఆస్ట్రేలియా నుండి అదానీ బొగ్గు వచ్చిపడుతోంది!

ప్రతి డిస్కామూ తాను వినియోగించే ఇంధనంలో 20శాతం సాంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారానే ఉరఫ్ సౌరవిద్యుత్ శక్తి ద్వారా ఉరఫ్ అదానీ సోలార్ పవర్ ద్వారానే కొనాలని మరో ఫత్వా విడుదలైంది. శ్రీలంకలో అదానీ గాలిమరల ద్వారా ఉత్పత్తి అయ్యే (విండ్ పవర్) విద్యుత్‌ను తప్పనిసరిగా కొనాలని తనపై భారత పిఎంఒ నుండి ఒత్తిడి వచ్చిందని ఇటీవల ఆదేశ విద్యుత్ కమిషన్ ఛైర్మన్ వారి పార్లమెంటరీ కమిటీ ముందు తన గోడు వెళ్ళబోసుకున్న విషయం చూశాం. అంటే దేశమూ, దేశ ప్రజల బాగోగుల కంటే అదానీ జేబులు నింపడమే ప్రభుత్వ పరమావధి అయిన తర్వాత టారిఫ్‌లు పెరుగక ఏమవుతాయి? డిస్కాంలు వినియోగదారులకు సప్లై చేసే విద్యుత్‌లో 75-80శాతం విద్యుత్ కొనుగోలు వ్యయమే! దీనిలో ఇంధనాల వ్యయమే అధికంగా ఉంటోంది. కోల్‌మైన్ పైనే విద్యుదుత్పత్తి స్టేషన్ పెట్టుకుంటే రవాణా ఖర్చు తగ్గి టారిఫ్‌ల భారం తగ్గుతుంది. అందుకే పిట్‌హెడ్ స్టేషన్ల కాన్సెప్ట్ వచ్చింది. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టుకి తన బొగ్గునే వినియోగించుకుంటానంటే గత నాలుగైదేండ్లుగా అనుమతి నివ్వని మోడీ సర్కార్ తాజాగా ఒడిషా నుండి బొగ్గు తెచ్చుకోమంది. ఉత్పత్తిదారులు పోటీపడి చౌకగా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే అవకాశమెక్కడుంది? టారిఫ్‌లు తగ్గే అవకాశమేది?

చౌకగా విద్యుత్ ఒకరితో ఒకరు పోటీపడి తక్కువ ధరకు అందించడం, విద్యుత్ సంస్థలు నష్టాల నుండి బయట పడటం వంటి డైలాగులన్నీ 'గాలికి పేలపిండి క్రిష్ణార్పణం' అయ్యింది. సంస్కరణలు విద్యుత్ రంగాన్ని ఉద్ధరించడానికన్నది కూడా ఉత్తిదే! "క్యాట్ ఈజ్ ఔట్ ఆఫ్ బ్యాగ్" (అసలు విషయం బహిర్గతమైందని అర్థం) విద్యుత్ రంగాన్ని అంబానీ, అదానీ, టాటా వంటి గుత్త పెట్టుబడిదారుల చేతిలో పెట్టేందుకేననేది స్పష్టం. ఇప్పటి వరకు విద్యుత్ ఉద్యోగులే పోరాడి ప్రయివేటీకరణను అడ్డుకుంటున్నారు. సాధారణ ప్రజల భాగస్వామ్యం పెద్దగా లేదు. దీన్ని పెద్ద ప్రజాపోరాటంగా మలచగలిగితేనే ఈ బుల్‌డోజర్లను నిలువరించగలం. రైతులు చూపిన తెగువ, మృత్యువునే ఎదిరించిన తీరు, విద్యుత్‌రంగ ఉద్యోగులు కార్మికులు చూపగలిగితే, దానికి అపారమైన ప్రజలు మద్దతుగా నిలబడితే 'మోదానీ'లు నిలువగలరా?!

'హిందూ ఆర్థిక వృద్ధి' రేటు - అప్పుడు, ఇప్పుడు



ప్రభాత్ పట్నాయక్

నయా ఉదారవాద విధానాలు అమలు జరగకముందు కాలంలో, అంటే, ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ ఉన్న కాలంలో, భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రతీ ఏడూ 4శాతం లేదా అంతకన్నా తక్కువగా వృద్ధి నమోదు చేస్తూ వచ్చింది. వలసపాలన కాలంలోనైతే ఎటువంటి వృద్ధీ నమోదు కాలేదు. దానితో పోల్చినప్పుడు ఈ 4శాతం వృద్ధి అనేది మెరుగు. కాని అది అంత చెప్పుకోదగ్గ వృద్ధి రేటు అని అనలేం. ఇలా ఒక దీర్ఘకాలం పాటు తక్కువ మోతాదులో నిలకడగా అభివృద్ధి కొనసాగడాన్ని "హిందూ వృద్ధిరేటు" అని చాలామంది ఆర్థికవేత్తలు వెటకారంగా అనేవారు. (బహుశా అంత తక్కువ వృద్ధిరేటు కొనసాగితే సామాజిక మార్పు జరగడానికి అనంత కాలం పడుతుంది అన్న అర్థంలో ఆ విధంగా అనివుండొచ్చు) ప్రభుత్వ నియంత్రణ నుండి మారి నయా ఉదారవాద విధానాలు అమలు మొదలయ్యాక, జీడీపీ వృద్ధి రేటులో వేగం పెరిగింది. ఇది 1980 దశకంలో మొదలై కొంతకాలం కొనసాగింది. ఆ తర్వాత మళ్ళీ జీడీపీ వృద్ధిరేటు వేగం తగ్గిపోవడం మొదలైంది. బహుశా అందుకేనేమో ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ మళ్ళీ "హిందూ వృద్ధిరేటు" దశలోకి జారిపోతున్నాం అని గుర్తు చేశాడు.

స్వాతంత్ర్యం వచ్చిన తొలి సంవత్సరాలలో దేశంలోని ఒక్క శాతంగా ఉన్న అత్యంత సంపన్నుల వాటా జాతీయ సంపదలో క్రమంగా తగ్గిపోతూ, 1982 నాటికి 6శాతానికి చేరుకుంది. నయా ఉదారవాద విధానాలు అమలులోకి వచ్చాక మళ్ళీ వారి వాటా పెరగసాగింది. 2014-15 నాటికి వారి వాటా 22శాతానికి పెరిగింది. గత శతాబ్దకాలంలో ఇంత ఎక్కువ ఎన్నడూ లేదు. గతంలో ఉన్న హిందూ రేటు వృద్ధి" మళ్ళీ ఇప్పుడు కనిపించవచ్చు. కాని గతంలో అసమానతలు పెరగలేదు. మరి ఇప్పుడు మాత్రం అసమానతలు పెరిగిపోతున్నాయి. ఇదీ తేడా.

కరోనా మహమ్మారి విరుచుకుపడకముందే మన ఆర్థిక వృద్ధిరేటు వేగం తగ్గడం మొదలైంది అన్నది తిరుగులేని వాస్తవం. కరోనా కాలంలో ఉత్పత్తి స్థాయి అమాంతం పడిపోయింది. ఆ తర్వాత మళ్ళీ కోలుకుంటున్న తీరు బలహీనంగా ఉంది. ఇదంతా చూసినప్పుడు మన ఆర్థిక వ్యవస్థలో వృద్ధి వేగం మళ్ళీ తగ్గుముఖం పడుతోంది అన్న నిర్ధారణకు రావడం సహజం. అయితే గతకాలంలో (అంటే ప్రభుత్వ నియంత్రణలో దేశ ఆర్థిక వ్యవస్థ నడిచిన కాలంలో) కనపడిన వృద్ధిరేటుకు, ఇప్పటి వృద్ధిరేటుకు - ఈ రెండూ తక్కువగానే నమోదు అయినప్పటికీ- మౌలికంగా ఒక తేడా ఉంది. ఆ విషయాన్ని చర్చిద్దాం...

ఈ తేడాను అర్థం చేసుకోవాలంటే ముందు "డిమాండుకు అనుగుణంగా సరుకులు అందించలేకపోయిన వ్యవస్థ"కి, (సప్లై కన్‌స్ట్రైన్డ్ సిస్టం) "జరిగిన ఉత్పత్తి కి తగినట్టుగా సరుకులు కొనగలిగిన పరిస్థితి లేని వ్యవస్థ"కి (డిమాండ్ కన్‌స్ట్రైన్డ్ సిస్టం) మధ్య తేడాను గుర్తించగలగాలి. జరిగిన ఉత్పత్తికి తగినట్టు సరుకులు కొనలేని పరిస్థితి ఉంటే అప్పుడు ఆర్థిక వ్యవస్థలో స్థూల ఉత్పత్తి ఎంత ఉండాలనేది ఆ వ్యవస్థలో ఉన్న స్థూల డిమాండ్ నిర్ణయిస్తుంది. అదే మాదిరిగా, ఆర్థిక వ్యవస్థలో వృద్ధిరేటు కూడా ఆ వ్యవస్థలోని స్థూల డిమాండ్ వృద్ధిరేటు మీద ఆధారపడివుంటుంది. అంతే తప్ప ఆర్థిక వ్యవస్థలో ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తి స్థాయి మేరకు ఉపయోగించడం జరిగిందా, లేదా అన్న అంశం మీద కాని, పూర్తిస్థాయిలో ఉద్యోగులను పనిలో పెట్టుకోగలిగామా లేదా అన్న అంశం మీద కాని, తగినంత విదేశీ మారక ద్రవ్యం అందుబాటులో ఉందా లేదా అన్న అంశం మీద కాని, ఆహారధాన్యాలు తగినంత మేరకు అందుబాటులో ఉన్నాయా, లేవా అన్న అంశం మీద కాని ఆధారపడివుండదు.

అదే సప్లై కన్‌స్ట్రైన్డ్ సిస్టంలోనైతే ఎంత మేరకు ఉత్పత్తి చేయగలం అనేది వ్యవస్థలో ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోగలిగామా లేదా అన్న అంశం మీద, ఆ విధంగా వినియోగించుకోడానికి తోడ్పడే ఇతర అంశాలమీద ఆధారపడివుంటుంది. ఎంత మేరకు ఉత్పత్తి సామర్థ్యాన్ని వినియోగించుకోగలిగాం అన్నదానిని బట్టి ఆర్థిక వృద్ధిరేటు ఆధారపడి ఉంటుంది.

సాంప్రదాయంగా పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ ఎప్పుడూ డిమాండ్‌కు కొరత ఉన్న (డిమాండ్ కన్‌స్ట్రైన్డ్) వ్యవస్థగానే ఉంటుంది. అదే సాంప్రదాయంగా సోషలిస్టు వ్యవస్థ ఎప్పుడూ సరఫరా కొరత ఉన్న (సప్లై కన్‌స్ట్రైన్డ్) వ్యవస్థగానే ఉంటుంది. ఈ విషయాన్ని పోలెండ్‌కు చెందిన మార్క్సిస్టు ఆర్థికవేత్త మైకెల్ కాలెక్కీ చాలా కాలం క్రితమే చెప్పాడు. ఉత్పత్తి స్థాపక సామర్థ్యం అంతా వినియోగించబడకుండా కొంత మేరకు మూలపడి ఉండడం, అదే సమయంలో కొంత నిరుద్యోగం ఉండడం, విదేశీ మారకద్రవ్యం కావలసినంత అందుబాటులో ఉండడం, ఆహార ధాన్యాలు అందుబాటు లో ఉండడం (జనాభాలో కొందరు ఒకవైపు ఆకలితో మాడుతున్నా) - ఈ లక్షణాలన్నీ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ఏకకాలంలో కొనసాగుతాయి. అదే సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో అటువంటి లక్షణాలు కనపడవు. అందువలన వనరులు వృధాగా పడివుండటం అనేది సోషలిస్టు వ్యవస్థలో ఉండదు.

స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి కొనసాగింది. అయితే అది ఒక ప్రణాళికా విధానపు చట్రానికి లోబడి జరిగింది. ప్రణాళికా విధానం అంటేనే డిమాండ్‌కు కొరత ఉండదు అని అర్థం. అందుచేత ఆ కాలంలో ప్రభుత్వ నియంత్రణలో కొనసాగిన పెట్టుబడిదారీ ఆర్థిక విధానం సాంప్రదాయ పెట్టుబడిదారీ విధానం కాదు. స్థాపక సామర్థ్యం మేరకు ఉత్పత్తి జరగడంలో ఎక్కడైనా వెనుకపట్టు పడితే, వెంటనే డిమాండ్‌ను పెంచడానికి వీలుగా ప్రభుత్వ వ్యయం పెంచడం చేసేవారు. అందుకోసం అవసరం అయితే ద్రవ్యలోటు పెంచేవారు. ఆ రోజుల్లో ద్రవ్యలోటు మీద ఎటువంటి నియంత్రణలూ ఏ అంతర్జాతీయ ద్రవ్య సంస్థలనుంచీ ఉండేది కాదు. ప్రభుత్వ నియంత్రణలో కొనసాగుతున్నందున, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు బలవంతంగా తమ ఆదేశాలను అమలు చేసేవిధంగా ఒత్తిడి చేయగలిగే పరిస్థితి ఉండేది కాదు. ఆ కాలంలో వృద్ధిరేటు మీద ప్రతికూల ప్రభావం సప్లై వైపు నుండే ఉండేది. అంటే డిమాండ్ మేరకు సరుకులను సరఫరా చేయగలిగిన పరిస్థితి ఉండేది కాదు. ఉదాహరణకు: ఆహారధాన్యాల సరఫరాకు ఎప్పుడూ కొరత ఉండేది. దేశం ఆ విషయంలో అప్పటికి స్వయంసమృద్ధి సాధించలేదు. దానికి తోడు విదేశీ మారక ద్రవ్యం కొరత కూడా ఉండటం వలన అవసరమైన మేరకు ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా సాధ్యం అయ్యేది కాదు. ఆహారధాన్యాలకు కొరత ఉన్నందువలన ఎప్పుడూ వాటి ధరలు పెరుగుతూ నిత్యం ఎంతో కొంత ద్రవ్యోల్బణం ఉంటూవచ్చింది. కాని ఆ కాలంలో ఎప్పుడూ స్థాపకసామర్థ్యం మేరకు ఉత్పత్తి జరగకపోవడం అనే ధోరణి ఉండేది కాదు.

నయా ఉదారవాద విధానాలు అమలు మొదలయ్యాక పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నం. స్థాపక ఉత్పత్తి సామర్థ్యంలో కొంత భాగం వినియోగంలోకి రాకుండా ఉండిపోవడం ఈ దశలో నిరంతరం కొనసాగుతోంది. దానిని వినియోగంలోకి తేవడానికి ప్రభుత్వం ఏ విధంగానూ జోక్యం చేసుకోలేని స్థితిలో ఉండిపోతోంది. ప్రభుత్వ వ్యయం పెంచడానికి కావలసిన అదనపు వనరులను సమీకరించాలంటే ధనవంతులపై అదనపు పన్నులైనా విధించాలి, లేకుంటే ద్రవ్యలోటును పెంచడానికైనా పూనుకోవాలి. ఈ రెండూ చేయడానికి ప్రభుత్వానికి అవకాశం లేదు. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి విధించిన షరతులు అలాంటివి. అందుచేత నయా ఉదారవాద కాలం అంతా మనం వినియోగంలోకి రాని ఉత్పత్తి సామర్థ్యాన్ని, భారీ నిరుద్యోగాన్ని, అమ్ముడుపోకుండా భారీ పరిమాణంలో పడివున్న ఆహార ధాన్యాలను, ఎక్కువ మొత్తంలో విదేశీ మారక ద్రవ్య నిల్వలను చూస్తున్నాం. (విదేశీ ద్రవ్య పెట్టుబడులు స్పెక్యులేషన్ మార్కెట్‌లోకి ఎక్కువ మోతాదులో వచ్చి పడుతూవుండడం దీనికి



కారణం). నయా ఉదారవాద కాలంలో ఎక్కువ వనరులు వినియోగంలోకి రాకుండా వృధా అయిపోతూవుండడం మనకు నిత్యం కనిపించే ఒక ధోరణి. ఇది పూర్తిగా హేతువిరుద్ధం. ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ కొనసాగిన కాలంలో సప్లై వైపు లోటు కారణంగా ఇబ్బందులు వచ్చేవే తప్ప వనరులు వృధా అయిపోవడం అనేది ఉండేది కాదు. ఒతే కాదు. తలసరి ఆహారధాన్యాల వినియోగం డిమాండ్ పెరుగుదల రెండు అంశాలమీద ఆధారపడివుంటుంది. మొదటిది: తలసరి జీడీపీ వృద్ధిరేటు మీద. రెండవది ఆదాయాలు ఆ యా తరగతుల నడుమ ఏ విధంగా పంపిణీ అవుతున్నాయి అన్న అంశం మీద. ఆదాయాల్లో అసమానతలు బాగా పెరిగిపోతే ఆహారధాన్యాల వినియోగం కోసం ఏర్పడే డిమాండ్ తగ్గిపోతుంది. ప్రభుత్వ నియంత్రణ కొనసాగిన కాలంలో ఉత్పత్తి అయిన ఆహారధాన్యాలకు, నయా ఉదారవాద కాలంలో ఉత్పత్తి అవుతున్న ఆహారధాన్యాలకు పరిమాణంలో పెద్ద మార్పు లేదు. నిజానికి అప్పటికన్నా కొంత పరిమాణం తగ్గిందనే చెప్పాలి. కాని ఆ కాలంలో ఆహారధాన్యాల కొరత ఉండేది. ఇప్పుడు ఆహార ధాన్యాల నిల్వలు పేరుకుపోతున్నాయి. అంటే ఆహారధాన్యాల డిమాండ్‌లో

నయా ఉదారవాద విధానాలు అమలు మొదలయ్యాక పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నం. స్థాపక ఉత్పత్తి సామర్థ్యంలో కొంత భాగం వినియోగంలోకి రాకుండా ఉండిపోవడం ఈ దశలో నిరంతరం కొనసాగుతోంది. దానిని వినియోగంలోకి తేవడానికి ప్రభుత్వం ఏ విధంగానూ జోక్యం చేసుకోలేని స్థితిలో ఉండిపోతోంది. ప్రభుత్వ వ్యయం పెంచడానికి కావలసిన అదనపు వనరులను సమీకరించాలంటే ధనవంతులపై అదనపు పన్నులైనా విధించాలి, లేకుంటే ద్రవ్యలోటును పెంచడానికైనా పూనుకోవాలి. ఈ రెండూ చేయడానికి ప్రభుత్వానికి అవకాశం లేదు.

పెరుగుదల అనేది అప్పటితో పోల్చితే ఇప్పుడు తగ్గిపోయిందన్నమాట. మరి ఇంకోవైపు చూస్తే తలసరి జీడీపీ మాత్రం పెరిగినట్టు కనిపిస్తోంది. ఈ విధంగా తలసరి జీడీపీ పెరిగినా, ఆహారధాన్యాలకు డిమాండ్‌మాత్రం తగ్గిపోతోందంటే దానర్థం ఆదాయాల పంపిణీలో అసమానతలు బాగా పెరిగిపోయాయన్నమాట. ప్రభుత్వ నియంత్రణ ఉన్న కాలంతో పోల్చితే నయా ఉదారవాద కాలంలో ఆదాయాల మధ్య అసమానతలు బాగా పెరిగిపోయాయి.

స్వాతంత్ర్యం వచ్చిన తొలి సంవత్సరాలలో దేశంలోని ఒక్క శాతంగా ఉన్న అత్యంత సంపన్నుల వాటా జాతీయ సంపదలో క్రమంగా తగ్గిపోతూ, 1982 నాటికి 6శాతానికి చేరుకుంది. నయా ఉదారవాద విధానాలు అమలులోకి వచ్చాక మళ్ళీ వారి వాటా పెరగసాగింది. 2014-15 నాటికి వారి వాటా 22శాతానికి పెరిగింది. గత శతాబ్దకాలంలో ఇంత ఎక్కువ ఎన్నడూ లేదు. గతంలో ఉన్న హిందూ రేటు వృద్ధి" మళ్ళీ ఇప్పుడు కనిపించవచ్చు. కాని గతంలో అసమానతలు పెరగలేదు. మరి ఇప్పుడు మాత్రం అసమానతలు పెరిగిపోతున్నాయి. ఇదీ తేడా.

గతంలో ఉండిన" హిందూ రేటు వృద్ధి" అనేది దీర్ఘకాలం పాటు కొనసాగగలిగింది. కాని ఇప్పుడు అదే "హిందూ రేటు వృద్ధి" అలా దీర్ఘకాలంపాటు కొనసాగగలిగే అవకాశాలు లేవు. ఇప్పుడు డిమాండ్‌కు కొరత ఉన్న కారణంగా వృద్ధిరేటు తగ్గుతోంది. ఈ పరిస్థితి మారి డిమాండ్ కొరత తగ్గాలంటే ప్రభుత్వ జోక్యానికి అవకాశం లేదు. (నయా ఉదారవాద విధానాల కారణంగా). అందుచేత ఇంక ప్రపంచవ్యాప్తంగా వృద్ధి రేటు పెరిగి ఆ ప్రేరణతో మన దేశంలోనూ కొంత కదలిక రావడం ఒక్కటే మనకు మిగిలిన అవకాశం. కాని ప్రపంచవ్యాప్తంగా వృద్ధిరేటు పడిపోతోంది. దాని వలన అంతకంతకూ మరింత ఎక్కువగా స్థాపకసామర్థ్యం వినియోగంలోకి రాకుండా నిరుపయోగం అయిపోతోంది. అందువలన మరింత తక్కువగా అదనపు పెట్టుబడులు వస్తాయి. దానివలన వృద్ధిరేటు ఇప్పుడున్నదానికన్నా ఇంకా తక్కువకి పడిపోతుంది. అందుచేత ఇప్పుడున్న వృద్ధిరేటును ఈ స్థాయిలోనైనా కొనసాగించడం సాధ్యం కాదు. దాని ఫలితంగా ప్రస్తుత అసమానతలు మరింతగా పెరిగిపోతాయి. శ్రామిక ప్రజల పరిస్థితి మరింత దిగజారుతుంది.

రఘురాం రాజన్ వృద్ధిరేటు పడిపోతోందని ఎక్కువ ఆందోళన పడుతున్నారు. మళ్ళీ పాతకాలంనాటి వృద్ధిరేటు స్థాయికి చేరుతుందని దిగులు పడుతున్నారు. కాని అప్పటికన్నా ఇప్పుడు శ్రామిక ప్రజల స్థితి మరింత హీనంగా దిగజారుతుంది. మనం ఆందోళన చెందవలసినది దీనిగురించే. (స్వేచ్ఛానుసరణ)



జేజేలు

పోరాట అడ్డా ఓరుగల్లు గడ్డ
అరుణ వర్ణం పులుముకుంది

ఎర్ర పార్టీ సారథ్యంలో సాగే
జన చైతన్య యాత్ర సభకు
సబ్బండ వర్గము తరలింది

అజంజాహి మిల్లు ప్రాంగణం
జన సంద్రాన్ని తలపించింది

హనుమకొండ నగరం నిండా
ఎర్రెరని జెండాలు ఎగిరినయ్
అరుణ తోరణాలు వెలిసినయ్
ఉద్యమ గీతాలు హోరెత్తినయ్

అప్రజాస్వామిక విధానాలు
మతోన్మాదశక్తుల ధిక్కరిస్తూ
నినాదాలు నింగినంటినయ్

పిల్లా పెద్దలు అనే తేడా లేక
యాత్రకు నేను సైతమంటూ
డప్పు కొట్టి దరువు వేసినయ్

కార్మిక కర్షక శ్రామిక శక్తులు
కదంతొక్కి కవాతు చేసినయ్

కార్యసాధకులు దండుగట్టి
మహా ప్రదర్శనగా సాగినయ్

మొత్తంగా చైతన్య యాత్ర
విజయవంతమై విరిసింది

ఎగిరే ఆ ఎర్ర జండాకు
పోరు దండాలు!

ఆ చైతన్య గళాలకు
శౌర్య 'శతి' అందిద్దాం

ఆ ప్రగతిశీల యోధులకు
మన 'మద్దతు' ప్రకటిద్దాం
ఆ జన చైతన్య యాత్రకు
స్వచ్ఛందంగా సాగుదాం.

- కోడిగూటి తిరుపతి,
సెల్:9473929493

గర్భసంస్కారంతో లోకం తెలియని పిల్లలు




సంగిరెడ్డి హనుమంతరెడ్డి

గర్భసంస్కార్ పేరుతో సంఘ్ అనుబంధ సంస్థ సమవర్ధిని న్యాస్ ఢిల్లీ జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో 5 మార్చి 2023న కార్యశాల నిర్వహించింది. 12 రాష్ట్రాల నుండి స్త్రీశిశువైద్యులు, ఆయుర్వేద వైద్యులు, యోగా గురువులు పాల్గొన్నారు. "కడుపులోని పిండాలకు భారతీయ (హిందువాద) సాంస్కృతిక విలువలు నేర్పాలి. దీంతో దేశభక్తులైన, స్త్రీలను గౌరవించే పిల్లలు, రాముని వంటి కొడుకులు పుడతారు. గీత, సంస్కృతం చదివే గర్భశుద్ధి పద్ధతితో బిడ్డ డిఎన్ఎ. మారుతుంది" అని న్యాస్ నేతలు చెప్పారు. పౌరాణిక హిందు పాలకుల గుణగణాలు, నరేంద్ర మోడీ, డొనాల్డ్ ట్రంప్‌ల నాయకత్వ లక్షణాలు గల భావి నాయకులను తయారుచేయడం గర్భ సంస్కార్ లక్ష్యమని న్యాస్ జాతీయ నిర్వహణ కార్యదర్శి మాధురి మరాఠే అన్నారు.

గర్భసంస్కార్ అన్న సంస్కృత పదాలకు గర్భసంచిని శుద్ధిచేయడం, పిండం మెదడును చైతన్య పరచడం అని అర్థం. ఇది వేదకాలపు ఆధ్యాత్మిక ఆచరణ. గర్భసంస్కార్‌లో గర్భవతులకు భగవద్గీత, రామాయణ శ్లోకాలను వినిపిస్తారు. యోగా నేర్పిస్తారు. సాంస్కృతిక విలువల పేరుతో మతాధిపత్య భావజాలాన్ని పుట్టబోయే పిల్లల, తల్లుల మెదళ్లలో చొప్పించి, వారిని హిందువాదంతో చైతన్య పరిచే ప్రక్రియే గర్భసంస్కార్. గర్భసంస్కార్, చైతన్యవంతమైన సంస్కృతి, నాగరికతలతో శుద్ధ మతతాత్విక పవిత్ర శిశువులను పుట్టిస్తుందట. వినాయక్ దామోదర్ సావర్కర్, వీర శివాజీ ఈ గర్భసంస్కార్ తోనే పుట్టారట.

ఆయుర్వేదంలో సుప్రజ జనన్ పేరుతో గర్భసంస్కార్ ప్రస్తావన ఉంది. సుప్రజ జనన్ ప్రకారం పిల్లలను కనాలనుకున్న దంపతులను మూడు నెల్ల ముందే శుద్ధీకరిస్తారు. గ్రహబలాల ప్రకారం భార్యాభర్తల సంభోగ సమయాన్ని నిర్ణయిస్తారు. పిండశుద్ధి అనగా భర్త వీర్యాన్ని, భార్య అండాన్ని శుద్ధిచేస్తారు. శుద్ధిప్రక్రియల వివరణ లేదు. దంపతులు శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నా మానసికస్థిరత్వం, ప్రశాంతత (సత్వగుణం) లేకపోతే ఆరోగ్యమైన పిల్లలను కనలేరని తీర్మానిస్తారు. ఆహారం వంటి అనేక అంశాలపై సత్వగుణం ఆధారపడుతుంది. సాత్వికశా కాహారాన్నే తినమంటారు. ఆయుర్వేదవైద్యుల ఇష్టానుసారం సంతానవతుల ఎంపిక ఉంటుంది. ఆయుర్వేదం ప్రకారం గర్భసంస్కార్ పిండాల వ్యక్తిత్వం, గుణగణాలను పెంచుతుంది. సాత్వికాహారం, యోగా, ధ్యానం, మంత్రోచ్చారణ, రాగాలు, శ్లోకాలు, కథలు వినడం ఈ కార్యక్రమంలో ప్రధానం. సామవేద మంత్రాలు శ్రేయస్కరమట. ఇంపైన సంగీతంతో ఒత్తిళ్ళు తగ్గి తల్లిలో ఆరోగ్యకర హార్మోన్లు ఊరతాయి. పిండంపై సత్ప్రభావం చూపుతాయి. కాని వైదికమంత్రాలకు విజ్ఞానవంతులైన పిల్లలకు లంకెపెట్టడం విడ్డూరం. పూర్వం ఆయుర్వేద వైద్యులు ప్రజలందరికీ చికిత్స చేసేవారు. వైద్యంచేస్తూ వారు అంటరానివారిని కూడా తాకి అదే చేతులతో ఇతరులనూ తాకుతారని, సమాజాన్ని మైలపరుస్తారని నాటి ఆధిపత్యవర్ణాలవారు ఆయుర్వేదాన్ని అడ్డుకున్నారు. అది అటకెక్కింది. లేకుంటే 3 వేల ఏండ్ల నాడే చరకుడు, శుశ్రుతుడు అభివృద్ధి చేసిన ఆయుర్వేదం నేడు ప్రపంచంలోనే మెరుగయిన వైద్య విధానంగా ఎదిగేది. తాము నాశనంచేసిన ఆయుర్వేదంలో భాగమైన గర్భసంస్కార్‌ను ఇపుడు

గర్భస్థపిండానికి వినికిడి శక్తే ఉండదు. పుట్టిన 3నెల్లకు అమ్మ వాసనను, సైగలను గుర్తిస్తుంది. మూడేండ్లకు గాని అతి ప్రాథమిక స్థాయి విషయాలు అర్థంకావు. ఆరేండ్లకు ఒక మోస్తరు పాఠాలు అర్థమవుతాయి. అడవిలో పెరిగిన పిల్లలకు మాటేరాదు. పిల్లకు, తల్లికి గర్భసంస్కార్‌లో చదివే సంస్కృత శ్లోకాలు అర్థంకావు. అయితే మతాచారాల లయబద్ధ శబ్దాలు తల్లీపిల్లను సవ్వడి సమ్మతులుగా మారుస్తాయి. ఈ ప్రక్రియలో జరిగే హిందువాద తంతులతో తల్లి, రెండేండ్ల బిడ్డ మమేకమవుతారు. ఈ మిషతో తొలిగురువు, సమాజనిర్మాతవైన తల్లికి సంఘ్, కాషాయకషాయం తాపుతుంది. జన్యు సాంకేతికతలతో మాత్రమే శాస్త్రవేత్తలు జీవి డిఎన్ఎను మార్చగలరు. మాటలతో మనిషి డిఎన్ఎ మారదు. గర్భసంస్కార్‌తో భావిభారతం కాషాయమత్తులో మునుగుతుంది. 'ఒక దేశం ఒక మతం', శుద్ధ హైందవ జాతి సాఫల్యమవుతాయి.



సన్మార్గుల జన్మకు వాడతారట!


గర్భశుద్ధి కోసం 15 సెప్టెంబర్ 1935న హిట్లర్ చేసిన నూరెంబర్గ్ చట్టాల ప్రకారం జర్మన్ రక్తాన్ని, జాతిగౌరవాన్ని కాపాడటానికి జర్మన్, యూదుల మధ్య పెళ్ళి, వివాహేతర సంబంధాలను నిషేధించారు. 45 ఏండ్ల లోపు జర్మన్ స్త్రీలు యూదుల వద్ద ఉద్యోగం చేయరాదు. అశుద్ధజాతులుగా నిర్ధారించి, జన్యులోపాల సాకుతో, 4 లక్షల మందికి గర్భనిరోధక టీకాలు వేశారు. వేలాది మందికి బలవంతంగా గర్భస్రావం చేయించారు. పిల్లలను యాక్షన్ టి4 కింద చంపారు. యూదు స్త్రీలను, పిల్లలను, వృద్ధులను సామూహిక హత్యచేశారు. సంఘ్ ఆరోగ్య విభాగ అధినేత అశోక్ కుమార్ జర్మనీకి వెళ్ళిశుద్ధ ఆర్యజాతి సిద్ధాంతాన్ని అధ్యయనం చేశారు. భారత్‌లో అమలుకు పథకాలు రచించారు. ముస్లింల, క్రైస్తవుల పుణ్యభూమి భారత్ కాదని, కమ్యూనిస్టుల సిద్ధాంతం విదేశాలదని ఎగతాళిచేసే సంఘ్ ఉత్తమ జాతి పిల్లలను పుట్టించటానికి జర్మనీ సూత్రాలను అమలు చేస్తోంది. సంఘ్ అనుబంధ ఆరోగ్య భారతి, ఉత్తమ సంతతి కోసం బీజేపీ పాలిత గుజరాత్, మధ్యప్రదేశ్‌లలో 16ఏండ్ల క్రితమే గర్భ విజ్ఞాన సంస్కార్ పథకాన్ని ప్రారంభించింది. "ఉత్తమ సంతతి ద్వారా బలమైన భారత్ మా లక్ష్యం. 450 సంస్కారశిశువులను పుట్టించాం. 2020 నాటికి ప్రతి రాష్ట్రంలో గర్భ విజ్ఞాన్ అనుసంధాన కేంద్రాలను స్థాపిస్తాం" అని ఈ పథక జాతీయ అనుసంధానకర్త డా॥కరిష్మా మోహన్ దాస్ నార్వాణి 1917 మే లోనే చెప్పారు. జర్మనీలో శుద్ధ ఆర్యజాతిని నిర్మించిన హిట్లర్ ఈ విషయంలో మాకు ఆదర్శమని సంఘ్ నాయకులు అన్నారు. తాము ఉత్తమ హిందు జాతి అని నిర్ణయించినవారిని తప్ప మిగిలిన వారి పట్ల హిట్లర్ చర్యలు తీసుకుంటారేమో!?

గర్భసంస్కార్‌లో పౌరాణికకథలను వినిపిస్తారు. అవి: కడుపుతో ఉన్న భార్య సుభద్రకు అర్జునుడు పద్మవ్యూహం గురించి చెప్పాడు. గర్భంలోని అభిమన్యుడు విన్నాడు. వ్యూహంలోకి పోవడం రావడం తెలిసిన యోధుడు అజేయుడై సవాలుగా మారతాడని భావించిన శ్రీకృష్ణుడు, వ్యూహం నుండి బయటికి రావడం చెప్పకుండా అర్జునున్ని అడ్డుకున్నాడు. బయటికి రావడం తెలియని అభిమన్యుడు యుద్ధంలో దుర్మరణం పాలయ్యాడు. హిరణ్య కశిపుని భార్య లీలావతి కడుపులోని ప్రహ్లాదునికి నారదుడు విష్ణుకీర్తనలు వినిపించాడు. ప్రహ్లాదుడు విష్ణుభక్తుడయ్యాడు. నారదుడు నాస్తికులందరికీ కీర్తనలు ఎందుకు చెప్పలేదో! 8 శారీరక వంకరలతో పుట్టిన అష్టావక్రుని కథనూ ఆలపిస్తారట. ఈ కథ వింటే వంకరలేని పిల్లలెలా పుడతారు? హనుమంతున్నీ స్తుతిస్తారట. ఆంజనేయ స్తుతితో చిరంజీవులు పుడతారా? ప్రథమ దేవుళ్ళయినా పసిపిల్లలుగా మారితే దృశ్యజ్ఞానం ఉండదని సతీ అనసూయ కథలో కవి సరిగానే రాశారు. ఎన్నో పుక్కిటి పురాణాలను నమ్మిన సంఘ్ దీన్ని ఎందుకు నమ్మదు?

గర్భసంస్కార్ కార్యక్రమంలో గర్భం ధరించినప్పటి నుండి బిడ్డ పుట్టిన తర్వాత రెండేళ్ల వరకు తల్లీపిల్లలకు 'చైతన్య' శిక్షణ ఇస్తారు. 30వారాల పిండానికి ఇంద్రియాలు, మెదడు అభివృద్ధి చెందుతాయి. గర్భస్థపిండానికి వినికిడి శక్తే ఉండదు. పుట్టిన 3నెల్లకు అమ్మ వాసనను, సైగలను గుర్తిస్తుంది. మూడేండ్లకు గాని అతి ప్రాథమిక స్థాయి విషయాలు అర్థంకావు. ఆరేండ్లకు ఒక మోస్తరు పాఠాలు అర్థమవుతాయి. అడవిలో పెరిగిన పిల్లలకు మాటేరాదు. పిల్లకు, తల్లికి గర్భసంస్కార్‌లో చదివే సంస్కృత శ్లోకాలు అర్థంకావు. అయితే మతాచారాల లయబద్ధ శబ్దాలు తల్లీపిల్లను సవ్వడి సమ్మతులుగా మారుస్తాయి. ఈ ప్రక్రియలో జరిగే హిందువాద తంతులతో తల్లి, రెండేండ్ల బిడ్డ మమేకమవుతారు. ఈ మిషతో తొలిగురువు, సమాజనిర్మాతవైన తల్లికి సంఘ్, కాషాయకషాయం తాపుతుంది. జన్యు సాంకేతికతలతో మాత్రమే శాస్త్రవేత్తలు జీవి డిఎన్ఎను మార్చగలరు. మాటలతో మనిషి డిఎన్ఎ మారదు. గర్భసంస్కార్‌తో భావి భారతం కాషాయమత్తులో మునుగుతుంది. 'ఒక దేశం ఒక మతం', శుద్ధ హైందవ జాతి సాఫల్యమవుతాయి.

కార్యశాలకు హాజరైన వైద్యులెవరూ విజ్ఞానశాస్త్ర వాస్తవాలను మాట్లాడలేదు. ఏడాదికి వెయ్యి మంది గర్భవతులకు గర్భసంస్కార్ శిక్షణ ఇస్తామని ప్రమాణంచేశారు. యజమానులు 'ఔనంటే ఔను కాదంటే కాదు' అనే సౌజన్యపక్షపాత బాధితులు వీరు. గర్భసంస్కార్ కొత్త వ్యాపారాలకు తెరలేపింది. ప్రయోగశాలలు, శిక్షణాలయాలు, సాహిత్య సామగ్రి అమ్మకాలు విపరీతంగా పెరిగాయి.

సెల్: 9490204545



సింగరాయపాలెంలో హెల్త్ క్యాంపు విజయవంతం

నవతెలంగాణ-కొణిజర్ల

హైదరాబాద్‌లోని మల్కాపేట్ యశోద హస్పిటల్ ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. సుమారు 400 మంది రోగులకు బిపి, షుగర్, గుండెకు సంబంధించిన ఇసిజీ టూడి ఈఖో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సింగరాయపాలెం గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి సిద్దిక్‌నగర్, తీగలబంజర, మంగాపురం, సాలెబంజర గ్రామాలకు చెందిన రోగులకి సైతం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఈ వైద్య శిబిరంలో ముగ్గురు వైద్యులతో పాటు హస్పిటల్ నుంచి పదిమంది సిబ్బందితో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు యువకులు పాల్గొన్నారని తెలిపారు. ముందుగా ఈ వైద్య శిబిరాన్ని సిఐ టి.సురేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో తీగలబంజర సర్పంచ్ షేక్ అఫ్జల్ బీ, లకావాత్ దేవేందర్, యం.శ్రీను, తిరుమలరావు, నర్సింహరావు, బాలయ్య బసవయ్య, రమేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్పొరేట్, మతోన్మాదానికి వ్యతిరేకంగా జనచైతన్య యాత్రలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మం

బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, సంక్షేమం, మత సామరస్యం, లౌకిక ప్రజాస్వామ్యం, సామాజికన్యాయం, రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) అఖిల భారత కమిటీ ప్రచార కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మార్చి 17 నుండి మార్చి 29 వరకు రాష్ట్ర వ్యాపితంగా "జన చైతన్యయాత్ర"లు మూడు చోట్ల నుండి ప్రారంభమవుతాయన్నారు. యాత్రలు ముగింపుగా 29న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్దకు చేరుకుంటాయన్నారు. ఈ సందర్భంగా ధర్నాచౌక్ వద్ద బహిరంగసభ ఉంటుదన్నారు. ఈ సభలో సీపీఐ(ఎం) పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్‌కారత్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. మొదటి జాతా మార్చి 17న వరంగల్‌లో సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభించారన్నారు. ఈ జాతా 11 జిల్లాలను కవర్ చేస్తుందన్నారు. మన ఖమ్మం జిల్లాలో ఈ జాత మార్చి 21 సాయంత్రం 5 గం.లకు ఏన్కూర్‌లో ప్రవేశిస్తుందన్నారు. మార్చి 25 వరకు కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో 13 కేంద్రాల్లో బహిరంగ సభలు ఏర్పాటు చేయటం జరిగింది అన్నారు.

మార్చి 21	సాయంత్రం 5 గం.లకు	ఏన్కూర్
"	" 7 గం.లకు	తల్లాడ
మార్చి 22	ఉదయం 10 గం.లకు	వైరా
"	మధ్యాహ్నం 12 గం.లకు	మధిర
"	సాయంత్రం 6 గం.లకు	బోనకల్
మార్చి 23	ఉదయం 10 గం.లకు	నాగులవంచ
"	సాయంత్రం 4 గం.లకు	ఖమ్మం గాంధీచౌక్
"	సాయంత్రం 7 గం.లకు	ఎం.వి.పాలెం
మార్చి 24	ఉదయం 10 గం.లకు	తిరుమలాయపాలెం
"	మధ్యాహ్నం 12 గం.లకు	కూసుమంచి
"	సాయంత్రం 5 గం.లకు	తెల్దారుపల్లి
"	సాయంత్రం 7 గం.లకు	ముదిగొండ
మార్చి 25	ఉదయం 10 గం.లకు	నేలకొండపల్లి

సీపీఐ (ఎం) కార్యకర్త వెంకటరత్నం మృతి

నవతెలంగాణ-ముదిగొండ



మండలపరిధిలో పెద్దమండవ గ్రామానికి చెందిన సిపిఐ (ఎం) సీనియర్ కార్యకర్త అబ్బూరి వెంకటరత్నం (85) అనారోగ్యంతో సోమవారం చెందారు. సిపిఐ(ఎం) గ్రామశాఖ ఆధ్వర్యంలో వెంకటరత్నం మృతదేహానికి పార్టీ పతాకాన్ని కప్పి ఘనంగా నివాళులర్పించారు. మృతుడు వెంకటరత్నంకు భార్యపిల్లలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) గ్రామశాఖ కార్యదర్శి మాదారపు శ్రీనివాసరావు, నాయకులు కందిమల్ల తిరుపతి, తాళ్లూరి రామనాథం, గుత్తికొండ వెంకటేశ్వర్లు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న రైతును ఆదుకోండి

- ఎకరాకు రూ.50వేల పరిహారం ఇప్పించండి
- కలెక్టర్‌కు వామపక్ష రైతు సంఘాల విజ్ఞప్తి

నవతెలంగాణ-ఖమ్మం



అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా నష్టపోయిన మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని, ఎకరాకు మొక్కజొన్నకు రూ.50 వేల పరిహారం ఇప్పించాలని వామపక్ష రైతు సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్‌లో వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ గౌతమ్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, పోటు ప్రసాద్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సుమారు 90 వేల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశారని, ఇంకో నెల రోజుల్లో పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షాల కారణంగా మొక్కజొన్న రైతులు పూర్తిగా నష్టపోయారని తెలిపారు. ఎకరాకు రూ. 40 వేల నుంచి రూ.50 వేల పెట్టుబడి అయిందని, ఇందులో కౌలు రైతులు ముందస్తు కౌలు చెల్లించి పంటలను సాగు చేశారని తెలిపారు. జిల్లాలో మొత్తం పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించేలా సిఫారసు చేయాలని కోరారు. వడగండ్ల వాన, ఈదురు గాలులు రైతాంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీశాయని, రైతులు అప్పుల పాలయ్యారని కలెక్టర్ విపి గౌతమ్‌కి వివరించారు. ఖమ్మం జిల్లాలో రైతాంగం పరిస్థితి ప్రభుత్వానికి తెలియజేస్తానని కలెక్టర్ వామపక్ష నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, రైతు కూలీ సంఘం నాయకులు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, వివిధ పార్టీల నేతలు జమ్ముల జితేందర్ రెడ్డి, బానోత్ రాంకోటి, కూచిపూడి రవి, బాగం ప్రసాద్, బానోత్ భరత్, తాతా భాస్కర్‌రావు, ఎస్కె మీరా, చింతనిప్పు చలపతి, పాశం అప్పారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇలా వచ్చారు...అలా ప్రారంభించి వెళ్లారు

నవతెలంగాణ - బోనకల్



రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఇలా వచ్చి అలా గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించి ఆగమేఘాల మీద వెళ్లిపోయారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వస్తున్నారని సమాచారంతో అనేకమంది బీఆర్ఎస్ ప్రజాప్రతి నిధులు, రైతులు వినతి పత్రాలు ఇచ్చేందుకు సిద్ధం చేసుకుని ఆయన కోసం వేచి ఉన్నారు. కానీ వినతిపత్రాలను పూర్తిగా తీసుకోకుండానే అక్కడ నుంచి వెళ్లిపోయిన సంఘటన మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గార్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని రూ.16 లక్షల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించారు. ఈ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కూరాకుల నాగభూషణం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి శిలాఫలకాన్ని సోమవారం ఆవిష్కరించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆ గ్రామ సర్పంచ్ దారెల్లి నరసమ్మతో కలిసి పువ్వాడ ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ సీటులో దారెల్లి నరసమ్మను తీసుకెళ్లి పువ్వాడ అజయ్ కుమార్ కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా పువ్వాడ అజయ్ కుమార్ దారేల్లి నర్సమ్మను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా సర్పంచ్ పువ్వాడ అజయ్ కుమార్ ని శాలువాతో సన్మానించారు. గ్రామపంచాయతీ కార్యాలయ స్థల దాత కొచ్చెర్ల జానకిరామయ్య, ఇందిరమ్మ దంపతులను అజయ్ కుమార్ శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమం అంతా కేవలం అర్ధగంట వ్యవధిలోని ముగిసిపోయింది. మధ్యాహ్నం నుంచి దప దపాలుగా వర్షం కురుస్తున్నా మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, రైతులు మంత్రి కోసం వర్షంలోనే వేచి ఉన్నారు. ఆయన ఇలా వచ్చి అలా ప్రారంభించి వెళ్లిపోవడంతో వినతిపత్రాలు ఇవ్వటానికి వచ్చిన ప్రజలు నిరుత్సాహానికి గురయ్యారు. పువ్వాడ అజయ్ కుమార్ కారు ఎక్కేందుకు వెళుతుండగా రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ ఓ ఇద్దరు ముగ్గురు మాత్రమే వినతి పత్రాలు ఇచ్చారు. ఇచ్చిన వినత పత్రాలను కూడా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చూడకుండానే హడావుడిగా వెళ్లిపోవడం విశేషం. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, ఇన్చార్జి తాసిల్దార్ సంగు శ్వేత, ఎంపీడీవో బోడేపూడి వేణుమాధవ్, గార్లపాడు ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావు, రైతుబంధు మండల కన్వీనర్ వేమూరి ప్రసాదరావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, మాజీ జెడ్పిటిసి బనావత్ కొండ, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ - ప్రజా సమస్యల పరిష్కారం

- 14 నుంచి గ్రామ గ్రామాన జన చైతన్య యాత్రలు
- 28 నుంచి సన్నాహక సమావేశాలు
- సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

నవతెలంగాణ-ఖమ్మం



ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామ గ్రామాన సిపిఐ జన చైతన్య యాత్రలు నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు.రెండు రోజుల పాటు ఖమ్మంలో జరిగిన సిపిఐ సమావేశాల నిర్ణయాలను సోమవారం జరిగిన సమావేశంలో ఆయన వెల్లడించారు.కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు తెచ్చే చర్యలకు పాల్పడుతుందని, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆయన తెలిపారు. ఈ క్రమంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేపట్టేవిధంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 నుంచి గ్రామ గ్రామానికి సిపిఐ పేరుతో మోటార్ సైకిల్ యాత్రలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఏప్రిల్ 14న సత్తుపల్లిలో మోటార్ సైకిల్ జాతా ప్రారంభమ వుతుందని, అంబేద్కర్కు నివాళులర్పించిన తర్వాత సభ జరుగుతుందని సభ అనంతరం సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, ఏన్కూరులో తొలిరోజు జాతా జరుగుతుందని ప్రసాద్ తెలిపారు. ఖమ్మం జిల్లాలోని 21 మండలాల్లో గ్రామగ్రామాన జనచైతన్యయాత్రలు నిర్వహిస్తామన్నారు. సత్తుపల్లిలో ప్రారంభమైన యాత్ర ఏప్రిల్ 21న ఖమ్మంలో ముగుస్తుందన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, సిద్దినేని కర్ణకుమార్, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, జాగర్లమూడి రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జన చైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయండి

సీపీఐ(ఎం) జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు

నవతెలంగాణ - ఖమ్మంకార్పొరేషన్

ఈనెల 23న ఖమ్మం గాంధీచౌక్‌లో జరిగే జనచైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో జన చైతన్య యాత్ర కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ. ఖమ్మం పట్టణంలో ఈ నెల 23 వ తారీఖున గాంధీచౌక్‌లో జన చైతన్య యాత్ర బహిరంగ సభ జరగబోతుందని, ఈ బహిరంగ సభలో కార్యకర్తలు సానుభూతి పరులు కార్మిక వర్గాలు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హిమాం, రంగు హనుమంత చారి, లకావత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో బీఆర్ఎస్ చెలగాటం

- పంటనష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేల పరిహారం చెల్లించాలి
- వైఎస్ఆర్‌టీపీ నాయకులు నంద్యాల రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



టీఎస్‌పీఎస్‌సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరీక్ష పత్రాలను జాగ్రత్త చేయడటంలో అలసత్వం ప్రదర్శించి బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత షర్మిల వ్యక్తిగత సహాయకుడు నంద్యాల రవీందర్‌రెడ్డి విమర్శించారు. మండల పరిధిలోని సాయిగణేశ్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడారు. పరీక్ష పత్రాల లీకేజీ వ్యవహారంలో టీఎస్‌పియస్సి కార్యాలయంలో పనిచేస్తున్న చిరుద్యోగుల చేతికి అత్యంత రహస్యంగా ఉంచే పాస్వర్డు ఎలా వస్తుందని ప్రశ్నించారు. తెర ముందు ఉన్నది చిరుద్యోగులే కానీ తెర వెనుక బీఆర్ఎస్ బడా నాయకులు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నా యన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి పరీక్షా పత్రాలు లీక్ అయిన ప్రతీసారి వాటికి బాధ్యులుగా సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యుల పేర్లే ఎక్కువగా వినిపిస్తున్నాయని విమర్శించారు. సింగరేణి నియామకల్లో కూడా నిజామాబాద్ వారికే ఎక్కువ ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. ప్రశ్నాపత్రాలు లీకేజీ వ్యవహారంలో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని అరెస్టు చేయాలని, నిరుద్యోగులకు ఒక్కొక్కరికి 20వేల రూపాయలు అందజేసి ఉచితంగా ప్రభుత్వమే కోచింగ్ సెంటర్లు నిర్వహించాలని కోరారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేలు పరిహారం అందజేయాలన్నారు. సమావేశంలో నాయకులు రాము, పసుపులేటి సైదులు, సత్యనారాయణ, యడ్లపల్లి వెంకయ్య, రూప్ల నాయక్, కృష్ణ, సైదుబాబు, యాలాద్రి, భాను, ఉపేందర్, వెంకట్ పాల్గొన్నారు.

ఇండియన్ బ్రిలియన్స్ ఒలంపియాడ్‌లో స్టేట్ టాపర్‌గా రెజొనెన్స్ విద్యార్థిని

నవతెలంగాణ-ఖమ్మం



ఇండియన్ బ్రిలియన్స్ ఒలంపియాడ్స్ (అసోసియేటెడ్ విత్ తెఫ్) వారు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సైన్స్ ఒలంపియాడ్‌లో ఖమ్మం శ్రీనగర్‌లోని రెజొనెన్స్ విద్యార్థిని ఎం.సౌమ్యశ్రీ రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి పొందింది. యస్.బి.ఐ.టి. కాలేజీలో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో ఖమ్మం జిల్లా జడ్జి డాక్టర్ టి.శ్రీనివాసరావుచే మెమోంటో స్టేట్ టాపర్ సర్టిఫికేట్‌లను స్వీకరించారు. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ సైన్స్ ఒలంపియాడ్‌లో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి పొందిన ఎం.సౌమ్యశ్రీని అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాన్ని వ్యతిరేకిద్దాం

నవతెలంగాణ- ఖమ్మం



బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాన్ని వ్యతిరేకిద్దామని ఖమ్మం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఆవాజ్ ఖమ్మం నియోజకవర్గ విస్తృత సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ 23వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు ఖమ్మం గాంధీచౌక్‌లో జరిగే జన చైతన్య యాత్ర బహిరంగ సభకు అత్యధికంగా ముస్లిం మైనార్టీ, ముస్లిం మత పెద్దలు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మత పెద్దలు డాక్టర్ క్రేజరు ఉల్లా, షేక్ రెహమాన్, అక్బర్, అత్తర్, మీరా, ఇమామ్, సత్తార్, ఎండి అబ్బు, ఫ్రీడం కార్యదర్శి భూక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వేల్పుల అనిల్‌కు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి (ఎ.జి) నివాసి వేల్పుల అనిల్ కుమార్ (25)కు మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 6000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. మార్చి 11వ తారీఖున ఏన్కూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం వలన వేల్పుల అనిల్ కుమార్ గుండెకు బలమైన గాయం కావడంతో ఖమ్మంలోని సంకల్ప హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. వేల్పుల అనిల్ కుమార్ గుండె లోపల బ్లీడింగ్ అవుతుందని, వైద్యానికి 5 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలపడంతో కుటుంబ సభ్యులు దాతల సహాయం కోరుతున్నారు. సోమవారం మార్పు స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత హాస్పిటల్ కు వెళ్లి వేల్పుల అనిల్ కుమార్ ఆరోగ్య వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులను 6వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు గుడిమెట్ల మోహనరావు, గుడిమెట్ల నాగరాణి, గుడిమెట్ల వెంకటేష్, వేల్పుల జ్యోతి, త్రివేణి పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం ఖమ్మంరూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ అన్నారు. యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని తెల్దారుపల్లి, ఎం.వెంకటాయపాలెం, వెంకటగిరి, తల్లంపాడు, ముత్తగూడెం, కాచిరాజు గూడెం, మద్దులపల్లి, ఏదులాపురం, అరేంపుల గ్రామాల్లో సోమవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 23న యాత్ర మండలంలోని ఎం.వెంకటాయపాలెం గ్రామానికి, 24న తెల్దారుపల్లి గ్రామాలకు సాయంత్రం 5 గంటలకు విచ్చేస్తుందని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు జరిగే బహిరంగ సభలకు మండలంలోని కమ్యూనిస్టు కార్యకర్తలు, అభ్యుదయవాదులు, మేధావులు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఉరడీ సుదర్శన్‌రెడ్డి, పొన్నెకంటి సంగయ్య, పి.మోహన్‌రావు, డాక్టర్ బత్తినేని వెంకటేశ్వరరావు, తెల్దారుపల్లి సర్పంచ్ సిద్దినేని కోటయ్య, పల్లె శ్రీనివాసరావు, యామిని ఉపేందర్, వరగాని మోహన్‌రావు, పెంట్యాల నాగేశ్వ రావు, కర్లపూడి సుభద్ర, నందిగామ కృష్ణ, వై.పద్మ, ప్రసాద్‌రావు, రంజాన్ పాషా, తాటి వెంకటేశ్వర్లు, పొన్నం వెంకటరమణ, సిలువేరు బాబు, భూక్య నాగేశ్వరరావు, వెంకటేష్, వట్టికోట నరేష్, వైకుంఠం, రాంబాబు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్

నవతెలంగాణ- నేలకొండపల్లి

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ జనరల్ బాడీ సమావేశం సర్పంచ్ రాయపూడి నవీన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్వతో ముఖాఅభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ 10 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. 10 కోట్ల రూపాయల నిధులతో గ్రామంలోని సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, గ్రంథాలయ నిర్మాణం, భక్త రామదాసు ధ్యాన మందిరం ఆధునీకరణ ఖమ్మంరోడ్‌లో నూతన బస్టాండ్ నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, పంచాయతీ ఈవో దేవేందర్, పాలకవర్గ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు మైస శంకర్, మన్నె కృష్ణారావు, కె.వి చారి, ఉన్నం వెంకయ్య, పగిడికత్తుల రామదాసు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జాటోత్ టాను నాయక్ వర్ధంతి సభ

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ ప్రాంతంలో కామ్రేడ్ జాటోత్ టాను నాయక్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలిత గిరిజన సంఘం కార్యదర్శి లకావత్ బాలుతో గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు కలిసి జాటోత్ టాను నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.సోమవారం గిరిజన సంఘం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో జాటోత్ టాను వర్ధంతి సభ నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం అధ్యక్షులు డి.శంకర్, బాదావత్ బద్రు, బానోతు బద్రు, బాదావత్ రాకేష్, బానోతు బాల, భూక్య రాజేష్, అజ్మీర హీరాలాల్, అజ్మీర వీరేంద్ర, బానోత్ ప్రసాద్, బానోతు శ్రీను, అజ్మీరా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎంఎల్ఏ

నవతెలంగాణ-వైరా

వైరా మండలం స్టేజి పినపాక గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 58 జీవోలో ఉచితంగా అందజేసిన ఇంటి స్థలాల పట్టాలను ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, నిరుపేదలైన పేదలకు 58 జీవోలో ఉచితంగా ఇంటి స్థలం పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పేదలు ఆక్రమించుకున్న ప్రభుత్వ స్థలాలను 58, 59 జీవోలలో ప్రతి ఒక్కరికీ పట్టా ఇవ్వటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వేల్పుల పావని, జడ్పిటిసి నంబూరి కనకదుర్గ, ఏఎంసి చైర్మన్ బిడికె రత్నం, సర్పంచ్ దేసుపుకొండ రాజు, తాసీల్దార్ ఎస్.అరుణ, ఆర్ఐ వెంకటేశ్వర్లు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కస్నాతండా, అరేంపుల, బారుగూడెం, కొండాపురం, చింతపల్లి, యం. వెనకటాయపాలెం గ్రామాల్లో వర్షానికి కల్లాల్లో తడిచిన మిర్చి పంటను సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఓదార్చారు. అనంతరం రూరల్ తశీల్దార్ తాళ్లూరి సుమకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి, పి.మోహన్ రావు, నందిగామ కృష్ణ, వడ్లమూడి నాగేశ్వరరావు, ధనియాకుల రామయ్య, దండ్యాల వెంకటేశ్వరరావు, యల్లయ్య, బొడ్డు శ్రీనివాసరావు, తుమ్మల వెంకటేశ్వరరావు, యలమద్ది శ్రీనివాసరావు,రైతు సంఘం నాయకులు వరగాని మోహన్ రావు,దొడ్డ వెంకటప్పయ్య, తోట పెద్ద వెంకటరెడ్డి, జాలారు సంగయ్య, కోటి శ్రీనివాసరావు, కస్నా తండ ఉపసర్పంచ్ మారుతి లాలయ్య, వాంకుడోత్ శీను,భూక్య చందర్, కొప్పుల రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి సెర్ప్ ఉద్యోగుల క్షీరాభిషేకం

నవతెలంగాణ-కామేపల్లి

సెర్ప్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం పే స్కేల్ అమలు చేస్తూ జిఓ నెంబర్ 11 విడుదల చేయడం పట్ల, బడ్జెట్లో సెర్ప్ ఉద్యోగులకు పే స్కేలు వర్తింప చేస్తున్నట్లుగా ప్రకటించడంతోపాటు నిధుల కేటాయింపు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కామేపల్లి సెర్ప్ ఉద్యోగుల ఆధ్వర్యంలో స్థానిక సెర్ప్ కార్యాలయం లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల ఏపీఎం కట్టా సురేంద్ర బాబు, ఎపిఎం శ్రీరాణీ, సెర్ప్ సీసీలు కట్టికోల వీరభద్రం, ఇనుపనూరి ప్రసాద్, పెరుగు మల్లయ్య, పంబా శ్రీను, బానోత్ దేవుసింగ్, నలగాటి వీరయ్య, కాశీమల్ల సరోజినీ పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రజలు సహకరించాలి : సర్పంచ్

నవతెలంగాణ-కామేపల్లి

గ్రామ పంచాయతీ అభివృద్ధికి గ్రామ పంచాయతీ ప్రజలు సహకరించాలని సర్పంచ్ అజ్మీరా రాందాస్ నాయక్, పంచాయతీ కార్యదర్శి పెంద్ర అనిల్ కుమార్ అన్నారు. కామేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ సర్పంచ్ అధ్యక్షతన జరిగింది. ఈ గ్రామ సభలో వారు మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు మెంబర్ లు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-ముదిగొండ

ముదిగొండ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ తీగల మరమ్మతులకు చెట్లు తొలగింపు ఉన్నందున మంగళవారం ఉదయం 8 గంటల నుండి 1 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నదని విద్యుత్ శాఖ ఏఈ మేకపోతుల శ్రీనివాసరావు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. పారిశ్రామిక, వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

కందాళ విజయమ్మ రూ.20వేల ఆర్థికసాయం

నవతెలంగాణ-కూసుమంచి



పొన్నేకల్ సమీపంలో జరిగిన యాక్సిడెంట్‌లో మృతి చెందిన మండలంలోని ముత్యాలగూడెం గ్రామానికి చెందిన పల్లేబోయిన ఉప్పలరాజ్, కాంతమ్మ మృత దేహాలను ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి కందాళ విజయమ్మ సోమవారం సందర్శించారు. భౌతికకాయానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.దహన సంస్కారాల నిమిత్తం రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్‌బిఐటిలో అగ్రి ఇంటర్న్ షిప్ ప్రారంభం

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో వ్యవసాయ రంగానికి సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగైన ఫలితాల అన్వేషణ కొరకు 10 రోజుల పాటు స్వేచ్ఛ తెలంగాణ ఫౌండేషన్ వారి సౌజన్యంతో అగ్రి ఇంటర్న్ షిప్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రీ, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజ్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, అకడమిక్ డైరెక్టర్లు ఎవివి శివ ప్రసాద్, జి.ప్రవీణ్ కుమార్, జి.సుభాష్ చందర్, జె.రవీంద్ర బాబు, టిపిఒలు ఎస్.సవిత, ఎ.మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

వీల్‌చైర్ అందజేత

నవతెలంగాణ- కల్లూరు

మండల పరిధిలోని అనుమాతండ గ్రామపంచాయతీలో శివారు గనియా తండాకు చెందిన బానోత్ బోజ్జకు రెండు సంవత్సరాల కింద రోడ్డు ప్రమాదంలో కాళ్లు చేతులు మాటలు పడిపోవడం జరిగింది. విషయాన్ని హనుమతండా సర్పంచ్ తరావత్ మోహన్ ద్వారా విషయం తెలుసుకున్న ఖమ్మంకు చెందిన గుగులోతూ రాజారావు తొమ్మిది వేల ఖరీదు చేసే వీలు చైర్‌ను వితరణగా అందజేశారు. కార్యక్రమంలో వార్డు నెంబర్ రంజిత్ కుమార్, బంతిరామ్ నాయక్, అమర్‌సింగ్ నాయక్, ఫుల్ సింగ్ నాయక్, హరీష్ నాయక్, మోహన్ నాయక్, రాజారావు నాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు.

26న కాంగ్రెస్ బహిరంగ సభ

నవతెలంగాణ-వైరాటౌన్

కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీమతి రేణుక చౌదరి ఆధ్వర్యంలో మార్చి 26వ తారీకు ఆదివారం వైరాలో నిర్వహించే భారత్ జోడో యాత్రలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్ రావు ఠాక్రే, పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు రోహిత్ చౌదరి, నదిమ్ జావేద్ పాల్గొంటారని, అనంతరం నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి కృష్ణ, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, వైరా నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు పిలుపు ఇచ్చారు. సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జోడయాత్రకు, అనంతరం నిర్వహించే బహిరంగ సభకు వైరా నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

భూమి, స్వేచ్ఛ, సమానత్వం కోసం జీవితాంతం పోరాటం చేసిన వీరవనిత మల్లు స్వరాజ్యం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు

నవతెలంగాణ-వైరా టౌన్

భూమి, స్వేచ్ఛ, సమానత్వం కోసం జీవితాంతం పోరాటం చేసిన వీరవనిత మల్లు స్వరాజ్యం ప్రస్తుత తరానికి స్ఫూర్తి అని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. సోమవారం వైరా సిపిఐ(ఎం) కార్యాలయంలో సుందరయ్య నగర్ శాఖ, గండగలపాడు గ్రామ శాఖల ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభ మచ్చా మణి, మండడపు రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ భూస్వాముల కుటుంబంలో పుట్టి పన్నెండు సంవత్సరాల వయసులో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అజ్ఞాతంలో సాయుధరాలుగా పోరాటంలో నిలిచిందని అన్నారు. వర్గ పోరాటాల ప్రాధాన్యత భావితరాలకు అందించడంతో పాటు త్యాగాలు బాటకు వారధిగా నిలిచింది అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు బోడపట్ల రవీందర్, బొంతు సమత, సీనియర్ నాయకులు ఎస్.కె జామాల్ సాహెబ్, కురుగుంట్ల శ్రీనివాసరావు, పారుపల్లి కృష్ణారావు, నారికొండ అమరేందర్, గుమ్మా నరసింహారావు, పాపగంటి రాంబాబు, పల్లెబోయిన కృష్ణ, దెవభక్తిని నరసింహారావు, కిన్నెర మోతి, దుద్దుకూరి వీరమ్మ, చిత్తారు మురళి, కామినేని రవి విజయ తదితరులు పాల్గొన్నారు.

24న మండల ప్రజా పరిషత్ సమావేశం

నవతెలంగాణ-కల్లూరు

మండలం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 24న మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎండిఓ బి.రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి అధికారులు సకాలంలో తగులు నివేదికలతో హాజరు కావాలని కోరారు. సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల మండల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

దెబ్బతిన్న పంటలను సర్వే చేసి పరిహారాన్ని చెల్లించాలి

తహశీల్దార్, ఏవోకి ఏఐకేఎంఎస్ వినతి

నవతెలంగాణ-కొణిజర్ల

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని వెంటనే దెబ్బతిన్న మొక్కజొన్న, పెసర, మిర్చి పంటలను సర్వేచేసి నష్టపరిహారాన్ని చెల్లించాలని అఖిల భారత రైతుకూలీ సంఘం ఖమ్మం జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దోడ్డారాపు సైదులు, మండల వ్యవసాయధికారి బాలాజీకి ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ ఖాసీం రైతు సంఘం నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. వర్షాలు పడి ఐదు రోజులు కావస్తున్న ప్రభుత్వ అధికారులు పంట సర్వే ఈ రోజు వరకు కూడా చేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మండలంలో పల్లిపాడు, సింగరాయపాలెం, సిద్ధి నగర్, సాలె బంజర, రామ నరసయ్య నగర్, ఎన్టీఆర్ నగర్, గుబ్బగుర్తి, విక్రమ్ నగర్, చిన్నగోపతి పెద్దగోపతి పెద్దమునగాల, చిన్నమునగాల, మల్లుపల్లి, కొణిజర్ల తదితర గ్రామాల్లో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఎకరానికి 50000 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి పఠాన్ ఖాసీంఖాన్, బంటు, రాంలక్ష్మణులు, చల్లా ఉపేందర్, వెంకటేశ్వర్లు, కిషన్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏన్కూరులో సీపీఐ(ఎం) బహిరంగ సభ

ఆటో ప్రచార జాతను ప్రారంభించిన జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్య వీరభద్రం

నవతెలంగాణ-ఏన్కూర్

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన జనచైతన్య యాత్ర నేడు 21న సాయంత్రం నాలుగు గంటలకు జూలూరుపాడు నుంచి ఏన్కూరు చేరుకుంటున్న సందర్భంగా మండల కేంద్రంలో భారీ బహిరంగ సభ జరుగుతున్న నేపథ్యంలో జయప్రదం కోరుతూ.. ఆటో ప్రచార జాతను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం ఏన్కూరులో సోమవారం ప్రారంభించారు. పార్టీ మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ, భారత రాజ్యాంగాన్ని పరిరక్షణ కోసం. లౌకిక శక్తులు ప్రజాస్వామ్యవాదులందరినీ ఏకం చేసి సిపిఎం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఏర్పుల రాములు, ఇటికల లెనిన్, నండూరి శ్రీనివాసరావు, భీమా, మనీష్, రమేష్, జోగయ్య, తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్ర బహిరంగ సభను విజయవంతం చేయండి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్

నవతెలంగాణ-తల్లాడ



తల్లాడలో మంగళవారం రాత్రి 7 గంటలకు జన చైతన్య యాత్ర బహిరంగ సభను నిర్వహిస్తున్నామని పార్టీ శ్రేణులు మద్దతు తెలిపే వర్గాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం తల్లాడ దొడ్డ కృష్ణయ్య భవన్‌లో పత్రికల వారితో మాట్లాడుతూ దేశంలో భాజపా ప్రభుత్వం అమలు చేస్తున్న మతోన్మాద, కార్పోరేట్ విధానాలను ప్రజలంతా ప్రతిఘటించాలని కోరుతూ యాత్ర చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, నల్లమోతు మోహన్ రావు, ఫైనల్ రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణ రెడ్డి, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన నున్నా

నవతెలంగాణ -కూసుమంచి

మండలంలోని నాయకన్ గూడెం గ్రామానికి చెందిన సింగం కృష్ణంరాజుకు సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సిపిఎం జిల్లా కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫారసు మేరకు సహాయనిధి చెక్కు మంజూరైనట్లు చెప్పారు. లబ్దిదారుడు కృష్ణంరాజు సిపిఎం పార్టీకి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ప్రకాష్ పాల్గొన్నారు.

ఖమ్మంలో ట్రాఫిక్ ఎస్ఐ ఔదార్యం

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం నగరంలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఎగ్జామినేషన్ కు చైతన్య కాలేజ్ సెంటర్ వద్దకు వచ్చిన ఓ బాలిక అకస్మాత్తుగా స్పృహ కోల్పోయి పడిపోయింది. అక్కడే విధుల్లో ఉన్న ట్రాఫిక్ ఎస్ఐ మదర్, కానిస్టేబుల్ సాయిలు వెంటనే స్పందించి ఆటోలో ఆ బాలికను తీసుకొని ప్రభుత్వ హాస్పిటల్లో అడ్మిట్ చేయించారు. బాలిక పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిపారు.

విచారణ చేపట్టి సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్

నవతెలంగాణ-ఖమ్మం

ఫిర్యాదులపై విచారణ చేపట్టి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యఎస్. వారియర్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో గ్రీవేన్స్‌లో వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులపై సీపీ స్వీకరించి పరిశీలించి బాధితులతో మాట్లాడారు. బాధితుల ఫిర్యాదులపై తక్షణ చర్యల నిమిత్తం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదులలో భూ వివాదాలు, కుటుంబ తగాదాలకు, ఇతర ఫిర్యాదులు వరకు వచ్చాయని, ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

గోవిందాపురం(ఎల్)లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం

నవతెలంగాణ-బోనకల్

మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు మధిర నియోజకవర్గం కోఆర్డినేటర్ వాసిరెడ్డి రామనాథం ఆదివారం ప్రారంభించారు. గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులతో కలిసి ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహిస్తూ కరపత్రాలు పంచుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ, కల్యాణపు వెంకటేశ్వరరావు, మామిళ్ళ కోటేశ్వరరావు, మామిళ్ళ నరసింహారావు, బండి శ్రీనివాసరావు, షేక్ బాజీ, కసగాల వీరబాబు, షేక్ చక్రీ, కంకణబోయిన సుబ్బారావు, ఇస్సమ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



చలమాల గంగాధర్ రావు 13వ వర్ధంతి సభ

నవతెలంగాణ-పెనుబల్లి

గంగాధర్ రావు వర్ధంతి సభ సోమవారం జరిగింది. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు తాండ్ర రాజేశ్వర రావు ముందుగా జెండా ఆవిష్కరణ చేశారు. చలమాల గంగాధర్ రావు చిత్రపటానికి టైలర్స్ యూనియన్ సీనియర్ నాయకులు షేక్. అబ్దుల్లా, రిటైర్డ్ ఉపాధ్యాయులు గోపిశెట్టి వెంకటేశ్వరావు పూలదండలు వేశారు. సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరపతిరావు అధ్యక్షతన సభ జరిగింది. సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, మతోన్మాదాన్ని పెచ్చరిలుతుందని, తెలంగాణ రాష్ట్రంలో కాషాయ దళం అడుగు పెట్టాలని ప్రయత్నం చేస్తుందని, దానిని రానీయకుండా చేయుటకు ప్రజా చైతన్య యాత్ర చేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే 21న తల్లాడలో బహిరంగ సభ జరుగుతుందని అన్నారు. చలమాల గంగాధర్ రావు ఆశయాలను ముందుకు తీసుకుపోవడల్లో కార్మిక చట్టాలను కాపాడుకోవడం కోసం, పోరాటాలు నిర్వహించడంలో ముందంజలో ఉంటామని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు తండా రాజేశ్వరరావు, మండల నాయకులు చలమాల నరసింహారావు, సండే సత్యం, మిట్టపల్లి నాగమణి, సింగిల్ ప్రసాదు, పౌర హక్కు సంఘం జిల్లా నాయకులు కాటినేని శ్రీనివాసరావు రిటైర్డ్ ఉపాధ్యాయులు గోపిశెట్టి రంగారావు, పెనుబల్లి మండల టైలర్స్ యూనియన్ నాయకులు ఎస్.కె భాష, మల్లెల శ్రీనివాసరావు, ఎస్కే. గౌస్, హమాలి యూనియన్ నాయకులు తేజావత్ రాముల నాయక్, కొప్పుల కృష్ణ, మిద్దెల స్వామి, వంగ కృష్ణ, మరీదు రుకినాము కదరావ్, మామిళ్ళ సోమయ్య, బెజవాడ సాయి శేషు, కే.తిరుపతిరావు, పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రకు రారండోయ్..

- నేడు ఖమ్మం జిల్లాలోకి ప్రవేశం
- ఏన్కూరు నుంచి ప్రారంభం
- 13 సెంటర్లలో బహిరంగ సభ
- జిల్లాలో ఐదురోజులు యాత్ర

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే ఖమ్మం జిల్లాలో బిజెపి మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోంది.. అటువంటి చర్యలను తిప్పికొడుతూ ప్రజలను అప్రమత్తం చేయడమే లక్ష్యంగా సీపీఐ (ఎం) జన చైతన్యయాత్రలకు శ్రీకారం చుట్టిందని ఆ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. హన్మకొండలో ఈ నెల 17న ప్రారంభమైన యాత్ర 29న హైదరాబాదులో ముగుస్తుందన్నారు. మంగళవారం జిల్లాలోకి ప్రవేశించే ఈ యాత్రలు ఖమ్మం జిల్లాలో ఐదురోజుల పాటు కొనసాగుతాయని తెలిపారు. యాత్రల విజయవంతానికి పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయన్నారు. జనచైతన్య యాత్రల విజయవంతానికి జరుగుతున్న కృషిపై 'నవతెలంగాణ'కు వివరించారు వివరాలు నున్నా మాటల్లోనే...

13 కేంద్రాలలో సభలు..జన సమీకరణ

జిల్లాలోని 13 కేంద్రాలలో సభ నిర్వహిస్తున్నాం. ఆ సభలకు ఎంత మందిని తరలించాలనే దానిపై కూడా లక్ష్యం నిర్దేశించుకున్నాం. 21న ఏన్కూర్ సభకు కామేపల్లి, సింగరేణి, ఏన్కూరు మండలాల నుంచి 2500 మందిని, 22న సత్తుపల్లి నియోజకవర్గం నుంచి తల్లాడ సభకు రెండు వేల మందిని, వైరా సభకు వైరా మున్సిపాలిటీ, కొనిజర్ల, వైరా రూరల్ నుంచి 3,000 మందిని తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అలాగే మధుర సభకు మధిర, ఎర్రుపాలెం మండలం నుంచి 2500 మందిని తరలించాలని నిర్ణయించాం. బోనకల్ సభకు అత్యధికంగా 4,000 మందిని ఆ ఒక్క మండలం నుంచి సమీకరిస్తున్నాం. 23న చింతకాని మండలం నాగులువంచకు 2500 మందిని, ఖమ్మం గాంధీచౌక్ లో నిర్వహించే సభకు 3500 మందిని, 24న ఖమ్మం రూరల్ తెల్దార్ పల్లి సభకు 3,000 మందిని, ఏమీ పాలెం లో నిర్వహించే సభకు 4,000 మందిని, తిరుమలాయపాలెం సభకు 2000 మందిని, కూసుమంచి సభకు 2500 మందిని, ముదిగొండ సభకు 4,000 మందిని, 25న నేలకొండపల్లి సభకు 2500 మందిని సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

విభాగాల వారీగా బాధ్యతలు..

యాత్రలకు విభాగాల వారీగా బాధ్యతలు కేటాయించాం. జన సమీకరణ సమన్వయం బాధ్యతలు నేను చూస్తున్నాను. జిల్లా వ్యాప్తంగా సభలు, ప్రదర్శనల ఏర్పాట్లు ఎర్ర శ్రీకాంత్, బుగ్గవీటి సరళ చూస్తున్నారు. భోజన ఏర్పాట్లు పొన్నం వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి పర్యవేక్షిస్తున్నారు. వలంటీర్ల పర్యవేక్షణ బండి రమేష్, వసతి ఏర్పాట్లు కళ్యాణ వెంకటేశ్వర్లు, ప్రచార బాధ్యతలు బొంతు రాంబాబు వాహన సదుపాయాలు భూక్య వీరభద్రం, మీడియా, సోషల్ మీడియా బాధ్యతలు వై.విక్రమ్ పర్యవేక్షిస్తున్నారు. గ్రామాల్లో జనరల్ బాడీ లు నిర్వహించి జన సమీకరణ చేస్తున్నాం.

బీఆర్ఎస్ నేతల సంఘీభావం

జన చైతన్య యాత్రలకు ఖమ్మం జిల్లాలోని ఖమ్మంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, తల్లాడ లో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వైరాలో ఎమ్మెల్యే రాములు నాయక్, మధిరలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, తిరుమలాయపాలెం లో ఎమ్మెల్సీ తాతా మధు, కూసుమంచిలో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, నేలకొండపల్లిలో ఎంపీ నామ నాగేశ్వరరావు సంఘీభావం తెలుపుతూ సభలకు హాజరవుతారు. పార్టీ శ్రేణులు సభల విజయవంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చాం.

సైబర్, సోషల్ మీడియా నేరాల కట్టడికి పటిష్టమైన చర్యలు

పోలీస్ కమిషనర్

నవతెలంగాణ-ఖమ్మం

సైబర్ నేరాలు, సోషల్ మీడియా నేరాల కట్టడికి జిల్లాలో సైబర్ ల్యాబ్స్‌ను పటిష్టం చేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ అన్నారు. సోమవారం ఖమ్మంలోని వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ అధికారులతో మాట్లాడిన పోలీస్ కమిషనర్..సాంకేతిక పరిజ్ఞానాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని కొంతమంది మోసగాళ్లు అమాయకులను బురిడీ కొట్టిస్తూ అనేక రకాలుగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. లాటరీ మెయిల్స్, వ్యక్తిగత స్వేచ్ఛకు ముప్పు, సెల్ ఫోన్ల లావాదేవీలపై కన్ను, భద్రతా పరమైన నేరాలపై గోప్యత, ఓటిపి మోసాలు, ఆధార్ అనుసంధానం, బీమా సంస్థల పేరుతో మోసాలు, ప్రభుత్వ పథకాల పేర్లతో మోసాలు, బిట్ కాయిన్ మోసాలు, మహిళల పట్ల అసభ్య పదజాలంతో వ్యక్తిగత దూషణలు, మర్ఫెడ్ ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం వంటి అనేక నేరాల పాల్పడుతున్నారని అన్నారు. ఈ మోసాలను నియంత్రించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ సెల్ ల్యాబ్స్‌ను ఇప్పటికే ఏర్పాటు చేసి సైబర్ నేరాలుపై దర్యాప్తు వేగంగా కొనసాగుతోందన్నారు. వీటికి ఫోరెన్సిక్ వర్క్ స్టేషన్, లాప్ టాప్, హై ఎండ్ కంప్యూటర్ వంటి ఆధునిక హార్డ్ వేర్ ను ద్వారా పటిష్టం చేసి నేరాలను కట్టడికి మరింత కృషి చేయాలని అన్నారు. విడతలవారీగా సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సోషల్ మీడియా నేరాల నియంత్రణపై సైబర్ నిపుణులతో మరింత శిక్షణ ఇస్తామని తెలిపారు. జిల్లా స్థాయి సిబ్బందికి నిపుణులు చేత సూచనలు సలహాలను అందిస్తూ కేసు దర్యాప్తులో ఉత్పన్నమయ్యే సమస్యలకు పరిష్కారాలు చూపుతామన్నారు.

ఉపాధిహామీ నిధులను తక్షణమే పెంచాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు రచ్చ నరసింహారావు

నవతెలంగాణ- నేలకొండపల్లి

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తగ్గించిన ఉపాధి నిధులను తక్షణమే పెంచాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు రచ్చ నరసింహారావు డిమాండ్ చేశారు. బిజెపి మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్రలు జయప్రదం కోరుతూ ముద్రించిన పోస్టర్లను సోమవారం మండలంలోని చెన్నారం గ్రామంలో సిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీని నిర్వీర్యం చేసేందుకే బడ్జెట్లో నిధులు తగ్గించిందని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు వ్యవసాయ రంగం నుండి రైతును దూరం చేసేందుకు కుట్ర చేస్తుందని మండిపడ్డారు. అందులో భాగంగానే ఎరువులపై సబ్సిడీలను తగ్గించిందన్నారు.కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి ఎస్.కె మదర్ తిరుమలి గంజికుంట్ల జగన్నాథం, ఎస్కే యూసుఫ్‌మియా తదితరులు పాల్గొన్నారు.

జనచైతన్య యాత్రకు ముస్తాబవుతున్న మండల కేంద్రం

నవతెలంగాణ-కూసుమంచి

బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 17 నుంచి 29 వరకు జరిగే సిపిఎం జన చైతన్య యాత్రను జయప్రదం కోరుతూ ఈ నెల 24న కూసుమంచి మండల కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. సోమవారం బహిరంగ సభను పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు, పలు గ్రామాలకు వెళ్లే రహదారుల పక్కన ఎర్రని తోరణాలు, సిపిఎం జెండాలతో మండల నాయకత్వం ముస్తాబు చేస్తుంది. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మల్లెల సన్మత రావు, శీలం గురుమూర్తి, తోటకూరి రాజు,బిక్కసాని గంగాధర్,మండల కమిటీ సభ్యులు కర్ణబాబు, మూడు గన్యా నాయక్, పందిరి వీరారెడ్డి, సిపిఎం సభ్యులు కోరట్ల పాపయ్య, గొపె రామకృష్ణ, గొపె వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్న కేంద్ర ప్రభుత్వం

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ

నవ తెలంగాణ-చింతకాని



రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం మాత్రం ప్రజల ఆస్తులను అమ్మేస్తోందని విమర్శించారు. చింతకాని మండలంలోని నాగులవంచ గ్రామంలో సోమవారం పర్యటించిన ఆయన.. రూ70 లక్షలతో నిర్మించిన వ్యవసాయ గిడ్డంగి ప్రారంభించారు. అనంతరం పువ్వాడ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి రైతుల సంక్షేమ కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతోందని, ఈ క్రమంలో వారి కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని వివరించారు. వాటిల్లో రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, ధాన్యం సేకరణ వంటివి అనేకం ఉన్నాయని గుర్తుచేశారు. ఇలాంటి సమయంలో రాష్ట్రానికి సహకరించాల్సిన కేంద్రం.. తెలంగాణకు వచ్చే నిధుల్లోనూ కోత పెడుతోందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం,జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ ,నాగులవంచ సహకార సంఘం చైర్మన్ నల్లమోతు శేషగిరి,ఎంపీపీ పూర్ణయ్య,జడ్పీటిసి కిషోర్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పొనుగోటి రత్నాకర్,బారాస మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిలీ మరణ ధ్రువపత్రాల వ్యవహారంలో మరో ఇద్దరు అరెస్టు

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

నకిలీ మరణ ధ్రువపత్రాలు సమర్పించి భూమి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యవహారంలో ఖమ్మం రూరల్ పోలీసులు మరో ఇద్దరిని అరెస్టు చేశారు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తనగంపాడు పరిధిలోని 5.38 ఎకరాలభూమిని కాజేసేందుకు నకిలీ మరణ ధ్రువపత్రాలను తహసీల్దారు కార్యాలయంలో సమర్పించి అక్టోబర్-2022లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.

దీనిపై డిప్యూటీ తహసీల్దారు కరుణశ్రీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇప్పటికే నిరంజన్ రెడ్డి, నాగేశ్వరరావు, వీరయ్యచౌదరి, రామారావు, వెంకటేశ్వర్లు ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

వీరితో పాటుగా మండలంలోని గోళ్లపాడు గ్రామానికి చెందిన మాదా దశరథ్, పోలేపల్లి గ్రామానికి చెందిన పోలా రాజేశ్ అనే ఇద్దరినిఅరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వెంకటకృష్ణ సోమవారం తెలిపారు. ఈ కేసులో మరి కొంత మందిని అరెస్టు చేయాల్సి ఉంది. వారిని కూడా అరెస్టు చేస్తారా..?లేదా అనేది వేచి చూడాలి మరి.

రూరల్ డిప్యూటీ తహసీల్దార్ కరుణ శ్రీ బదిలీ

ఖమ్మం రూరల్ డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ ని వేంసూరు మండలానికి బదిలీ చేస్తు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు కరుణ శ్రీ సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయం నుంచి రిలీవ్ అయి వేంసూరు మండలానికి వెళ్లారు.ఇటీవల నకిలీ మరణ ధ్రువపత్రాలు సమర్పించి భూమి రిజిస్ట్రేషన్ చేయించిన వ్యవహారంలో డిప్యూటీ తహసీల్దారుపై పలు ఆరోపణలు వచ్చాయి.ఈ ఆరోపణల నేపథ్యంలో డిప్యూటీ తహసీల్దారును బదిలీ చేయడం చర్చనీయాంశమైంది.

టేబుల్ టెన్నీస్ క్రీడలను ప్రోత్సహించాలి

నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంచి ప్రతిభ ఉన్న టేబుల్ టెన్నీస్ క్రీడాకారుల ఉన్నారని, టేబుల్ టెన్నీస్ క్రీడలను ప్రోత్సహించి, మంచి క్రీడాకారులు తయారు చేయాలని జీఎస్టీ అసిస్టెంట్ కమీషనర్ విశ్వకిరణ్ అన్నారు. ఆదివారం ఉమ్మడి జిల్లా స్థాయి టేబుల్ టెన్నీస్ పోటీలు రుద్రంపూర్ ఆఫీసర్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ పోటీల్లో ఖమ్మం, మణుగురు, పాల్వంచ, భద్రాచలం, ఇల్లందు, హెవీ వాటర్ ప్లాంట్‌కు చెందిన సుమారు 60 మంది మెన్ అండ్ ఉమెన్స్ క్రీడాకారులు పాల్గొన్నారు. పురుషుల ఓపెన్ సింగిల్స్ డబుల్స్, వెటరన్ సింగిల్స్, ఉమెన్ సింగిల్స్ విభాగంలో ఈ పోటీలు నిర్వహించారు. ఓపెన్ మెన్ డబుల్స్ విభాగంలో కొత్తగూడెంకు చెందిన భట్టు ప్రేమ్ కుమార్, శ్రీనివాస్‌లు ద్వితీయ స్థానం సాధించారు. ఆదివారం రాత్రి జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ విశ్వ కిరణ్ పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో మంచి ప్రతిభ కలిగిన టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు ఉన్నారని, ఈ పోటీలు చూస్తే తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో థామస్, చందు, రియాజ్, ఫని, ఇమాన్యూయల్, లోకేష్. ఎంవి. రమణ, శ్యామ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

చేసిన అభివృద్ధిపై ప్రజల్లో చర్చించండి

- సత్తుపల్లి మున్సిపాలిటీలో కార్యకర్తలకు నాయకుల దిశానిర్దేశం

నవతెలంగాణ-సత్తుపల్లి

మరి కొన్ని నెలల్లో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వార్డుల్లో చర్చలు నిర్వహించాలని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలను కోరారు. సోమవారం సత్తుపల్లి పట్టణంలోని 2,11,12,13,14,19,20 వార్డుల్లో నాయకులు ముఖ్యకార్యకర్తలతో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిత్వరలో సత్తుపల్లిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆత్మీయసమావేశాలకు భారీగా ప్రజలు తరలివచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ ఛైర్మెన్ వనమా వాసుదేవరావు, సత్తుపల్లి మున్సిపల్ ఛైర్మెన్ కూసంపూడి మహేశ్, బీఆర్ఎస్ సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు ఎస్కే రఫీ, కార్యదర్శి మల్లూరు అంకమరాజు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

వివాహ విందులో ఘర్షణ ...పలువురిపై కేసు నమోదు

నవతెలంగాణ-కారేపల్లి

వివాహ విందులో మటన్ కూర వేసే విషయమై వాగ్వివాదం జరిగి ఘర్షణ చోటుకున్న ఘటన కారేపల్లి మండలం మాణిక్యారంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మాణిక్యారం(గుడితండా) లో బానోత్ చిన్న రాములు ఇంటిలో వివాహం వేడుక జరిగింది. ఈ వేడుకలో విందు సందర్భంగా గుంపెళ్లగూడెంకు చెందిన వ్యక్తులకు మటన్ కూర వేసే విషయంలో వాగ్వివాదం జరిగింది. ఇది ఘర్షణకు దారి తీయటంతో గుంపెళ్ళగూడెంకు చెందిన పలువురికికి గాయాలైనాయి. ఈ ఘర్షణలో భూక్యా చిన్న, అతని భార్య కళ్యాణిలకు తలకు గాయాలైనాయి. బాధితుల పిర్యాదు మేరకు బానోత్ నరేష్, కిరణ్, నవీన్, రాజేష్, రమేష్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు.

అభివృద్ధి పనులకు కార్యాచరణ ప్రణాళిక

కారేపల్లి : కారేపల్లి మండలానికి 2023-24 ఆర్థిక సంవత్సరంకు మంజూరైన రూ.47 లక్షల కు సంబంధించి సోమవారం కార్యాచరణ ప్రణాళికకు ఆమోదం తెలిపారు. కారేపల్లి ఎంపీడీవో సమావేశమందిరంలో ఎంపీడీవో చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ ప్రత్యేక సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులలో గ్రామపంచాయతీలకు నీటి సరఫరా, పారిశుద్యం కు 60 శాతం నిధులు వ్యయం చేయాల్సి ఉంటుందన్నారు. శ్రీనివాసరావు, ఎంపీవో రాజారావు తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ నిర్వాహకుల ఇష్టారాజ్యం

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-కల్లూరు

ప్రజల జీవితాలతో మినరల్ వాటర్‌ప్లాంట్ యజమానులు చెలగాట మాడుతున్నారు. వాటర్ ప్లాంట్ల మీద పర్యవేక్షణ లేకపోవడంతో వారు ఇష్టం వచ్చినట్టు కలుషిత నీటిని సరఫరా చేస్తూ ప్రజల్ని అనారోగ్యం పాలు చేస్తున్నారు. వాతావరణంలో మార్పులు వచ్చి ఇప్పటికే జలుబు, దగ్గు, జ్వరం వంటి వ్యాధులతో ప్రజలు ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. కల్లూరులో వాటర్ ప్లాంట్లు వీధికి ఒకటి వెలిసి కనీసం నిబంధనలు కూడా పాటించకుండా కలుషితమైన నీరు సరఫరా చేసి ప్రజల నుండి డబ్బులు దండుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. కల్లూరులో నిర్వహిస్తున్న ఒక వాటర్ ప్లాంట్ వారు సరఫరా చేసిన 20 లీటర్ల క్యాన్లో మినరల్ వాటర్‌లో అందులో తోక కప్పలు, అదేవిధంగా నాచు కన్పించాయి. ఇకనైనా అధికారులు మేల్కొని వాటర్‌ప్లాంట్లను తనిఖీ చేయాలని కోరుతున్నారు.

ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించండి

నవతెలంగాణ - కల్లూరు

ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా చేపడుతుందని వాటి గురించి ప్రజలకు వివరిస్తే ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉంటుందని ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు పాలెపు రామారావు అన్నారు. సోమవారం మండలం లో 14 గ్రామ పంచాయతీలో టిఆర్ఎస్ గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సిన గురించి చర్చించి నివేదిక తయారు చేశారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, ఏఎంసి వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, జెడ్పి కోఆప్షన్ ఎండి ఇస్మాయిల్, బిఆర్ఎస్ మండల సెక్రెటరీ కొరకొప్పు ప్రసాద్, సర్పంచ్ సింగిసాల పద్మ ప్రసాద్, కొమ్మిని నరసింహారావు, పొట్రు రామకృష్ణ, పాలడుగు రవి, నాయకులు మేకల కృష్ణ, అజ్మీర జమలయ్య, కిరణ్, కొంగల లేహం, ఆత్మ డైరెక్టర్ నల్లగట్ల పంతులు, నల్లగట్ల ప్రకాశం పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ప్రకంపనలు

వాయిదాల పర్వంపై బీఆర్ఎస్ మండిపాటు

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

అదానీ - హిడెన్ బర్గ్ అంశంపై బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్ లో ప్రకంపనలు సృష్టిస్తున్నారు. బీఆర్ఎస్, విపక్ష పార్టీల ఆందోళనతో ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. బీఆర్ఎస్ ఇస్తున్న వాయిదా తీర్మాణాలను తిరస్కరిస్తూ ఉభయ సభలను వాయిదా వేసుకుంటూ పోతుండడం పట్ల సర్వత్రా నిరసన వెల్లువ కొనసాగుతోంది. కేంద్రం తీరుపై బీఆర్ఎస్ మండిపడుతోంది. అదానీ అంశంపై సత్వరమే సంయుక్త పార్లమెంటరీ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎంపీలు ప్లకార్డులతో దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేస్తూ పార్లమెంట్ నుంచి నడుచుకుంటూ వెళ్లి విజయ్ చౌక్ లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. మోదీ డౌన్ డౌన్... కేంద్ర ప్రభుత్వ నిరంకుశత్వం నశించాలి... అదానీ అంశంపై జేపీసీ వేయాలి.. ప్రజాస్వామ్య విలువలు కాపాడలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లోక్ సభలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కావాలనే అదానీ అంశాన్ని పక్కదోవ పట్టించేందుకు పార్లమెంట్ ను తనంతట తానే వాయిదా వేసుకుంటూపోతూ మాట్లాడకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కుతుందని ధ్వజమెత్తారు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇటువంటి పరిస్థితిని ఎన్నడూ చూడలేదన్నారు.





శ్రీరామునికి బీజేపీకి సంబంధం లేదు



మతోన్మాద బీజేపీని అంతమొందించాలి

- పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి
- వలసవాదులకు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి
- సామాజిక న్యాయం కోసం పోరాడాలి
- తుఫాన్ బాధిత రైతులను ఆదుకోవాలి
- విలేకర్ల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-చర్ల

బీజేపీ మతోన్మాద విధానాలకు స్వస్తి చెప్పాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కట్టుకునే బట్టపైన, తినే తిండిపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం అజమాయిషి చేస్తూ ప్రజలలో మత విద్వేషాలు రెచ్చగొడుతూ హిందువులకు ముస్లిమ్స్ కి మధ్య తగవులు పెడుతూ పరిపాలించే బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆయన అన్నారు. బీజేపీ యేతర రాష్ట్రాల్లో సైతం నిత్యావసర వస్తువులకు ధరలు పెంచడంతో నిరుపేదలు నానా అవస్తలు పడుతూంటే నరేంద్ర మోడీ మాత్రం మేకెన్ ఇండియా, అచ్చా దిన్ అంటూ సంకలు ఎగరేసుకుంటున్నాడని ఆయన విమర్శించారు. నల్లధనం వెనక్కి తీస్తాను వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తాను, భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానంటూ మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన నరేంద్ర మోడీ ఇప్పుడు గ్యాస్ బండ, నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్ రేట్లు ఆకాశానికి అంతుంటే ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అధికార అహంతో ప్రజలలో గందరగోళాలను సృష్టించి సుభిక్షంగా ఉన్న భారతదేశాన్ని అప్పులపాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని, లేకపోతే తగు సమయంలో ప్రజలు సరైన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఏజెన్సీలో గిరిజన, గిరిజనేతరులు చెట్టూ పుట్ట బాగు చేసుకొని దశాబ్దాలుగా పోడు సాగు చేసుకుంటుంటే అడవుల సంరక్షణ నియమావళితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోడు పట్టాలు ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆయన మండి పడ్డారు. వలసవాదులకు పోడు పట్టాలి ఇచ్చేది లేదని ప్రభుత్వాలు నిరంకుశంగా వ్యవహరించడం సరికాదని భారత దేశంలో ఎక్కడైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని గుర్తు చేశారు. వలసవాదులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా వలసవాదుల అభివృద్ధికి అడ్డుకట్టగా నిలుస్తున్న ప్రభుత్వాలకు వలసవాదులను ఓటు అడిగే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు.

వలసవాదుల ఓట్లు కావాలి కానీ వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు సత్కారం చేయడం ఏంటని ఆయన మండిపడ్డారు. ఇకనైనా ప్రభుత్వాలు తమ వైఖరిని వలసవాదుల పట్ల మార్చుకొని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందించాలని ఆయన నొక్కి చెప్పారు. అలా చేయకపోతే ముందు సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాలకు వెనకాడదని తెలిపారు. అనంతరం వివిధ సంఘాలు, వివిధ పార్టీలు నాయకులతో మాట మంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో పలువురు అడిగిన ప్రశ్నలకు తమ్మినేని సావధానంగా సమాధానాలు చెప్పారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సోయం రాజారావు, సర్పంచ్ కాపల కృష్ణార్జున రావు, రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొని తమ్మినేని వీరభద్రంతో ముచ్చటించారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు కే.బ్రహ్మాచారి, చీమలమర్రి మురళీకృష్ణ, కె. పుల్లయ్య కారం నరేష్, మండల కమిటీ సభ్యులు మచ్చ రామారావు, పొడుగు గంటి సమ్మక్క, బందెల చంటి తదితరులు ఉన్నారు.

సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చండ్రుగొండ

సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. సోమవారం చండ్రుగొండలో విలేకరులతో శ్రీధర్ మాట్లాడుతూ బీజేపీ విధానాలతో పేదలకు కార్మిక, కర్షకులకు అన్యాయం జరుగుతుందన్నారు. నేడు ఉదయం 10 గంటలకు పాల్వంచ అంబేద్కర్ సెంటర్, 12 గంటలకు, కొత్తగూడెంలోని రైల్వే స్టేషన్, సాయంత్రం 4 గంటలకు సుజాతనగర్, జూలూరుపాడు సెంటర్లలో జన చైతన్య యాత్ర బహిరంగ సభలు జరుగుతాయి అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఐలూరు రామిరెడ్డి, మండల కమిటీ సభ్యులు పెద్దెన్ని వేణు ఇప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రామడుగు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ బడ్జెట్ ప్రవేశపెట్టిన చైర్మెన్ డివి

- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు హాజరైనా డుమ్మా కొట్టిన 13 మంది కౌన్సిలర్లు
- చల్లారని అసమ్మతి

నవతెలంగాణ-ఇల్లందు

ఆర్థిక సంవత్సరం 2023-24 మున్సిపల్ బడ్జెట్ సమావేశాలు సోమవారం నిర్వహించారు. చైర్మన్ దమ్మాలపాడు వెంకటేశ్వరరావు కౌన్సిల్లో ప్రవేశపెట్టారు. 2023-24లో బడ్జెట్ అంచనా విలువ రూ.4 కోట్ల 68 లక్షల, 20 వేలతో ప్రవేశపెట్టారు. కౌన్సిల్లో 24 మంది సభ్యులు ఉండగా చైర్మన్తో కలిపి 9 అంది కౌన్సిలర్లు హాజరయ్యారు. అత్యంత ముఖ్యమైన బడ్జెట్ సమావేశానికి 13మంది కౌన్సిలర్లు డుమ్మా కొట్టారు. బడ్జెట్ సమావేశాలకు ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే హరిప్రియ హాజరైనప్పటికీ కౌన్సిలర్లు డుమ్మా కొట్టడం చర్చనీయాంశమైంది. గత కొంతకాలంగా చైర్మన్‌కు కౌన్సిలర్లకు మధ్య తీవ్రమైన విభేదాలు ఘర్షణలు చెలరేగాయి. అధికార పక్షంలోనే ప్రతిపక్షం ఉంది.

కుల వ్యవస్థను పరిరక్షించే పార్టీ బీజేపీ

- ఉమ్మడి ఖమ్మం, నల్లగొండలో కమ్యూనిస్టుల శక్తి చూపుతాం
- సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- భద్రాచలం పై కేంద్రం తీవ్ర నిర్లక్ష్యం : మాజీ ఎంపీ మిడియం బాబురావు

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

శ్రీరామునికి బీజేపీకి సంబంధం లేదని, మతాల మధ్య చిచ్చు పెట్టడమే దాని లక్ష్యమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. కుల వ్యవస్థను పరిరక్షించాలనే పార్టీ బిజెపి అని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో కమ్యూనిస్టుల శక్తి చూపుతామన్నారు. జన చైతన్య యాత్రలో భాగంగా భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్లో సోమవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. వామపక్ష భావజాలం, నైజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఈ గడ్డమీద తాత్కాలిక ప్రయోజనాలు ఆశించి బిజెపిలోకి వెళ్తే ఈ రాష్ట్రానికి ముప్పు అని తమ్మినేని కొందరికి సూచించారు. గతంలో ఈటెల రాజేందర్ కు సైతం ఇదే విషయం చెప్పినట్లు ప్రస్తావించారు. బీఆర్ఎస్ తో పొత్తు బిజెపి వ్యతిరేక పోరాటానికే తప్ప ప్రజా సమస్యలపై యధాతథంగా ఉద్యమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. కొత్త పేరుతో బీఆర్ఎస్ ఏమి చేసినా సమర్థించే ప్రసక్తే ఉండదన్నారు.

పోడు సర్వేలో లోపాలు ఉన్నాయని తెలిపారు. చర్ల మండలం సుబ్బంపేటలో అసలు సర్వేనే నిర్వహించలేదన్నారు. 2006 పార్లమెంటు చట్టం ప్రకారం గిరిజనేతరులకు కూడా పట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాగులో ఉన్న వాళ్ళందరికీ హక్కు పత్రాలు ఇవ్వకపోతే ఉద్యమ బాట పడతామన్నారు. గుత్తి కోయిలైనా 36 ఏళ్ళు అయినా సరే సర్వే చేయాల్సిందేనని సూచించారు. మునుగోడులో బిజెపి ఓటమికి ఎర్రజెండాల కారణమని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో ఏ ఒక్కచోట కూడా సీపీఐ(ఎం), సీపీఐలు పోటీ పడమన్నారు. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో కమ్యూనిస్టుల శక్తి చూపుతామని ధీమా వ్యక్తం చేశారు. స్త్రీల గురించి కూడా బిజెపి వికృత ఆలోచనలు చేస్తోందని ఆలోచనలు చేస్తోందని చెప్పారు. రాజ్యాంగం ఓ చెత్త అంటూ దాని స్థానంలో చాతుర్వరణ వ్యవస్థతో కూడిన మనుధర్మాన్ని ఆచరణలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తోందన్నారు. గాంధీని చంపిన గాడ్సే బొమ్మను సైతం పార్లమెంటులో పెట్టాలని ప్రయత్నిస్తోందని తెలిపారు.

అడుగడుగునా స్వాగతం

అంతకు ముందు దుమ్ముగూడెం నుంచి బయలుదేరిన జన చైతన్య యాత్రకు ఆంధ్రప్రదేశ్లోని ఎటపాక వద్ద పార్టీ మండల కార్యదర్శి ఐ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహిళలు యాత్రను స్వాగతించారు. భద్రాచలం నుంచి విడగొట్టిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపేలా కృషి చేయాలని తమ్మినేనికి వినతి పత్రం సమర్పించారు. పాల వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను చర్ల మండలం మొగిల్లపల్లిలో యాత్ర బృందం పరిశీలించింది. అలాగే భద్రాచలం ప్రారంభంలో గిరిజన మహిళలు యాత్రను స్వాగతించారు. పట్నంలో అడుగడుగునా యాత్రకు బ్రహ్మరథం పట్టారు.

భద్రాచలం పై తీవ్ర నిర్లక్ష్యం : మాజీ ఎంపీ మిడియం

భద్రాచలంపై కేంద్రం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందని మాజీ ఎంపీ మీడియం బాబురావు ధ్వజమెత్తారు. దీని వెనుక పైకి కనిపించని కక్ష సాధింపు ఉందన్నారు. సుదీర్ఘకాలం సీపీఐ(ఎం) గెలవడం కూడా ఓ కారణమన్నారు. పైకి కనిపించని ఆందోళనలు ఇక్కడి ప్రజల్లో ఉన్నాయన్నారు. పోలవరం బ్యాక్ వాటర్‌తో భద్రాద్రికి ముప్పు పొంచి ఉందన్నారు. గతంలో వరదలు వచ్చినా 24 గంటల్లో నీళ్ల పోయాయని ఇప్పుడు శాంతినగర్ వరకు నీరు వచ్చిందంటే దానికి కారణం పోలవరం అన్నారు. రామాలయం ఇక్కడ ఉంటే ఆస్తులు ఆంధ్రాలో ఉన్నాయని తెలిపారు. బిజెపి తలుచుకుంటే ఒక్క ఆర్డినెన్స్ ద్వారా ముంపు, పోడు సమస్యలన్నిటికీ పరిష్కారం చూపించవచ్చన్నారు.

కేంద్రం కుట్ర ఫలితంగా పోటుదారులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఇటీవల రాష్ట్రపతి వచ్చిన సందర్భంలో గిరిజనుల సమస్యలపై ప్రస్తావిస్తుందని ఆశించామని కనీసం ఐదో షెడ్యూల్ ద్వారా పథకాల గురించి కూడా ప్రస్తావించకపోవడం దారుణం అన్నారు. ఎస్టీల మధ్య చిచ్చుపెట్టే బీజేపీని సాగనంపాలన్నారు.

పార్టీ పట్టణ కార్యదర్శి స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సభలో కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి పోతినేని సుదర్శన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య కె. బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.









భద్రాద్రిలో కదం తొక్కిన ఎర్రదండు

సీపీఐ(ఎం) జనచైతన్య యాత్రకు అపూర్వ స్పందన

- భారీ మోటర్ ర్యాలీతో అలరించిన పార్టీ శ్రేణులు

నవతెలంగాణ-భద్రాచలం





బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, ప్రజలను జాగృతం చేసే ఉద్దేశంతో సీపీ(ఐ)ఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర సోమవారం సాయంత్రం భద్రాచలం పట్టణంలోకి చేరుకుంది. భద్రాచలం పట్టణ శివారు పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో యాత్ర బృందానికి భారీ స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున ఎర్రజెండాలు చేత బూని, ఎర్రని చొక్కాలను ధరించిన సీపీఐ(ఎం) శ్రేణులు ఈ సందర్భంగా భారీ మోటర్ ర్యాలీ నిర్వహించారు. భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, యూబీ సెంటర్, పాత మార్కెట్ రోడ్, మసీదు రోడ్, సినిమా హాల్ రోడ్డు మీదుగా ఈ ర్యాలీ సాగింది. అనంతరం అంబేద్కర్ సెంటర్లో భద్రాచలం మాజీ ఎమ్మెల్యేలు దివంగత కుంజా బుజ్జి, సున్నం రాజయ్య విగ్రహాలకు, అల్లూరి సీతారామరాజు, మల్లు దొర గంటం దొర విగ్రహాలకు పార్టీ నేతలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించారు. సీపీఐ(ఎం) భద్రాచలం మండల కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో అనుసరిస్తున్న బీజేపీ ప్రభుత్వ విధానాలను ఆయన ఎండగట్టారు. ప్రతిపక్ష నేతలను అరెస్టు చేసి లొంగదీసుకోవాలనే ప్రయత్నం చేస్తున్న మోడీ ప్రభుత్వం అదాని పట్ల చూపిస్తున్న ప్రేమ ఏమిటో అందరికీ తెలుసునని అన్నారు. అదానికి లక్షల రూపాయలు కట్టబెట్టిన మోడీ ప్రభుత్వం మరి అతడిని అరెస్టు చేయకపోవడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో వెల్లడించాలని కోరారు. భారతదేశంలో తరతరాలుగా వస్తున్న లౌకిక, ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఖూనీ చేస్తోందని విమర్శించారు. బీజేపీ అధికారం చేపట్టాక ముస్లింలు, క్రైస్తవులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఇది రాజరిక ప్రభుత్వమా..? ప్రజాస్వామ్యం ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ ఫాసిస్టు విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వానికి దేశభక్తి అసలే లేదని, గాంధీ మహాత్ముని చంపిన గాడ్సే విగ్రహం పార్లమెంట్లో పెడతానంటూ మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. మను ధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంలో అమలు పరచాలని చూస్తోందని విమర్శించారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఐక్యతగా ముందుకు సాగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 9వ తేదీన ఉభయ కమ్యూనిస్టుల పార్టీ సమావేశాలు జరుగుతాయని, వచ్చే ఎన్నికలకు సంబంధించినటువంటి సీట్లు సర్దుబాటు ఈ సమావేశంలో తుది నిర్ణయం జరుగుతుందని తెలిపారు. కమ్యూనిస్టుల శక్తి ఏమిటో రానున్న ఎన్నికల్లో చూపిస్తామని వెల్లడించారు. ఈ బహిరంగ సభలో సీపీఐ(ఎం) మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబురావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, డివిజన్ కో కన్వీనర్ కారం పుల్లయ్య భద్రాచలం మండల కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ తదితరులు ప్రసంగించారు. కాగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాస్కర్, పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, డివిజన్ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కిరిపాటి పుల్లయ్య, ఎంబి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, సున్నం గంగా, ఎటపాక మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, ఎర్రం శెట్టి వెంకట రామారావు, ఎస్.లీలావతి, సంతోష్ కుమార్, కుసుమ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.







బీజేపీని గద్దె దించడానికి లౌకికవాద శక్తులు ఏకం కావాలి

దుమ్ముగూడెం : కాషాయమూక బీజేపీని గద్దె దించేందుకు లౌకిక వాద శక్తులు ఏకం కావాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను జనంలోకి తీసుకు వెళ్లి ప్రజలను చైతన్య పరిచేందుకు సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 17న హన్మకొండల్లో ప్రారంభమైన సిపిఐ(ఎం) ప్రజా చైతన్య యాత్ర సోమవారం దుమ్ముగూడెం మండలానికి చేరుకుంది. యాత్ర బృందానికి పార్టీ శ్రేణులు ముసలిముడుగు గ్రామం వద్ద ఘనస్వాగతం పలికారు. అనంతరం వందలాది ద్విచక్రవాహనాలు, ఆటోల ర్యాలీతో లక్ష్మీనగరం చేరుకున్నారు. అనంతరం యలమంచి సీతారామయ్య స్థూపం వద్ద సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కారం పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో తమ్మినేని మాట్లాడారు. ఎర్రజెండా ఉద్యమానికి దుమ్ముగూడెం పెట్టని కోట అని మార్కిస్టు మేధావి యలమంచి సీతారామయ్య ఆశయ సాధన కోసం ఎర్రజెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనక య్య, సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, కె బ్రహ్మాచారి, జిల్లా నాయకులు యలమంచి వంశీకృష్ణ, కొర్సా చిలకమ్మ, మర్మం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బకాసురుడిని మించిన నరరూప రాక్షసుడు మోడీ : పోతినేని

బకాసురుడిని మించిన నరరూప రాక్షసుడు నరేంద్రమోడీ అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. రైతులకు వ్యతిరేకంగా మూడు నల్లచట్టాలు తీసుకు వచ్చి 760 మంది రైతులను పొట్టన పెట్టుకున్న ఘనుడు నరేంద్రమోడీ అని ఆయన ఆరోపించారు. సోమవారం లక్ష్మీనగరం యలమంచి సీతారామయ్య స్థూపం వద్ద సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కారం పుల్లయ్య అధ్యక్షతన సీపీఐ(ఎం) ప్రజా చైతన్య యాత్ర సభ జరిగింది. ఈ సందర్భంగా పోతినేని మాట్లాడారు.

చర్ల అంతా అరుణమయం



చర్ల : ఈ నెల 17వ తారీఖున ప్రారంభమైన జనచైతన్య యాత్రలో భాగంగా ఆది, సోమవారాలు జరిగిన వివిధ కార్యక్రమాలతో చెర్ల మొత్తం ఎటు చూసినా అరుణమయంగా మారింది. ఉత్తేజపరిచే పాటలు, కళా నృత్యాల నడుమ జనచైతన్య యాత్ర సోమవారం మండలాన్ని వీడి దుమ్ముగూడెం మండలంలోకి ప్రవేశించింది. జన చైతన్య యాత్ర కొనసాగినంతసేపు కేంద్ర బీజేపీపై వ్యతిరేక నినాదాలు..నరేంద్ర మోడీ గద్దె దిగాలని ముక్త కంఠంతో నినాదాలు హెూరెత్తాయి. సీపీఐ(ఎం) జిందాబాద్, బీజేపీ డౌన్ డౌన్ అంటూ ఎర్రసైన్యం నినాదాలు తూర్లను ఆలోచింపజేసింది. ఏజెన్సీ వాసులను చైతన్య పరుస్తూ కదిలిన జన చైతన్య యాత్ర పర్ణశాల వద్ద దుమ్ముగూడెంలో ప్రవేశించి అక్కడ నుండి దుమ్ముగూడెం మండల కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది.

జన చైతన్య యాత్రలో ఆటో ర్యాలీ ప్రత్యేక ఆకర్షణ

ఆదివారం బస్టాండ్ సెంటర్లో జరిగిన బహిరంగ సభ అనంతరం కళాబృందాలు ద్విచక్ర వాహనాల సోధకులు చర్ల మండల కేంద్రంలో బస చేసి సోమవారం ఉదయం రాలీగా వెళుతున్న క్రమంలో సీఐటీయూ ఆటో యూనియన్ నాయకులు పామారు బాలాజీ నేతృత్వంలో పెద్ద ఎత్తున ఆటోలు అరుణ పతాకాలను తమ తమ ఆటోలకు కట్టి పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుంటూ వెళ్తుంటే ప్రజలు ఎంతో చైతన్యవంతంగా వీక్షించడం జరిగింది. జనచైతన్య యాత్ర ద్విచక్ర వాహనాల ర్యాలీలో రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ద్విచక్ర వాహనాలు నడిపి ఎర్రసైన్యాన్ని ఉత్తేజపరిచారు. ర్యాలీ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్,కే. పుల్లయ్య కే.బ్రహ్మాచారి, చీమలమర్రి మురళీకృష్ణ, కారం నరేష్, ఉపసర్పంచ్ శివ లక్ష్మీనారాయణ, వార్డ్ సభ్యులు దొడ్డి హరి నాగ వర్మ, మండల కమిటీ సభ్యులు మచ్చ రామారావు పొడుపుగంటి సమ్మక్క, తాటి నాగమణి, బందెల చంటి, సూరమ్మ ఐద్వా ఉపాధ్యక్షురాలు తిప్పనపల్లి శశికళ, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
www.praja.khammam@gmail.com
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం 21 మార్చి 2023

కళ్యాణ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ-దుమ్ముగూడెం

గత 15 రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందిన రామారావుపేట గ్రామానికి చెందిన ఎంటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న కళ్యాణ్ కుటుంబ సభ్యులను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సోమవారం పరామర్శించారు. రామారావుపేట గ్రామం వెళ్లి కళ్యాన్ తండ్రి వర్సా చిన్నారావును మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉన్నత చదువులు చదివి కుటుంబ సభ్యులకు అసరాగా ఉండాల్సిన కళ్యాణ్ మృతి భాధాకరం అని ధైర్యంగా ఉండాలరి తమ్మినేని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, రాష్ట్ర నాయకులు పాలడుగు భాస్కరావు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, కె.బ్రహ్మాచారి, జిల్లా నాయకులు యలమంచి వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



జల ప్రసాదంని ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ-భద్రాచలం

భద్రాద్రి రామయ్య సన్నిధికి వేలాదిగా కదిలి వచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ వారు రూ.1 కోటి 4 లక్షలతో 6 చోట్ల ఏర్పాటుచేసిన మంచినీటి పథకాన్ని కలెక్టర్ అనుదీప్ ప్రారంభించారు. అన్నదాన సత్రం వద్ద ఏర్పాటు చేసిన జల ప్రసాదాన్ని ఈవో రమాదేవి ప్రారంభించారు. రోజుకు 18 వేల మంది వరకు తాగునీరు అందించే ఈ ఆర్వో ప్లాంట్లలను ఆలయంలోని ప్రసాదాల కౌంటర్ పక్కన, పైన క్యూలైన్ వద్ద, కాటేజీల వద్ద, అన్నదాన సత్రం వద్ద, సౌమిత్రి సదనం వద్ద, పర్ణశాలలో మొత్తం 6 చోట్ల ఏర్పాటు చేశారు. ముందుగా ఆర్వో మంచినీటి పథకం వద్ద కలెక్టర్, ఎస్పి వినీత్, ఆలయ ఈఓ రమాదేవిలు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం మంచినీటిని భక్తులకు అందించారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఆరు కోట్ల 34 లక్షలతో యాదద్రి, వేముల వాడ, భద్రాచలం, బాసర, కొండగట్టు, చెరువుగట్టు ఆరు దేవాలయాల్లో దివిస్ లెబారీటరీస్ కంపెనీ ఈ ఆర్వో మంచినీటి పథకాన్ని ప్రారంభించింది.

సెంట్రల్ లైటింగ్‌కు నిధులు మంజూరు కావడం పట్ల సంబరాలు



నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

నూతన మండలంగా ఏర్పడిన అన్నపురెడ్డిపల్లి మండల ప్రధాన కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ కోసం రూ.5 కోట్లు మంజూరు కావడం పట్ల మండల హెడ్ క్వార్టర్ ఎంపీటీసీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ అశ్వరావుపేట శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు కృషితో నూతన మండలం అభివృద్ధి దిశగా ఎంతో ముందుకు పోతుందని, దానిలో భాగంగా మండల కేంద్రానికి సెంట్రల్ లైటింగ్ మంజూరు చేయించడంలో మెచ్చా కృషి ఎంతో సంతోషం అని అన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని రాజపురం మర్రిగూడెం గ్రామాల మధ్య గల వంతేనే నిర్మాణం కోసం కృషి చేసి వంతెన మంజూరు కోసం నిధులు కెటాయించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హరి శివ, బాషా, నరసింహారావు, శ్రీను, రవి, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు విద్యుత్ పునరుద్ధరణ

- నవతెలంగాణ ఎఫెక్ట్



నవతెలంగాణ-అశ్వారావుపేట

అయిదేళ్ళుగా విద్యుత్ సౌకర్యం లేని ఓ పాఠశాలకు నవతెలంగాణ కధనంతో ఆ సౌకర్యం కలిగింది. గత వారం మండల పరిధిలోని వాగొడ్డుగూడెం ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో విద్యుత్ సౌకర్యం లేమి పై "పైన పఠారం-లోన లొటారం" అనే శీర్షికన నవతెలంగాణలో కధనం ప్రచురించారు. దీంతో సోమవారం ఎన్‌పీడీసీఎల్ లైన్ మేన్ యాకూబ్ పాషా స్కూలుకు వెళ్ళి దానికి విద్యుత్‌ను పునరుద్ధరించారు. మీ కధనం పై ఉన్నతాధికారుల ఆదేశం మేరకు విద్యుత్ సౌకర్యం కల్పించామని నవతెలంగాణకు తెలిపాడు.

బొగ్గు ఉత్పత్తిలో పీకే ఓసీ-2 సరికొత్త రికార్డులు

నవతెలంగాణ-మణుగూరు

బొగ్గు ఉత్పత్తిలో పీకేఓసి-2 సరికొత్త రికార్డులు సృష్టించడం ఎంతో అభినందనీయం అని మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అన్నారు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాధికత రవాణాలో యావత్ సింగరేణిలో తన ప్రత్యేకతను చాటుకుంటున్న మణుగూరు ఏరియా చరిత్రలో ఓపి సెక్షన్ 12 రోజులు ముందుగానే 2022-23 వార్షిక నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించి మరో కొత్త రికార్డు సృష్టించిందన్నారు. 2023 వాటికి 96 లక్షల టన్నులకు గాను 96 లక్షల 07 వేల టన్నులు, 100.85 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసి పికఓసి-2 మరో కొత్త రికార్డు సృష్టించింది అన్నారు. మణుగూరు ఏరియా ఉపరితల గనుల నుండి గత రికార్డను అధిగమించి సరికొత్త రికార్డు సృష్టించేలా బొగ్గు అధికోత్పత్తికి కృషి చేయాలన్నారు. సమిష్టి కృషితో ఈ ఘనతకు కారకులైన పికేఓసి-2 ఉద్యోగులకు, సూపర్ వైజర్లకు, అధికారులకు, యూనియన్ల నాయకులకు అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రానున్న రోజులలో మరిన్ని రికార్డులను ప్రమాణాలతో, రక్షణతో సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో టి.లక్ష్మీపతి గౌడ్, పికఓసి ప్రాజెక్ట్ అధికారి టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.



గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-ఇల్లందు

గత మూడేళ్లగా రాజీవ్ నగర్ శివారు ప్రాంతంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలకు తాగునీరు, కరెంటు, ఇంటి నంబర్లు, మౌళిక సదుపాయాలు కల్పించకుండా కక్షపూరితంగా పాలకులు వ్యవహరిస్తున్నారు. దీన్ని నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం మహబూబాబాద్ రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం దరావత్ రాందాస్ అధ్యక్షతన జరిగిన సభలో నబీ మాట్లాడుతూ రాజీవ్ నగర్ గుడిసె వాసులపై ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇళ్ళు లేని నిరుపేదలు పక్షాన పార్టీ అండగా నిలిచిన పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మన్యం మోహన్ రావు, రాందాస్, వెంకన్న, వీరస్వామి, కాంతి, సుధాకర్, రమేష్, శంకర్, రాజు, హతిరం, ఈశ్వర, కౌసల్య, సుజాత, సారమ్మ, లలిత, కేశ్యా సాంకు, అమ్మి చాందినీ, గొబ్రియా, కోటమ్మ, అనూష, మంగ తదితరులు పాల్గొన్నారు.

బాదితులకు అండగా జలగంయూత్

నవతెలంగాణ-కొత్తగూడెం

అకాల వర్షాలు, ఈదురుగాలులతో ఇళ్ళు కోల్పోయిన బాదితులకు అండగా ఉంటామని జలగం యూత్ సభ్యులు ఉంటారని లక్ష్మీదేవిపల్లి జెడ్పీ టీసీ మేరెడ్డి వసంతక్క అన్నారు. గత రెండు రోజులుగా ఇదురు గాలులు, ఆకాల వర్షాలకు లక్ష్మీదేవిపల్లి మండలంలోని తిప్పగుట్ట, లక్ష్మీపురం, బొజ్జలగూడెంలలో ఇండ్లు కూలిపోయి నిర్వాసితులుగా మారిన బాదితులకు జలగం యువసేన సభ్యులతో కలిసి జెడ్పీటీసి వసంతక్క బియ్యం, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు సూచన మేరకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

కంటివెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్



నవతెలంగాణ-మణుగూరు

కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కూనవరం సర్పంచ్ ఏనిక ప్రసాద్ అన్నారు. సోమవారం కూనవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటివెలుగు పథకాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కంటి వెలుగు కార్యక్రమం రెండు నెలల వరకు కూనవరం గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, పీవీ కాలనీ ఏరియాలలో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. అనంతరం జిల్లా ఎంపీటీసీ ఫోరం ప్రధాన కార్యదర్శి గుడిపూడి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ కంటి వెలుగు పథకం పేదలకు వరం లాంటిదని, కంటి పరీక్షలు చేయించుకొని కళ్ల అద్దాలుతీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ కాలనీ ఎంపీటీసీ సభ్యురాలు మచ్చ సమ్మక్క, వార్డు మెంబర్లు బర్ల శ్వేతన్, సమ్మయ్య, వంక సూరయ్య, పివి కాలనీ ఏరియా హాస్పిటల్ డాక్టర్ డి వి ఎస్ దినేష్ కుమార్, కంటి డాక్టర్ దివ్య, ఆపరేటర్ ఎస్ కే సీమా, కూనవరం ఏఎన్ఎంలు లక్ష్మి,పగిడమ్మ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి భక్తులకు సకల సౌకర్యాలు

- సమీక్షా సమావేశంలో మంత్రి పువ్వాడ





నవతెలంగాణ-భద్రాచలం

శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం మహెూత్సవాలు వీక్షణకు పెద్దఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఎలాంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. సోమవారం భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలో శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం మహెూత్సవాలు సందర్భంగా చేయాల్సిన ఏర్పాటుపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మొదటగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మహెూత్సవాలకు చేపడుతున్న పనులు, అధికారులకు కేటాయించిన విధులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కరోనా, గోదావరి వరదలు, ముఖ్యమంత్రి, రాష్ట్రపతి పర్యటన, వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్ ఆధ్వర్యంలో బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేసి ప్రజల మన్ననలు పొందారని, అదే స్ఫూర్తితో ఈ మహెూత్సవాలను దిగ్విజయంగా నిర్వహించాలని చెప్పారు. భద్రాచలం విచ్చేయు భక్తుల సౌకర్యార్థం 24 గంటలు పనిచేయు విధంగా అత్యవసర వైద్యకేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అత్యవసర, ఐసీయూ వార్డులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. అస్వస్థతకు గురైన భక్తులను తక్షణమే వైద్య శాలకు తరలించేందుకు 108 వాహనాలను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు పట్టణాన్ని 15 జోన్లుగా విభజించి ప్రతి జోన్‌కు ఎంపీఓ, నలుగురు కార్యదర్శులు పర్యవేక్షణ చేయు విధంగా చర్యలు చేపట్టాలని డీపీఓకు సూచించారు. 450 మంది పారిశుధ్య కార్మికులు పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు చెప్పారు. భక్తులు వేడుకలు వీక్షించేందుకు వీలుగా 36 ఎల్ఎస్ఈడీ టివిలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. స్వామి తలంబ్రాలు పంపిణీకి 70 కేంద్రాలు, 19 ప్రసాదాలు కౌంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కౌంటర్ల వద్ద భక్తుల రద్దీ నియంత్రణకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. హెూటళ్లలో లభ్యమయ్యే ఆహార పదార్థాలను ఎక్కువ ధరలకు విక్రయించకుండా ధరలను నిర్ణయించడంతో పాటు నాణ్యత పాటించు విధంగా చర్యలు చేపట్టాలని డీఎస్ఓను ఆదేశించారు. భక్తులు మహెూత్సవాల టిక్కెట్లు, వసతిగదులను ఎక్కడి నుండైనా బుక్ చేసుకునేందుకు ఆన్లైన్ ద్వారా విక్రయాలు చేపట్టినట్లు చెప్పారు. భక్తులకు నేరుగా టిక్కెట్లు కొనుగోలు చేసుకునేందుకు భద్రాచలం, కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయాలతో పాటు దేవస్థానంలో కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భక్తులు రైళ్ళ, బస్సుల సమాచారంతో పాటు జిల్లాలోని దర్శనీయ స్థలాలు, మహెూత్సవాల సమాచారం తెలుసుకునేందుకు ఏర్పాటు చేయనున్న 25 సమాచార కేంద్రాలలో ఫ్లెక్సీలు, కరపత్రాలను అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. భక్తులు వాహనాలు నిలుపుదల చేసేందుకు 6 పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భక్తులకు మంచినీరు, మజ్జిగ అందించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. భక్తులు స్నానాలు చేసేందుకు, బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేకంగా గదులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి సెక్టారు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. విధులు కేటాయించిన అధికారులకు ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు చెప్పారు. పోస్టల్, మీ సేవా, కార్గో, టి ఫోలియోయాప్ ద్వారా భక్తులకు ఇంటికే తలంబ్రాలు పంపనున్నట్లు చెప్పారు. 200 మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు పర్యవేక్షణకు 30 ఏఈలను, మంచినీటి పరీక్షలు నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించనున్నట్లు చెప్పారు. అదనంగా 180 తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. భక్తులు మరుగుదొడ్లు గుర్తించేందుకు వీలుగా సైనో బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి భక్తుకుని స్వామి తలంబ్రాలు అందించాలన్న లక్ష్యంతో 200 క్వింటాళ్ల తయారు చేస్తున్నట్లు చెప్పారు. భద్రాచలం, పర్ణశాలలో భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా డేంజరో బోర్డులు ఏర్పాటుతో పాటు నాటు పడవలను, గజఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు.

గోదావరిలోకి వెళ్లకుండా నియంత్రణ చేసేందుకు ఇనుపమెష్ ఏర్పాటుతో పాటు నిరంతర పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. 400 అదనపు బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తాత మధు, భద్రాచలం ఎమ్మెల్యే పోదేం వీరయ్య, గ్రంథాలయం సంస్థ చైర్మన్ దిందిగాల రాజేందర్, ఎస్పీ వినీత్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్‌డీవో రత్న కళ్యాణి, ఏఎస్పి పరితోష్ పంకజ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-చంద్రుగొండ

కల్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు చేతుల మీదుగా లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. 42 మంది లబ్ధిదారులకు చెక్కులను ఆయన అందజేశారు. సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు భాను పార్వతి, తహసీల్దార్ వరస రవికుమార్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిని అన్నపూర్ణ, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్, బి.ఆర్ఎస్ మండల అధ్యక్షులు ధారా బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఉపతల ఏడుకొండలు, ఆర్‌వి ముత్తయ్య, గుంపెన, సొసైటీ ఉపాధ్యక్షులు నల్లమోతు వెంకటనారాయణ, జూనియర్ అసిస్టెంట్ రఘు తదితరులు పాల్గొన్నారు.

20 ఏండ్లలో లేని అభివృద్ధి సాధించారు

- పాలకవర్గానికి, అధికారులకు అభినందనలు
- మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఇల్లందు

గత 20 ఏండ్లలో ఎన్నడూ లేనంత అభివృద్ధిని మున్సిపాలిటీ పాలకవర్గం సాధించిందని పాలకవర్గానికి అధికారులకు ఎమ్మెల్సీ తాత మధు, ఎమ్మెల్యే హరిప్రియ అభినందనలు తెలిపారు. మున్సిపల్ సమావేశ మందిరంలో సోమవారం 2023-24 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశాలు చైర్మన్ డివి అధ్యక్షతన జరిగింది. తొలుత బడ్జెట్ను ప్రవేశపెట్టిన చైర్మన్ మాట్లాడారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గతంలో సిబ్బందికి జీతాలే ఇచ్చే పరిస్థితి లేదని నేడు ఆదాయ వనరులు పెంచుకోవడం అభినందనీయమన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరం అంచనాదాయం రూ.4అరవై ఐదు లక్షల ఇరవై వేలు ఉండడం సంతోషకరమన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే అభివృద్ధి కోసం అన్నారు. మూడున్నర ఏళ్లలో రూ.కోట్లాది రూపాయల అభివృద్ధి జరిగిందన్నారు. పట్టణంలో నేషనల్ హైవే ఆధ్వర్యంలో తారు రోడ్లు, 24 వార్డుల్లో సిసి రోడ్లు డ్రైనేజీలు, మల్టీ యుటిలిటీ సెంటర్లు, కమ్యూనిటీ హాళ్ళు, మోడల్ మార్కెట్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతో అభివృద్ధి అయింది అన్నారు. రాష్ట్రంలో నెంబర్వన్ దేశంలో 18వ స్థానానికి మున్సిపాలిటీ చేరుకోవటం సంతోషకరమన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ మంజూరు చేసిన 50 కోట్లతో మరింత అభివృద్ధి కానుందని అన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ అంకుష్వలి, డి.రామకృష్ణ, ఏఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) నాయకులు పుల్లయ్య



నవతెలంగాణ-అశ్వారావుపేట

గత నాలుగు రోజులుగా కురుస్తున్న తుఫాను వలన నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సోమవారం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు తుఫానుతో పంటలన్నీ నేలమట్టం అయి, తడిసి ముద్దయి చేతికి రాకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా రైతుల పరిస్థితి నెలకొందని అన్నారు. అంతేకాకుండా అశ్వారావుపేట నియోజకవర్గంలో అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, ములకలపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట మండలాలలో జీడిమామిడి, మొక్కజొన్న, పొగాకు మరికొన్ని ఇతర పంటలు వర్షాలతో నేలమట్టం అయ్యాయని, పాడై పోయినపంటకి నష్ట పరిహారం చెల్లించాలని రైతులు ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమగ్ర సర్వే చేపించి పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల నష్టపరిహారం చెల్లించే వరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మొక్కజొన్న పంటకు ఎకరానికి రూ.50వేలు, పత్తికి ఎకరానికి రూ.లక్ష, మామిడి తోటకు ఎకరాకు రూ.లక్ష, మిరపకు ఎకరానికి రూ.పదిలక్షల అలాగే కూరగాయల పంటలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్, బి.చిరంజీవి, ఎం.గంగరాజు, భద్రం, తగరం జగన్నాథం, తగరం నిర్మల సి.హెచ్ సీతారామయ్య సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇండ్ల కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలి



నవతెలంగాణ-మణుగూరు

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాయి గూడెం గ్రామంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ కాలనీలో అంతర్గత రహదారులు, డ్రైనేజీలు నిర్మించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ మణుగూరు, అశ్వాపురం సంయుక్త మండలాల కార్యదర్శి ఎం.డి.గౌస్ డిమాండ్ చేశారు. సోమవారం డబుల్ బెడ్ రూమ్ కాలనీని వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీవాసులతో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో అంతర్గత రహదారులు డ్రైనేజీలు లేక మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోందని, దీనివలన ఇక్కడి వాసులు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆయన తెలిపారు. అంతేకాక సకాలంలో మంచినీటి సరఫరా జరగడం లేదని, వీధిలైట్లు సక్రమంగా లేవని ఆయన అన్నారు. కావున తక్షణమే సంబంధిత అధికారులు ఈ సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే.జీవన్, నాగమణి, చుక్కమ్మ, ఉషారాణి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- బాధిత రైతులను పరామర్శించిన ఎంపీటీసీ, సర్పంచ్



నవతెలంగాణ-ములకలపల్లి

అకాల వర్షం, గాలిదుమారంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పాత గంగారం ఎంపీటీసీ మడకం విజయ, రాచన్నగూడెం సర్పంచ్ కొర్సా గణపతి డిమాండ్ చేశారు. సోమవారం రాచన్నపేట, రాచన్నగూడెం, మోటుగూడెం, కొత్తజిన్నెల గూడెం, పాత జిన్నెల గూడెం గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని పరిశీలించి, బాధిత రైతులను పరామర్శించారు. అలాగేపాత జిన్నెలగూడెంలో గాలిదుమారానికి ఇండ్లు కూలిపోయిన కొంద్రు రమేష్, కిసరి రాము ఇండ్లను పరిశీలించి, వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పంట నష్టంపై సర్వే నిర్వహించి, ఎకరానికి లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించి బాధిత రైతులను ఆదుకోవాలని కోరారు. అలాగే ఇండ్లు కూలిపోయిన వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

మండల కేంద్రాల్లోనూ సెంట్రల్ లైటింగ్

- సీఎం ఆదేశాలమేరకు పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కలెక్టర్



నవతెలంగాణ-దమ్మపేట

అశ్వారావుపేట నియోజక వర్గానికి మంచి రోజులు వచ్చాయి. రాత్రి పూట మండలం కేంద్రంలోనూ వెలుగులు కనిపించనున్నాయి. గత కొన్ని రోజులుగా నియోజకవర్గం అభివృద్ధి పై దృష్టి సారించిన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నిధులు రాబట్టడంలో నిమగ్నం అయ్యారు. ఈ క్రమంలో గత వారం స్వయానా ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులు మీదుగా రూ.15 కోట్లు నిధులను, మరో రూ.23 కోట్లు నిధులను పరిపాలనా అనుమతులతో అందుకున్నారు. అనుకున్నదే తడువుగా పనులు ప్రారంభానికి శంకుస్థాపన కార్యక్రమం త్వరలో ఏర్పాటు చేయనున్నారు. రూ.23 కోట్లతో నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట పట్టణాన్ని మూడు వైపులా సెంట్రల్ లైటింగ్, డివైడర్, పాదచారుల దారి, కింద మురుగు కాలువలు నిర్మించనున్నారు. అలాగే దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రాలకు సెంట్రల్ లైటింగ్‌కు రూ.15 కోట్ల 75లక్షల ప్రతిపాదనలు రూపొందించారు. దమ్మపేటకి రూ.5 కోట్లు, అన్నపురెడ్డిపల్లికి రూ.5 కోట్లు, ములకలపల్లికి రూ.5 కోట్ల 75 లక్షలు చొప్పున వ్యయ ప్రతిపాదనలు నివేదికను సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెంలో ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి కలెక్టర్ అనుదీప్‌కి ఎమ్మెల్యే మెచ్చా అందజేసారు. దీంతో పనులకు కలెక్టర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

ముస్లిం ఉద్యోగస్తులకు గంట వెసులుబాటు పట్ల హర్షం

- భద్రాద్రి జిల్లా మైనారిటీ అధ్యక్షులు యాకూబ్ పాషా



నవతెలంగాణ-పాల్వంచ

పవిత్ర రంజాన్ మాసం పురష్కరించుకొని రాష్ట్రంలో గల ముస్లిం ఉద్యోగులకు పనిదినాల్లో ఒక గంట పాటు వేసులుబాటును కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు యండీ.యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ వెసులుబాటు ఈ నెల 23వ తేదీ నుండి ఏప్రిల్ 23 తేదీ వరకు అమలులో ఉంటుందని, ప్రభుత్వ రంగ, ఔట్‌సోర్సింగ్, బోర్డు ఉద్యోగులు, ఒప్పంద కార్మికులు, ఉపాధ్యాయులు సాయంత్రం 4 గంటలకు వెళ్ళవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని ముస్లిం ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తాగు నీరు కోసం ఆందోళన

- స్తంభించిన రాకపోకలు
- నిరసన కారులకు మద్దతుగా కాంగ్రెస్
- ఎంపీఈఓ సమాధానంతో ముగిసిన నిరసన

నవతెలంగాణ-అశ్వారావుపేట

మండలంలోని బచ్చు వారి గూడెం పంచాయతీ జెట్టి వారి గుంపుకు గత 15 రోజులుగా మిషన్ భగీరథ పథకం తాగు నీరు రావడంలేదని గిరిజన మహిళలు సోమవారం నారాయణపురం-వెలేరుపాడు రోడ్డు పై ధర్నా చేపట్టారు. వీరి ఆందోళనకు కాంగ్రెస్ మద్దతు తెలిపి పార్టీ ముఖ్య నాయకులు నిరసనలో పాల్గొన్నారు. ఈ క్రమంలో 3 గంటలు పాటు రాకపోకలు నిలిచిపోయాయి. ఆదే సమయంలో ఏలూరు మాజీ ఎంపీ మాగంటి బాబు వెలేరుపాడు వెళ్ళి వస్తూ గిరిజనులు పక్షాన అధికారులతో ఫోన్ మాట్లాడారు. అనంతరం కాంగ్రెస్ టీపీసీసీ సభ్యురాలు వగ్గెల పూజ, దంజు నాయక్, మొగుళ్ళపు చెన్నకేశవరావు, వేముల భారతిలు ఆందోళన కారులను ఉద్దేశించి మాట్లాడారు. ఎంపీఈఓ సీతారామరాజు సంఘటనా స్థలానికి చేరుకుని మంచినీటి ప్రత్యామ్నాయం చూస్తామని హామీ ఇవ్వడంతో నిరసన ముగించారు. ఈ కార్యక్రమంలో బండారు మహేష్, దాసరి రవి, పసుపులేటి నరేష్‌లు పాల్గొన్నారు.





కన్న కొడుకులు కూతుళ్ల నిరాదరణకు గురవుతున్న తల్లిదండ్రులెందరో... అలాంటి వారు వృద్ధాశ్రమాల దారులు వెతుక్కుంటున్నారు. వారందరికీ తానే బిడ్డగా మారి అసరా ఇస్తున్నారు... అక్కున చేర్చుకుని ప్రేమా, ఆప్యాయతలను పంచుతున్నారు... ఆ నిలువెత్తు మానవతామూర్తి రాజేశ్వరి. ఆ సేవా మూర్తి పరిచయం నేటి మానవిలో...



అనాథలకు అమ్మగా...

జనగామ పట్టణంలోని గిర్నిగడ్డలో ఉంది రాజేశ్వరి సేవాసదన్. రోడ్డు పక్కన, బస్టాండ్‌లలో, నాలుగు కూడళ్ళ మధ్య దీనంగా, ఆకలి ముఖాలతో కనిపించే వారిని ఆమె కళ్ళు వెంటనే గుర్తుపట్టేస్తాయి. ఆత్మీయ పలకరింపుతో "మీకు ఎవరూ లేరా అమ్మా!" అంటూ... ఎందుకు ఇలా రోడ్డుపై కూర్చున్నావని అడుగుతారు. "ఉన్నారు... కానీ పిడికెడు మెతుకులు పెట్టడం లేదు" అని వారి సమాధానం. అలాంటి వారెం దరినో రాజేశ్వరి తన అక్కున చేర్చుకుంటుంది ఆపద్బాంధవిలా...

వారి బాధలు సహించలేక

సేవాసదన్ ప్రారంభించడానికి ఏదైనా కారణం ఉందా? ఎందుకు స్థాపించాలి అనుకున్నారు? అని అడిగితే తను దగ్గర బంధువులు ఎందరో పిల్లలు సరిగా చూడక, ఆహారం వేళకు అందించక, అవసరాలు గుర్తించకపోవడం వల్ల, నిర్లక్ష్యాన్ని భరించలేని తల్లిదండ్రులను ఆమె చూశారు. వారి బాధలు సహించలేని రాజేశ్వరి "అయ్యో! మరీమానవత్వం మంటగలిసి పోతున్నదే" అని హృదయం ద్రవించి, వృద్ధులకు సేవ చేయాలనే తలంపుతో "రాజేశ్వరి వృద్ధుల శరణాలయం" 2008 డిసెంబరు 8న స్థాపించారు.

మానసిక వికలాంగులకు...

ఎవరూ లేని వారికి ఎలాగూ సేవాసదన్ తలుపులు తెరిచే వుంటాయి. కానీ రాజేశ్వరి మాత్రం సంతాన ఉండీ, అనాధరణకు గురై కష్టపడుతున్న తల్లిదండ్రులను సైతం చేరదీస్తున్నారు. వారికి కడుపు నిండా తిండి పెట్టాలన్నదే ఆమె లక్ష్యంగా సాగుతున్నారు. అందులో మానసికంగా ఎదుగుదల లేని రోగులు కూడా ఉన్నారు. వారు మానసిక వైకల్యంతో ఎంత చికాకు కలిగించినా, బట్టలను చింపు కున్నా, ఇతరులను కొట్టడం లాంటివి చేసినా ఎంతో ఓపిగ్గా కన్నతల్లి వలె కంటికి రెప్పలా చూసుకుంటున్నారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు.

ఫలితం మాత్రం శూన్యం

ఎవరైనా దాతలు ముందుకు వచ్చి స్థలం ఇస్తే ప్రభుత్వ సహాయంతో సొంత ఆశ్రమం ఏర్పాటు చేసుకుంటామంటు న్నారు రాజేశ్వరి. తన బాధకాలను వివరిస్తూ జిల్లా కలెక్టర్, స్థానిక పాలకులకు ఎన్నో దరఖాస్తులు పెట్టుకున్నా ఫలితం మాత్రం శూన్యం. కనీసం పాత బిల్డింగ్ ఇప్పించినా అద్దెకట్టే భారం తప్పేది. కానీ ఏ అధికారి స్పందించలేదని ఆమె వాపోతున్నారు. కనీసం ఈ సేవా సదనంలో సేవలు పొందే వారి బంధువులైనా ఏమైనా సహాయం చేస్తే బాగుండేది. కానీ ఇద్దరు ముగ్గురు తప్ప మిగిలిన వారంతా ఆర్థిక స్తోమత లేనివారే. ఇద్దరు ముగ్గురికి వృద్ధాప్య పెన్షన్‌లు వస్తే వారి మందులు వారి సొంత అవసరాలకు కొంత వరకు ఉపయోగించుకుంటున్నారు.

కంటిపాపలా చూసుకుంటున్నారు

విచిత్రమేమిటంటే పెద్దపెద్ద అధికారులు కూడా వచ్చి సేవాసదన్ చూసి, పండ్లు పంచి పెట్టి పోవడం తప్ప ఎలాంటి ఆర్థిక సాయం చేయడంలేదు. ఆర్థిక సాయం ఎలా పొందాలో తోవ కూడా చూపించడం లేదు. అయినా రాజేశ్వరి మాత్రం వృద్ధులను కంటి పాపలాగా చూసుకుంటు న్నారు. వారికి ప్రథమ చికిత్స చేస్తూ... కాలికి గాయాలైతే వాటిని శుభ్రం చేసి, మందు వేసి కట్లు కూడా స్వయంగా కడుతున్నారు. ఎవరెవరికి ఎలాంటి చికిత్సలు చేయాలో అవి చేస్తూ వారికి ఉపశమనం కలిగిస్తున్నారు.



తమ ఇంటికి పోమంటారు

తమ వారికి సేవలు చేయడమనే భాద్యతలు మర్చిపోతున్న వారెందరో ఉన్న ఈ కాలంలో రాజేశ్వరి మాత్రం తనకు ఎలాంటి సంబంధం లేని వారిని ఎంతో ప్రేమగా చూసుకుంటున్నారు. ఆమెనే కాదు ఆమె భర్త కూడా ఈ సేవలో భాగం పంచుకుం టున్నారు. న్యాయ సంబంధిత అధికారులు ఎప్పుడైనా సేవా సదనం వచ్చి చూసినప్పుడు వారు ఇచ్చే సలహా ఏమిటంటే... కొడుకులు బిడ్డలు ఉన్న వారి మీద కోర్టులో కేసులు వేయమని, అలా కేసులు వేస్తే మెయింటినెన్స్ ఇస్తారని అంటారు. లేదా తమ వారిని ఇంటికి తీసుకుని వెళ్తారని చెప్తారు. కానీ వృద్ధులు మాత్రం తమ ఇంటికి పోమని కచ్చితంగా అంటారు. పాత అవమానాలు, తిండి పెట్టక మలమల మాడిన విషయం జ్ఞాపకం వచ్చి భయపడతారు. ఇంకొంతమంది తల్లి దండ్రులు తమ పిల్లలపై కేసు వేయడానికి అస్సలు ఇష్టపడరు. మరికొంతమంది నువ్వు కోర్టు చుట్టూ తిరిగినా వాళ్ల నుండి ఒక్కపైసా కూడా రాదు.. కేసులు వేయడం అనవసం అంటారు. ఇవన్నీ సదనం సందర్శనలో బయటపడ్డ నగ్నసత్యాలు...

2008 నుండి 22 మందికి తన సొంత ఖర్చులతోనే అన్ని సదుపాయాలను కల్పిస్తు న్నారు. వృద్ధుల సేవా సదనం కోసం ఇల్లు అద్దెకు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రాలేదు. ఇలాంటి మానసిక ఒత్తిళ్లను ఎదుర్కొంటూ, ఆర్థికంగా ఎవరూ చేయూతనివ్వక పోయినా కొంత మంది దాతల సాయంతో సేవా సదనాన్ని నడుపుతూనే ఉన్నారు. ఆశ్రమం ప్రారంభించిన చోట మురుగునీటి పారుదల సరిగా లేదు. వృద్ధులకు సరైన సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో మరో చోటకు మకాం మార్చారు. ఇలా మార్చడం చాలా శ్రమ తోనూ, ఖర్చు తోనూ కూడుకున్న విషయం. మారిన చోట వసతి సరిగా లేక చలికి వృద్ధులు వణుకుతుంటే రాజేశ్వరి భరించలేకపోయారు. అక్కడ నుండి వేరే చోటకు మార్చి అన్నిటినీ సమకూరు స్తున్నారామె.

సొంత ఖర్చులతోనే...

నెలకు నలభై, యాభై వేలు

రాజేశ్వరి కూడా ఇలాంటి చిక్కులు పడడం ఇష్టం లేక వదిలేశారు. ఎంత కష్టమైనా తానే భరిస్తూ వారిని ఇండ్లకు పంపించకూడదనే నిర్ణయం తీసుకున్నారు. ఆశ్రమం పరిసరాలు పరిశీలిస్తే శుభ్రమైన వాతావరణం, చక్కటి గాలి, వెలుతురు, వంట చేసేవారిద్దరు, సెక్యూరిటీ ఇద్దరు, ఇద్దరు పని వాళ్ళు వెరసి నెలకు నలభై యాభై వేలు ఖర్చు వస్తుంది. ఇవి కాకుండా సదనంలో ఉండేవారందరికీ స్నానం సబ్బులు, బట్టలుతికే సబ్బులు, షాంపూలు మొదలైన అదనపు ఖర్చు ఉండనే ఉన్నాయి. అప్పుడప్పుడు సందర్శకులు పెళ్లిరోజులు, పుట్టిన రోజులు, వర్ధంతులకు వచ్చి సేవా సదనంలో భోజనాలు, పండ్లు ఇలా ఎవరికి తోచినవి వారు ఏర్పాటు చేసి ఆ రోజు గడుపుతారు. అలా కొన్ని రోజులు భోజనం ఖర్చు కలిసి వస్తుంది. కొందరు రైస్ మిల్లర్లు బియ్యం పంపించి తమవంతు సహాయం చేస్తున్నారు. కొందరు చద్దర్‌లు, బట్టలు ఇస్తారు. ఇలా చిన్నచిన్న సహాయాలు అందుతున్నాయి. ఇవి అప్పటికప్పుడు తెలియకుండా ఏవో ఖర్చులు వస్తూనే ఉంటాయి.

అన్నీ స్వయంగా చేస్తారు

ఆశ్రమంలో ఉంటున్న మానసిక వికలాం గులను చూసుకోవడం అత్యంత కష్టమైన పని. ఎందుకంటే వారి పనులు వారు చేసుకోలేరు. చెపితే అర్థం చేసుకునే స్థితిలో లేరు. ఇద్దరు వికలాంగులైతే పూర్తిగా రాజేశ్వరి మీదే ఆధారపడి ఉంటారు. వారికి శారీరక పనులన్నీ ఆమె చేయాల్సిందే. ఎవరి నీ దగ్గరకు రానివ్వరు. వచ్చినా కొడతారు, తిడతారు. ఒక ఆమె వయసు 42, మరొక ఆమె వయసు 60 సంవత్సరాలు. రోజూ వీరికి వేసే నైట్ గౌన్లు చింపివేసుకుంటారు. దాంతో వారికి ప్రతి రోజు ఒక్క కొట్ట నైట్ గౌన్ వేయాల్సిందే. రాజేశ్వరి చేస్తున్న సేవ గురించి ఆ నోటా ఈ నోటా విని, తమ ఇరుగుపొరుగు వారు ఎవరైనా నిరాధరణకు గురైతే వారిని తీసుకుని వచ్చి ఈ సేవా సదనంలో చేరుస్తారు. ఇంకొందరు మానసిక రోగులను ఇంటివారే వారిని భరించలేక తీసుకొచ్చి ఈ సేవా సదనంలో చేర్చారు.

ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా...

90, 85 ఏండ్లు ఉన్న వృద్ధులకు డైపర్స్ వేయడం, బట్టలు కట్టడం స్వయంగా రాజేశ్వరే చేస్తున్నారు. అంత పెద్ద వయసు వారికి తీసుకున్న ఆహారం ఒక్కోసారి సరిపడక విరేచనాలు అవుతుంటాయి. వారికి శ్రద్ధగా మందులు వేసి, స్నానాలు చేయించడం, మిగతా అన్ని సేవలు చేయడం తానే స్వయంగా చేసుకుంటున్నారు. ఇలా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తన నిర్ణయం మాత్రం ఆమె మార్చుకోలేదు. అనాధ వృద్ధులు ఎంత మంది వచ్చినా కన్న పిల్లల వలె చూసుకుంటాననే ఆత్మ విశ్వాసం ఆమె మాటల్లో చాలా ప్రస్ఫుటంగా కనపడుతుంది. 100 మందినైనా చూసుకునే శక్తి నాకు ఉందని ఆమె చెప్పడంలోనే ఆమె ఈ సేవా సదనం నడపడం త్రికరణశుద్ధిగా చేస్తున్నదనిపిస్తుంది. ఏ చిన్న కష్టం వచ్చినా చేస్తున్న పనులను మధ్యలోనే వదిలేసేవారున్న ఈ రోజుల్లో ఎంత కష్టమైనా భరిస్తూ ఆమె సదనం నడపం నిజంగా ఆశ్చర్యంగానూ, ఆనందంగానూ అనిపిస్తుంది.

సొంత బిడ్డల వలె...

నేను ఒక పిచ్చి ప్రశ్న వేశాను... మనసులో ఒకింత అనుమానంతోనే... ఇంత మంది వృద్ధులకు వారికి కావలసిన మంచాలు పడకలు ఎలా అమర్చారని? (నా అనుమానం వృద్ధు లను కింద చాపలు వేసి పడుకో పెడుతున్నది కావచ్చుని) రాజే శ్వరి దానికి ఎంతో హుందాగా జవాబిచ్చారు. ఆమె మాత్రం తన సొంత బిడ్డల కోసం ఎలాగైతే తపిస్తారో అలా వారికి కావల్సిన సౌకర్యాలు కల్పిస్తున్నారు. కరోనా సమయంలో లాక్‌డౌన్ ప్రకటించిన తర్వాత హాస్టల్స్ మూసి వేస్తున్నారని తెలిసి వారి దగ్గర సగం ధరకు 30 మంచాలు కొని ఆశ్రమంలో ఏర్పాటు చేశారు. అంతే కాదు ఒక డాక్టరు 8 మంచాలు దానం చేశారు. అవసరమైనప్పుడు సాయం చేస్తానని కూడా మాట ఇచ్చి ఆ ప్రకారం నడుచు కుంటున్నారు కూడా. మనం చేసే పని మంచిదైనప్పుడు మంచి హృదయాలు ఇలాగే స్పందిస్తాయి.

తనకున్న దానిలోనే ఆశ్రమంలో వారి కనీస అవసరాలు తీరుస్తున్నారు. సాటి మానవు లకు సేవ చేయాలనే సంకల్పముంటే చాలు లక్షాధి కారులో... కోటీశ్వరులో కానక్కరలేదని నిరూపించారు రాజే శ్వరి. ఇప్పుడు ఎందరికో ప్రేరణ ఈమె. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ప్రతికూల పరిస్థితులను తనకు అనుకూలంగా మలు చుకుంటూ, తాను అనుకున్న లక్ష్యసాధనలో నిరంతరం శ్రమిస్తున్నారు. మానవత్వం చాటుకుంటున్న మహిళా రత్నం రాజేశ్వరి. ఈమె సేవలను గుర్తించి జనగామలో పురస్కారాలందించారు. ఇంకా మంచితనం మానవత్వం సమసి పోలేదని నిరూపించి 40 మందికి కూతురుగా ఉన్న రాజేశ్వరి ప్రతి ఒక్కరూ అభినందించాల్సిందే. అయితే ఆమె దాతల కోసం ఎదురు చూస్తున్నారు. ఎవరైనా సాయం చేస్తే వారికి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తానంటున్నారు. సాయం చేయాలను కున్నవారు 7329997866 నెంబర్‌కు సంప్రదించగలరు.

దాతలు సాయం చేస్తే...

సొంత డబ్బుతోనే మందులు

లాక్ డౌన్ సమయంలో మందులు ఉచితంగా దొరికాయి కానీ తర్వాత కాస్త కష్టమైంది. సేవాసదన్‌లో ఉన్న వారికి రక్తపోటు, చక్కెర వ్యాధి, మలబద్ధకం, నీరసం, రక్తలేమి, కడుపు నొప్పి మొదలైనవాటికి మందుల అవసరం. అవి లేకపోవడంతో బాధపడ్డారు. వాటిని సమకూర్చడం కోసం చాలా కష్టపడ్డారామె. పెన్షన్ రానివారికి తన డబ్బులతోనే మందులు కొంటున్నారు. ప్రతి నెల 5వ తేదీన సబ్బులు, షాంపూలు, సర్ఫ్ మొదలైనవి సరఫరా చేస్తున్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి టూత్ బ్రష్‌లు, పేస్టు, తలకు కొబ్బరినూనె ఇస్తున్నారు.

– రంగరాజు పద్మజ

పాలకపక్షమా... ప్రతిపక్షమా!

(మొదటిపేజి తరువాయి)



చోటు చేసుకుంటున్న ఘటనలపై రాజకీయ విశ్లేషకులు, నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదానీ విషయంలో మోడీ సర్కారుపై వస్తున్న ఆరోపణలు, దేశం ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై కేంద్రం వద్ద సరైన సమాధానాలు లేవనీ.. అందుకే ఇలాంటి కుయుక్తులకు మోడీ సర్కారు దిగుతున్నదని అభిప్రాయపడుతున్నారు.

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారత్‌లోని పార్లమెంటులో ఇలాంటి అంతరాయాలు చాలా అరుదు. సాధారణంగా ప్రతిపక్షాల డిమాండ్‌లతో సభలకు అంతరాయం కలగటం సర్వసాధారణం. కానీ, పాలకపక్షమే సభను ముందుకు సాగనీయకపోవడం శోచనీయమనీ, ఇలా చేస్తే ప్రజాస్వామ్యానికి అర్థమేమున్నదని వారు ప్రశ్నిస్తున్నారు.

భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నదనీ, పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుల మైకులను కట్ చేశారని యూకేలో చేసిన ఆరోపణలపై రాహుల్ క్షమాపణలు చెప్పాలని అధికార పార్టీ డిమాండ్ చేస్తున్నది. అంతటితో ఆగకుండా రాహుల్‌ను సభ నుంచి సస్పెండ్ చేయాలని బీజేపీ ఎంపీలు కోరడం గమనార్హం. అయితే, విదేశీ గడ్డపై భారత్‌కు సంబంధించిన వ్యవహారాల గురించి మోడీ కూడా అనేక సందర్భాలలో ప్రస్తావించిన ఘటనలు ఉన్నాయనీ, ఈ విషయాన్ని బీజేపీ నాయకుల మరిచిపోకూడదని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. ఆత్మరక్షణ కోసం పార్లమెంటులో ఇలాంటి స్వల్పకాలిక రాజకీయ వ్యూహాన్ని అమలు చేస్తూ బీజేపీ ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తున్నదని ఆరోపిస్తున్నారు. పార్లమెంటును ఎలాంటి ఆటంకం కలిగించకుండా నడపాల్సిన బాధ్యత కేంద్రంపై ఉన్నదనీ, అయితే సభ నడవకపోవడంపై ప్రభుత్వం ఏ మాత్రమూ ఆందోళన చెందినట్టుగా కనిపించడం లేదని చెప్తున్నారు.

పార్లమెంటులో సమస్యలు చర్చకు రాకపోవడం ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పును కలిగిస్తుందనీ, ఈ విధానం వ్యక్తిత్వ, బ్రాండ్ రాజకీయాల పెరుగుదలను ప్రేరేపిస్తున్నదని విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా నిరక్షరాస్యులైన ఓటర్లు భావోద్వేగ అంశాలకు ఆకర్షితులవుతూ ఓటు వేస్తున్నారన్నారు. హిందూత్వ, పాక్ చైనా దేశాలను శత్రువులుగా చిత్రీకరిస్తూ భావోద్వేగాలను రెచ్చగొట్టడం ద్వారా ఇలాంటి ఓటర్లను బీజేపీ తన వైపు తిప్పుకుంటున్నదనీ, ఇలాంటి విధానం దీర్ఘ కాలంలో దేశానికి అనేక నష్టాలను తెచ్చిపెడుతుందని ఆందోళన చెందుతున్నారు. కాబట్టి, దేశం ఎదుర్కొంటున్న అసలైన సమస్యలు పార్లమెంటులో చర్చకు రావాలనీ, ప్రతిపక్షాలకు తగిన విలువ దక్కినపుడే అది సాధ్యమవుతుందని రాజకీయ విశ్లేషకులు, నిపుణులు సూచిస్తున్నారు.

మోడీ షేమ్ షేమ్.. 'వుయ్ వాంట్ జేపీసీ'

(మొదటిపేజి తరువాయి)

బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమైన నిమిషాల్లో సభలు మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడ్డాయి. లోక్‌సభలో ' మోడీ షేమ్ షేమ్, 'వుయ్ వాంట్ జేపీసీ' అంటూ ప్రతిపక్ష ఎంపీలు నినాదాలు హోరెత్తించారు. తిరిగి సమావేశమైన ఉభయ సభల్లో పరిస్థితి ఏమాత్రం మార్పు రాలేదు. దీంతో సభలు ప్రారంభమైన నిమిషాల వ్యవధిలో రోజంతా వాయిదా పడింది. కాగా, నేడు (మంగళవారం) పార్లమెంటులో రాహుల్ గాంధీ మాట్లాడేందుకు సమయం కోరినట్టు రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. "అనుమతి మంజూరు అయితే, రాహుల్ గాంధీ మంగళవారం పార్లమెంటులో మాట్లాడతారు" అని ఖర్గే తెలిపారు. అంతకుముందు ప్రతిపక్ష నేతలు సమావేశమై.., పార్లమెంట్‌లో వ్యవహరించాల్సిన వ్యూహంపై చర్చించారు.

సిట్‌కు ఆధారాలు ఇవ్వ.. సీబీఐకి ఇస్తా

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

'టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నపత్రాల లీకేజీపై ముందుగా సీఎం కేసీఆర్, ఆయన తనయుడు మంత్రి కేటీఆర్‌ను సిట్ అధికారులు విచారించాలి.. ఏపీకి చెందిన ప్రవీణ్‌కు ఇక్కడ ఉద్యోగం రావడానికి కారకులు ఎవరు? సిట్ అధికారుల నుంచి నాకు ఎలాంటి నోటీసులూ రాలేదు.. వచ్చినా భయపడేది లేదు.. నా దగ్గర ఉన్న ఆధారాలను సిట్ దర్యాప్తు సంస్థకు ఇచ్చేది లేదు.. సీబీఐకి అందజేస్తా" అని టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి అన్నారు.

జోడో పాదయాత్రలో భాగంగా సోమవారం కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం దుర్కీలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రశ్నపత్రాల లీకేజ్‌లో ఇద్దరి ప్రమేయం మాత్రమే ఉందని.. వ్యవస్థ పటిష్టంగా ఉందంటూ ఇటీవల మంత్రి కేటీఆర్ వెల్లడించడం సిగ్గుచేటు అన్నారు. కేసీఆర్, కేటీఆర్ కనుసన్నుల్లోనే ప్రశ్నపత్రాల లీకేజీ జరిగిందని ఆరోపించారు. సిట్ అధికారులు ముందుగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు నోటీసులు పంపాలని డిమాండ్ చేశారు. చంచల్‌గూడ జైల్లో ఉన్న తొమ్మిది మంది నిందితులను అధికార పార్టీకి చెందిన కొంతమంది నేతలు, అధికారులు కలిసిన మాట వాస్తవం కాదా? దమ్ముంటే 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు చంచల్‌గూడ జైలుకు పోయిన వారి సీసీ ఫుటేజ్‌లు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రశ్న పత్రాల లీకేజీలో నిందితులైన రాజశేఖర్‌పై థర్డ్ డిగ్రీ పోలీసులు ఉపయోగిస్తున్నారని ఆయన భార్య హైకోర్టును ఆశ్రయించినట్టు తెలిపారు. 2016లో జరిగిన గ్రూప్ 1 పరీక్షకు సంబంధించి ఒకే సెంటర్లో 26 మందికి ఎక్కువ మొత్తంలో మార్కులు రావడం వెనుక ఎవరి హస్తం ఉందని ప్రశ్నించారు. దానిపైనా సమగ్రంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. 30 లక్షల మంది నిరుద్యోగ యువతి యువకుల జీవితాలతో చెలగాటమాడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

'ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రవీణ్‌కు టీఎస్‌పీఎస్‌సీలో ఉద్యోగం ఇవ్వడానికి కారకులు ఎవరు? కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య స్టోర్ రూమ్‌లో ఉండాల్సిన ప్రశ్న పత్రాలు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్ తీసుకెళ్లే వరకు చైర్మెన్ జనార్దన్ రెడ్డికి తెలియదా..? చైర్మెన్‌తోపాటు శంకర్, లక్ష్మి మరికొందరి హస్తం ఉంది. పీఏ తిరుపతి ద్వారా రాజశేఖర్‌ను ఉద్యోగంలోనికి తీసుకోవడానికి 7 జోన్లుగా విభజించారు. నిరుద్యోగ యువతీయువ కుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలి' అని డిమాండ్ చేశారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

(మొదటిపేజి తరువాయి)

కోళ్లు చనిపోయాయని చెప్పారు. తక్షణమే నష్టాల గణాంకాల పూర్తి వివరాలను సేకరించి, రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. 'రాష్ట్రంలో 2018 నుంచి నేటి వరకు రూ.1,500 కోట్ల పంటల నష్టం వాటిల్లింది. 2020 నుంచి 2023 వరకు రు.1,787 కోట్లు 15వ ఫైనాన్స్ కమిషన్‌లో ప్రకటించినా నేటికీ నష్టపరిహారం అందింది నామమాత్రమే. 2022 వానాకాలంలో అధిక వర్షాల వల్ల 11 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఆరుగురు మరణించారు. ఈ ఏడాదిలోనే రు.3,500 కోట్ల మేర నష్టం వాటిల్లింది. దానికి తోడు ప్రస్తుత వానలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

జరిగిన నష్టంపై వెంటనే కేంద్రానికి లేఖ రాసి పరిశీలనకు ప్రత్యేక టీమ్‌ను పంపించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం కోరాలి. నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రు.20 వేల చొప్పున పరిహారం చెల్లించాలి. ఇళ్లు దెబ్బతిన్న వారికి, జీవాలు, ఇతరత్రా నష్టం జరిగిన వారికి ఆర్థిక సహాయం అందించాలి. ప్రాణాలు కోల్పోయినవారికి ఎక్స్‌గ్రేషియో చెల్లించి వారి కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలి. ప్రకృతి వైపరీత్యాల కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.3 వేల కోట్లు కేటాయించాలని' ఈ సందర్భంగా తమ్మినేని డిమాండ్ చేశారు.

బీజేపీవి బరితెగింపు దాడులు

(మొదటిపేజి తరువాయి)

చేశారు. 'అన్నం తినో, అటుకులు తినో.. ఉపాసం ఉండో 14 ఏండ్లు పేగులు తెగేదాకా కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. అధికారం లేకున్నా ఉద్యమ కాలంలో జెండా భుజాన వేసుకుని.. లాఠీలకు, జైళ్లకు వెరవకుండా రేయింబవళ్లు శ్రమించి పార్టీని కాపాడుకున్న ఘనత కీర్తి గులాబీ సైనికులకే దక్కుతుంది. ప్రజల ఆశీర్వాదం, నిబద్ధత కలిగిన లక్షలాది కార్యకర్తల అసమాన కృషితో అపురూప విజయాలు సాధించి రెండుసార్లు రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికార పగ్గాలు చేపట్టింది. ఉద్యమ వీరులుగా ఆనాడు.. నవ తెలంగాణ నిర్మాణయోధులుగా ఈనాడు పట్టుదల.. అంకితభావంతో పనిచేస్తూ అపూర్వ విజయాలు సాధించిపెట్టింది మీరే..! మీరిచ్చిన బలంతోనే 60 లక్షల సభ్యత్వంతో అజేయమైన శక్తిగా పార్టీ ఎదిగింది. పంచాయతీ నుంచి పార్లమెంట్ దాకా ఎవ్వరికీ సాధ్యంకాని.. ఏకపక్ష విజయాలను సాధిస్తూ బీఆర్ఎస్ రికార్డులను తిరగరాసింది' అని కేసీఆర్ తన సందేశంలో పేర్కొన్నారు.

'21 ఏండ్ల ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, ఆటుపోట్లను తట్టుకొని మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతూ గమ్యాలను ముద్దాడిన గట్టిసిపాయి మన పార్టీ. కష్టసుఖాలల్లో కలిసినడుస్తూ, ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్ తరహాలో పల్లెల్లో, గల్లీల్లో గులాబీ పతాకాన్ని రెపరెపలాడించి నాకు కొండంత అండగా నిలిచిన మీ రుణాన్ని ఎన్నడూ తీర్చుకోలేను. ఇతరులకు పాలిటిక్స్ అంటే గేమ్.. బీఆర్ఎస్‌కు మాత్రం టాస్క్. రాజకీయాన్ని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే పవిత్ర కర్తవ్యంగా భావించి కొత్తపంథాలో నడుస్తూ కోటి ఆశలతో ఏర్పడ్డ తెలంగాణను కోటి కాంతులు విరజిమ్మే నేలగా తీర్చిదిద్దుకున్నం. కష్టాలు, కన్నీళ్లు, కరువులతో అల్లాడిన తెలంగాణ... ఈరోజు పచ్చని పంటలతో, చిరునవ్వులతో కళకళలాడుతున్నది. ఆగమైపోయిన తెలంగాణ నేడు కుదుటపడ్డది. కడుపునిండా తిని, కంటినిండా నిద్రపోతున్నది. ఒక్కో పథకం ఒక్కో ఆణిముత్యమై దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. కలలో కూడా ఊహించని కార్యాలను చేపట్టి.. అసాధ్యం అనుకున్న పనులను సుసాధ్యం చేసి చూపించి, తెలంగాణను దేశానికి నమూనాగా నిలబెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వం. అడిగినవి, అడగనవీ.. చెప్పినవీ, చెప్పనవి ఎన్నో పనులు చేస్తూ అందరి బంధువుగా నిలిచాం. ఏ వర్గాన్నీ చిన్నబుచ్చలేదు. ఏ ఒక్కరినీ విస్మరించలేదు. మనకు కులం లేదు. మతం లేదు. తెలంగాణ సమాజానికి పొత్తుల సద్దిమూట బీఆర్ఎస్. సంపదను పెంచుతూ ప్రజలకు పంచుతూ భారతదేశాన్ని సాకే ఐదారు రాష్ట్రాల్లో ఒకటిగా అవతరించి ఉజ్వలంగా వెలుగొందు తున్నది తెలంగాణ.

మనం ఇట్లావుంటే దేశం కథ ఇంకో లెక్కన ఉంది. 75 ఏండ్ల స్వతంత్రం తర్వాత కూడా కోట్లాది మందికి తాగడానికి నీళ్లులేవు. తినడానికి తిండిలేదు. నదుల నిండా నీళ్లున్నా.. పొలాలకు సాగునీరు రాలేదు. కరెంట్ కష్టాలు తీరలేదు. అందుకే దేశానికి కొత్త ఎజెండాను నిర్దేశించి, జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసేందుకు భారత రాష్ట్ర సమితిగా మరో ప్రస్థానాన్ని మొదలుపెట్టినం. ఏదైనా పని మొదలు పెడితే.. కడదాకా కాడిదించే అలవాటేలేని ఉక్కు సంకల్పం మనది. 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' నినాదం ఎత్తుకుని, దేశం కోసం బయల్దేరినం. ప్రజలే కేంద్ర బిందువుగా.. వారి సమస్యలే ఇతివృత్తంగా పనిచేస్తున్న బీఆర్ఎస్‌ను తెలంగాణ సమాజం ఎన్నడూ వదులుకోదు. చిల్లర మల్లర రాజకీయ శక్తులను ఎప్పుడూ ఆదరించదు. తెలంగాణతో బీఆర్ఎస్ పార్టీది పేగుబంధం. పురిటిగడ్డపైన గులాబీ పార్టీ మరోసారి బ్రహ్మాండమైన విజయం సాధించడం తథ్యం. ఇది ఎన్నికల సంవత్సరం. భారత రాష్ట్ర సమితిని మరింత బలోపేతం చేసే బాధ్యత కార్యకర్తల భుజ స్కంధాలపైనే వుంది. ధర్మమే జయిస్తుంది' అని కేసీఆర్ పేర్కొన్నారు.

ఎర్ర బంగారం రికార్డ్ బ్రేక్

(మొదటిపేజి తరువాయి)

సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంలో ఖమ్మం మిర్చి మార్కెట్‌లో రికార్డు స్థాయిలో మిర్చికి ధర పలికిందని తెలిపారు. కొన్ని క్వింటాలే కాదు.. రైతులు పండించిన ప్రతి బస్తాలను కొనుగోలు చేస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయం లాభసాటిగా మారిందని, మనం పండించే మిర్చికి అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉందని చెప్పారు. చైనా మిర్చి కంపెనీలు ఖమ్మం మార్కెట్‌లో మిర్చిని కొనుగోలు చేస్తోందని, దాంతో చైనాకి క్వాలిటీ మిర్చి ఎగుమతి చేస్తున్నామన్నారు. మిర్చి ఘటు కంటే రైతుల మీద ప్రేమ ఎక్కువ అని, అందుకే రైతుల ప్రయోజనాలు ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షి మల్లేశం, వైస్ చైర్మెన్ షేక్. అఫ్జల్, మార్కెట్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీల్డ్ కవర్లు వద్దు

(మొదటిపేజి తరువాయి)

న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం తరఫున న్యాయవాదులు సమర్పించిన సీల్డ్ కవర్ నోట్‌ను కోర్టు తిరస్కరించింది. ఈ సంప్రదాయానికి ముగింపు పలకాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించింది.

"సుప్రీంకోర్టులో ఈ సీల్డు కవర్ సంప్రదాయానికి ముగింపు పలకాలి. ఇది ప్రాథమిక న్యాయ ప్రక్రియకు విరుద్ధం" అని ఓఆర్‌ఓపీ కేసును విచారిస్తున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని న్యాయమూర్తులు జస్టిస్ పి.ఎస్ నరసింహ, జె.బి పార్థివాలలతో కూడిన ధర్మాసనం తెలిపింది. "సీల్డు కవర్లకు నేను వ్యక్తిగతంగా వ్యతిరేకం. న్యాయస్థానంలో పారదర్శకత ఉండాలి. ఇది ఉత్తర్వుల అమలుకు సంబంధించినది. ఇందులో రహస్యమేముంది. నేను ఈ సీల్డు కవర్ సంప్రదాయానికి ముగింపు పలుకుదామనుకుంటున్నాను. దీనిని సుప్రీంకోర్టు అనుసరిస్తే హైకోర్టులూ అదే బాటలో పయనిస్తాయి" అని చంద్రచూడ్ అటార్నీ జనరల్‌తో అన్నారు. ఎవరి జీవితానికైనా ప్రమాదం కలుగుతుందంటే, విశ్వసనీయ సమాచార మూలాల గురించి చెప్పేప్పుడు ఈ పద్ధతిని అనుసరించవచ్చని సూచించారు.

బకాయిల చెల్లింపు విషయంలో ప్రభుత్వ ఇబ్బందిని కోర్టు గమనిస్తున్నదని ఓఆర్‌ఓపీ కేసులో న్యాయస్థానం వ్యాఖ్యానించింది. వీటి చెల్లింపు ప్రణాళికను వివరించాలని కోరారు. "బడ్జెట్ ప్రణాళిక ప్రకారం ఇంత మొత్తాన్ని ఒకేసారి చెల్లించడం సాధ్యం కాదు. వనరులు పరిమితంగా ఉన్నాయి. ఖర్చును నియంత్రించాల్సి ఉన్నది" అంటూ అటార్నీ జనరల్ కోర్టుకు వివరించారు. ఓఆర్‌ఓపీ బకాయిలపై కేంద్రం తీసుకున్న ఏకపక్ష నిర్ణయంపై సుప్రీంకోర్టు ఈనెల 13న ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విదితమే. బకాయిలను నాలుగు వాయిదాల్లో చెల్లిస్తామంటూ రక్షణ మంత్రిత్వ శాఖ జనవరిలో ఇచ్చిన సమాచారాన్ని తక్షణం వెనక్కు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది.

ఎస్‌హెచ్‌జీల ఖాతాల్లోకి రూ.217 కోట్లు

- మంత్రి హరీశ్‌రావు ఆదేశాలతో

రెండు లక్షల సంఘాలకు లబ్ధి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని రెండు లక్షల మహిళా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లోకి రూ.217 కోట్లు జమయ్యాయి. డిసెంబర్ 23న స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ(ఎస్‌ఎల్‌బీసీ) 35వ సమీక్ష సమావేశం సందర్భంగా ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారమే ఎస్‌హెచ్‌జీల రుణాలకు వడ్డీ రేటు అమలు చేయాలని మంత్రి హరీశ్‌రావు ఆదేశించిన విషయం తెలిసిందే. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి, అధికంగా వసూలు చేసిన సొమ్మును వడ్డీతో సహా చెల్లించాలని స్పష్టం చేశారు. మహిళా సంఘాల రుణాలపై ఎంత వడ్డీ వసూలు చేయాలో 2022 జూలై 20న ఆర్బీఐ స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. రూ.3లక్షల వరకు రుణంపై గరిష్ఠంగా 7శాతం, రూ.3 నుంచి 5 లక్షల వరకు రుణంపై 10 శాతం వసూలు చేయాలనీ, ఒక సంవత్సరం ఎంసీఎల్‌ఆర్ ఏది తక్కువైతే దానిని వసూలు చేయాలని సూచించింది.

హిందూ మతానికి బీజేపీకి సంబంధం లేదు



(మొదటిపేజీ తరువాయి)

ఎత్తిచూపి అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడీ, విదేశీబ్యాంకుల్లోని రూ.80 లక్షల కోట్ల నల్లధనాన్ని తెచ్చి, ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని లెక్కలు చెప్పారని గుర్తుచేశారు. ప్రధాని కాగానే కనీసం నల్లధనం దొంగల పేర్లు కూడా బయటపెట్టలేదనీ, వారితో కుమ్మక్కై దేశాన్ని మరింత దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. రూ.17 లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసిన గౌతం అదానీపై సీబీఐ, ఈడీ, ఐటీ దాడులు ఎందుకు చేయట్లేదనీ, కేసులు ఎందుకు నమోదు చేయట్లేదని ప్రశ్నించారు. హిండెన్‌బర్గ్ నివేదికపై సమాధానం చెప్పాలని పార్లమెంటులో ప్రతిపక్షాలు నిలదీస్తుంటే, ప్రధాని మోడీ ఎందుకు ముఖం చాటేస్తున్నారని అన్నారు. ప్రధాని మోడీ అసమర్థత, అవినీతి, ప్రజావ్యతిరేక చర్యల్ని ప్రశ్నించే ప్రతిపక్షాలను టార్గెట్ చేసి, రాజ్యాంగ వ్యవస్థల్ని ఉసిగొల్పి, భయభ్రాంతులకు గురిచేసి, బీజేపీలోకి వెళ్లేలా దుర్మార్గపు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ కవిత, మంత్రి మల్లారెడ్డి తదితరులపై ఈడీ, ఐటీ దాడులు చేయించి, బెదిరించాలని చూస్తున్నారని చెప్పారు. వారు దోషులైతే శిక్షలు పడాల్సిందేననీ, అదే సందర్భంలో గతంలో ఈడీ, ఐటీ, సీబీఐ దాడుల్లో దొరికి బీజేపీలో చేరిన నేరస్తుల సంగతి ఏంటని నిలదీశారు. దేశంలోని లౌకిక ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారనీ, ఈ దేశంలో ముస్లింలు, క్రిష్టియన్లు ఉండరాదనీ, ఉంటే...వారు ద్వితీయశ్రేణి పౌరులుగానే ఉండాలని బీజేపీ నాయకులు బాహాటంగానే ప్రకటనలు చేస్తున్నారన్నారు. మోడీని, బీజేపీ ప్రభుత్వ విధానాలను విమర్శిస్తే దేశద్రోహం కేసులు పెడుతున్నారంటూ వరవరరావు, ప్రొఫెసర్ సాయిబాబా పేర్లను ఉదహరించారు. మతోన్మాదంపై ప్రశ్నించినందుకు ఢిల్లీ జేఎన్‌యూ విద్యార్థులపై బ్రిటీష్‌కాలంనాటి రాజద్రోహం కేసులు పెట్టారని విమర్శించారు. 8 రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలగొట్టిన ఘనత బీజేపీదేనని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ నడుపుతున్న రాజకీయపార్టీ బీజేపీ సిద్ధాంతపరంగా అత్యంత ప్రమాదరకమైందని హెచ్చరించారు. అంబేద్కర్‌కు దండేసి, దండం పెడతారనీ, అదే సమయంలో ఆయన రాసిన రాజ్యాంగం భారతదేశానికి పనికిరాదనీ, అదో చెత్త అని వ్యాఖ్యానిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వరంగ సంస్థల్ని ప్రయివేటీకరిస్తే రిజర్వేషన్లు ఉండవనీ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విమానాశ్రయాలు, పోర్టులు, బ్యాంకులు, గనులు, ఖనిజాలు, విద్యుత్ సహా అన్నింటినీ ప్రయివేటీకరిస్తున్నదని అన్నారు. దీనివల్ల యువతరం ప్రభుత్వరంగంలో లక్షల ఉద్యోగాలు కోల్పోతుందని స్పష్టం చేశారు. మహిళల పట్ల కూడా బీజేపీది వికృత వాదమేననీ, వారిని వంటింటి కుందేళ్లుగా ఉంచేందుకే ప్రయత్నిస్తారని చెప్పారు.

బీజేపీని ఎదుర్కొవడం కోసమే బీఆర్‌ఎస్‌తో...

మతోన్మాద బీజేపీ ప్రమాదాన్ని ఎదుర్కోవడం కోసమే రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌తో కలిసి నడుస్తున్నామని తమ్మినేని అన్నారు. మునుగోడులో కమ్యూనిస్టుల ఐక్యత వల్లే బీజేపీని ఓడించగలిగామనీ, ఈ విషయాన్ని బీఆర్‌ఎస్ అధినాయకత్వం కూడా గుర్తించిందన్నారు. భవిష్యత్‌లో కూడా రాజకీయంగా కలిసినడుస్తామని సీఎం కేసీఆర్ చెప్పారనీ, అలాగని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడంలో తామెక్కడా వెనక్కి తగ్గబోమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలపై కచ్చితంగా పోరాడతామనీ, అదే సమయంలో బీజేపీని రాష్ట్రంలోకి రాకుండా నిలువరించేందుకు బీఆర్‌ఎస్‌తో కలిసి నడుస్తామని స్పష్టం చేశారు. భద్రాచలంలో మళ్ళీ సీపీఎం జెండా ఎగురేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే సీపీఎం, సీపీఐ మధ్య వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే స్థానాలపై పూర్తి స్పష్టత ఉన్నదనీ, ఎక్కడా రెండు పార్టీలు నేరుగా పోటీపడబోవని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో కమ్యూనిస్టుల సత్తా చూపుతామన్నారు. పోడుభూముల సర్వే సక్రమంగా జరగట్లేదనీ, పలుచోట్ల అటవీశాఖ అధికారులు అనేక కొర్రీలు పెడుతున్నారని అన్నారు. గిరిజనేతరులకు కూడా పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇండ్లులేని పేదలకు కేంద్రప్రభుత్వం రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు ఇచ్చి, ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. అవకాశవాదరాజకీయ నాయకులు బీజేపీలోకి మాత్రం వెళ్లొద్దనీ, అలా వెళ్తే వారు ఇక్కడ ప్రజలకు ద్రోహంచేసినవారు అవుతారని హెచ్చరించారు. భద్రాచలంలో శ్రీరాముడిని రక్షించుకోవడం కోసం పోరాటం చేస్తున్నది కమ్యూనిస్టులేననీ, గుడి అభివృద్ధికి ఇస్తామన్న రూ.100 కోట్లు ఏమయ్యాయని తామే అడుగుతున్నామని చెప్పారు.

గిరిజనులకు అన్యాయం చేస్తున్న మోడీ-మిడియం బాబూరావు



పోడుభూముల పంపిణీపై కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం 2021లో సుప్రీంకోర్టు నుంచి స్టే తెచ్చిందని సీపీఎం సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ మిడియం బాబూరావు అన్నారు. దానికి కొనసాగింపుగా కేంద్రం గిరిజన చట్టానికి సవరణలు చేసిందనీ, దానివల్ల గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. ప్రజలకు మోడీ సర్కార్‌పై పోరాటం చేయడం తప్ప మరో మార్గం లేదన్నారు. ఆదివాసీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని సందర్శించారనీ, అదే సమయంలో షెడ్యూల్ ఐదులో ఉన్న ఈ ప్రాంత ప్రజల సమస్యలపై సమీక్ష చేసి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. గిరిజనుల మధ్య మత చిచ్చు పెట్టేలా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని విమర్శించారు.

కార్పొరేట్లకు అటవీభూములు –పోతినేని సుదర్శన్‌రావు



అటవీహక్కుల చట్టం స్థానంలో అటవీ పరిరక్షణ చట్టం తెచ్చి బీజేపీ కార్పొరేట్లకు అటవీ భూముల్ని కట్టబెడుతున్నదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, జనచైతన్యయాత్ర ఇంచార్జి పోతినేని సుదర్శనరావు అన్నారు. దీనిలోభాగంగానే ఐటీసీకి రెండువేల ఎకరాలు కట్టబెట్టారని తెలిపారు. మోడీ బినామీగా అదానీ అహ్మదాబాద్ నుంచి అమరావతి వరకు విస్తరించారని విమర్శించారు.

అంతకుముందు చర్ల నుంచి దుమ్ముగూడెంకు వచ్చిన జనచైతన్యయాత్రకు పర్ణశాల వద్ద ఘన స్వాగతం పలికారు. ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీగా యువకులు యాత్రను అనుసరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామారాజు జిల్లా ఎటపాక మండలంకు చెందిన ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలని కోరుతూ అక్కడి నాయకులు తమ్మినేని వీరభద్రంకు వినతిపత్రం సమర్పించారు. అంతకుముందు చర్ల వద్ద అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్‌తో పాటు జనచైతన్య యాత్ర నాయకులు పరిశీలించారు. పంటపొలాల్లోకి వెళ్లి రైతులతో మాట్లాడారు. భద్రాచలంలో సభాస్థలి వద్ద మాజీ ఎమ్మెల్యేలు కుంజాబొజ్జి, సున్నం రాజయ్య స్మారక స్థూపాలకు నివాళులు అర్పించారు. కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, భద్రాద్రి కొత్తగూడెం కార్యదర్శి అన్నవరపు కనకయ్య, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కారం పుల్లయ్య, కే బ్రహ్మాచారి, మాజీ డీసీసీబీ చైర్మెన్ యలమంచి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. సీపీఐ భద్రాచలం పట్టణ కమిటీ కార్యదర్శి సునీల్ తదితరులు యాత్రకు సంఘీభావం తెలిపారు.

2019 నుంచి ఆరుగురు పేసర్లు టీమ్ ఇండియాపై వైట్‌బాల్ క్రికెట్‌లో ఐదు వికెట్లు పడగొట్టారు. 2020 నుంచి ప్రతి ఏడాది భారత్ వైట్‌బాల్ ఫార్మాట్‌లో 10 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. ఆధునిక క్రికెట్‌లో అగ్ర జట్టుగా కొనసాగుతున్న టీమ్ ఇండియా ఎందుకు ఏకపక్షంగా మ్యాచ్‌ను కోల్పోతుంది? లెఫ్ట్ ఆర్మ్ సీమర్లను ఎదుర్కోవటంలో తరచుగా ఎందుకు వైఫల్యం చెందుతుంది? 2023 వన్డే వరల్డ్‌కప్ ముంగిట భారత జట్టును ఇది ఆందోళనకు గురి చేస్తుంది!.

ఆటలు

ఈ బలహీనత దాటేదెలా?

- లెఫ్ట్ ఆర్మ్ సీమర్‌కు బ్యాటర్లు విలవిల
- ఆందోళన కలిగిస్తోన్న వైఫల్యం



నవతెలంగాణ క్రీడావిభాగం

విశాఖ తీరంలో భారత్, ఆస్ట్రేలియా రెండో వన్డే పోరు. ఆదివారం కుండపోత వర్షంతో ఆరంభం కావటంతో 100 ఓవర్ల మ్యాచ్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి. రోజంతా వర్ష సూచనలు ఉండటంతో కుదించిన ఓవర్ల మ్యాచ్‌పై అంచనాలు నెలకొన్నాయి. వరుణుడు అడ్డుతగిలినా.. కనీసం టీ20 మ్యాచ్ తరహా పోరాటమైనా చూడవచ్చని అభిమానులు రాష్ట్ర నలుమూలల నుంచి స్టేడియానికి తరలివచ్చారు. టాస్ అనంతరం వరుణుడు రాలేదు. అయినా, మ్యాచ్ 100 ఓవర్ల పాటు సాగలేదు. కనీసం 40 ఓవర్ల ఆటనైనా అభిమానులు చూడలేకపోయారు. మిచెల్ స్టార్క్, సీన్ అబాట్ విజృంభణతో భారత ఇన్నింగ్స్ 26 ఓవర్లకే ముగియగా.. మిచెల్ మార్ష్, ట్రావిశ్ హెడ్ దంచికొట్టడంతో ఆస్ట్రేలియా ఛేదనను 11 ఓవర్లలోనే తేల్చేసింది. 10 వికెట్ల తేడాతో ఆతిథ్య జట్టు పరాజయం పాలవగా.. మిగిలిన బంతుల (234) పరంగా వన్డేల్లో ఇండియాకు ఇదే భారీ ఓటమి. ఆటలో గెలుపోటములు సహజం. కానీ అగ్రజట్టుగా కొనసాగుతూ కనీస పోటీ ఇవ్వకుండా ఓటమి పాలవటం, నిలకడగా లెఫ్ట్ ఆర్మ్ సీమర్లకు దాసోహం కావటం అత్యంత ఆందోళనకరం.

ఈనాటి బలహీనత కాదు!

ఎడమ చేతి వాటం పేసర్లను ఎదుర్కొవటంలో టీమ్ ఇండియా బలహీనత ఇప్పటిది కాదు. భారత జట్టు ఏండ్లుగా లెఫ్ట్ ఆర్మ్ సీమర్‌ను ఆడేందుకు ఇబ్బంది పడుతోంది. గతంలో చాలా మంది లెఫ్ట్ ఆర్మ్ పేసర్లు భారత బ్యాటర్లపై ఆధిపత్యం ప్రదర్శించారు. ఎడతెగని వర్షంతో రెండు రోజులుగా కవర్లతో కప్పి ఉంచిన పిచ్‌పై దాగి ఉన్న తేమను ఆసీస్ గొప్పగా సద్వినియోగం చేసుకుంది. మ్యాచ్‌కు ముందు పిచ్‌పై కవర్లను తీసేయగా.. తొలుత ఆసీస్ బౌలింగ్ ఎంచుకుంది. ఫుల్ లెంగ్త్ బంతులతో, బంతిని వికెట్ల మీదకు స్వింగ్ చేసిన మిచెల్ స్టార్క్ భారత ఇన్నింగ్స్‌ను శాసించాడు. శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ, కెఎల్ రాహుల్, సూర్యకుమార్‌లను పవర్‌ప్లే లోపే పెవిలియన్‌కు చేర్చి భారత్‌ను కష్టాల్లోకి నెట్టాడు. లెఫ్ట్ ఆర్మ్ సీమర్‌ను ఎదుర్కొనేందుకు రైట్ ఆర్మ్ బ్యాటర్లు ఇబ్బంది పడుతున్న వేళ టీమ్ ఇండియా మేనేజ్‌మెంట్ ప్రణాళికలకు పదును పెట్టలేదు. రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్‌లలో ఒకరిని బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు పంపించి ఉంటే భారత్ ఇన్నింగ్స్ భిన్నంగా సాగేది. కుడి చేతి బ్యాటర్లు తడబడిన చోట.. లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ అక్షర్ పటేల్ అలవోకగా పరుగులు పిండుకున్నాడు. ఓ ఎండ్‌లో అజేయంగా నిలిచాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ రాహుల్ ద్రవిడ్ ఈ విషయంలో పొరపాటు చేశారు. మిచెల్ స్టార్క్‌కు సీన్ అబాట్ తోడవగా భారత్ 117 పరుగులకే కుప్పకూలింది. స్వదేశంలో భారత్‌కు ఇది నాల్గో అత్యల్ప స్కోరు. అయితే, లెఫ్ట్ ఆర్మ్ పేసర్లను ఆడటంలో భారత బ్యాటర్ల బలహీనత కొత్త కాదు. గతంలోనూ (2019 నుంచి) ఆరుగురు సీమర్లు భారత్‌పై 5 వికెట్ల ప్రదర్శనతో చెలరేగారు. అందులో నలుగురు ఎడమ చేతి వాటం పేసర్లు రీసీ టాప్లే, ట్రెంట్ బౌల్ట్, ముస్తాఫిజుర్ రెహమాన్, మిచెల్ స్టార్క్ ఉన్నారు.

వ్యూహం మారితేనే!

2020లో ఆసీస్ వన్డేలో 10 వికెట్లతో, 2021 పాకిస్థాన్ టీ20లో పది వికెట్లతో, 2022లో ఇంగ్లాండ్ 10 వికెట్లతో, 2023లో ఆస్ట్రేలియా వన్డేలో పది వికెట్ల తేడాతో భారత్‌పై ఏకపక్ష విజయాలు సాధించాయి. 2023 ప్రపంచకప్ కౌంట్‌డౌన్ మొదలైంది. ప్రపంచకప్ పోరులో టాప్లే, ట్రెంట్‌బౌల్ట్, ముస్తాఫిజుర్ రెహమాన్, మిచెల్ స్టార్క్ సహా షహీన్ షా అఫ్రిది, మార్కో జాన్సెన్‌లను సైతం భారత్ ఎదుర్కొవాల్సి ఉంది. గతంలో షహీన్ షా, జాన్సెన్‌లు భారత్‌పై రాణించారు. ప్రపంచకప్ సమయంలో వర్షం ప్రభావిత మ్యాచుల్లోనైనా లెఫ్ట్ ఆర్మ్ సీమర్లు భారత్‌కు ప్రమాదకరంగా మారనున్నారు. లెఫ్ట్ ఆర్మ్ సీమర్లను ఎదుర్కొనేందుకు జట్టు మేనేజ్‌మెంట్ మెరుగైన కౌంటర్ ప్రణాళిక సిద్ధం చేయాలి. కనీసం లెఫ్ట్ ఆర్మ్ సీమర్ల దూకుడుకు ముకుతాడు వేసేందుకు బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేసి లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లను ముందుకు పంపించాలి. లేదంటే, లెఫ్ట్ ఆర్మ్ సీమర్ల స్వింగ్‌కు భారత్ రానున్న వరల్డ్‌కప్‌లో భారీ మూల్యం చెల్లించటం తప్పదేమో!.

కివీస్ క్లీన్‌స్వీప్

రెండో టెస్టులో ఇన్నింగ్స్ విజయం

వెల్లింగ్టన్ : శ్రీలంకతో టెస్టు సిరీస్‌ను న్యూజిలాండ్ క్లీన్‌స్వీప్ చేసింది. రెండో టెస్టులో ఇన్నింగ్స్ 58 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన ఆతిథ్య కివీస్.. టెస్టు సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. పేసర్లు మాట్ హెన్రీ (3/44), మైకల్ బ్రాస్‌వెల్ (3/50) మెరవటంతో తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 164 పరుగులకే కుప్పకూలింది. ధనంజయ డిసిల్వ (98), దినేశ్ చండిమాల్ (62), కరుణరత్నె (51), కుశాల్ మెండిస్ (50) రాణించటంతో ఫాలోఆన్‌లో శ్రీలంక 358 పరుగులు చేసింది. అయినా, న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ 580/4 డిక్లేర్డ్‌ను అందుకోలేదు. కేన్ విలియమ్సన్ (215), హెన్రీ నికోల్స్ (200) డబుల్ సెంచరీలతో తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ కొండంత స్కోరు నమోదు చేసింది. హెన్రీ నికోల్స్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలువగా, కేన్ విలియమ్సన్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్నాడు.

క్వార్టర్స్‌లో సాక్షి

ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్స్

న్యూఢిల్లీ : భారత యువ బాక్సర్ సాక్షి దుమ్మురేపింది. ఐబీఏ మహిళల ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్స్ క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లింది. సోమవారం జరిగిన ప్రీ క్వార్టర్స్ పోరులో కజకిస్థాన్ బాక్సర్‌ను చిత్తు చేసిన సాక్షి పసిడి దిశగా మరో పంచ్ విసిరింది. మహిళల 52 కేజీల విభాగంలో సాక్షి 5-0తో ఏకపక్ష విజయం సాధించింది. 2021 ఆసియా చాంపియన్‌షిప్స్‌లో కాంస్యం నెగ్గిన సాక్షి.. ప్రీ క్వార్టర్స్‌లో తన ఎత్తును బలంగా చేసుకుని ప్రత్యర్థి బాక్సర్ జాజిరాను ముప్పతిప్పలు పెట్టింది.

నవచిత్రం



ఐరా, కార్తీక్ రాజు

అంచనాలు పెంచిన టీజర్

నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా నటీ, నటులుగా తెరకెక్కుతున్న సినిమా 'అథర్వ'. మహేష్ రెడ్డి దర్శకత్వంలో సుభాష్ నూతలపాటి నిర్మిస్తున్నారు. విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. అతి త్వరలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో ఈ చిత్ర టీజర్‌ని హీరో ఆకాష్ పూరి, క్లూస్ హెడ్ వెంకన్న, నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డి, స్పై డైరెక్టర్, ఎడిటర్ గ్యారీ, డైరెక్టర్స్ సుశాంత్ రెడ్డి, కనక మామిడి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై విడుదల చేశారు.

ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ, 'టీజర్ అందరిలో ఆసక్తిని రేకెత్తించి, సినిమాపై అంచనాలను పెంచింది' అని అన్నారు. 'క్రైమ్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిన ఈ సినిమాలో ఎమోషన్స్‌తో పాటు లవ్, రొమాన్స్, కామెడీ ఇలా అన్ని కోణాలు ఉన్నాయి' అని దర్శకుడు చెప్పారు. హీరో మాట్లాడుతూ, 'ఈ సినిమా క్లూస్ టీమ్ పై ఉంటుంది. ఇలాంటి సినిమాలు ఖర్చు పెట్టి తియాలంటే ఏ నిర్మాతకైనా గట్స్ ఉండాలి. 50 లక్షలతో క్లూస్ సెట్ వేశారు' అని అన్నారు.

బూతులు, అశ్లీల దృశ్యాలతో రానానాయుడు

సృజనాత్మక పేరిట హద్దులు మిరితే చర్యలు



కరోనా అనంతరం ఓటీటీల వాడకం విపరీతంగా పెరిగింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌ను వాడే వారి సంఖ్య కూడా అధికమైంది. ప్రతి ఒక్కరి దగ్గర నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ వంటి సబ్‌స్క్రిప్షన్స్ ఉన్నాయి. ఓటీటీ కంటెంట్‌కు సెన్సార్ లేకపోవడంతో అసభ్య పదజాలం, మితి మీరిన శృంగారానికి సంబంధించిన సన్నివేశాలు ఎక్కువగా ఉంటున్నాయి. ఫలితంగా ఓటీటీలో వచ్చే కంటెంట్‌పై దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

ఈ నేపథ్యంలో కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌కు హెచ్చరికలు జారీ చేశారు. సృజనాత్మక పేరిట హద్దులు మిరితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొన్ని రోజులుగా ప్రభుత్వానికి విపరీతంగా ఫిర్యాదులు అందుతున్నాయి. ఇకపై సృజనాత్మక పేరిట అసభ్య పదజాలాన్ని వాడితే సహించేది లేదు అని అనురాగ్ ఠాకూర్ తీవ్రంగా స్పందించారు.

ఇదిలా ఉంటే, ఇటీవల వెంకటేష్, రానా కలిసి నటించిన 'రానానాయుడు' వెబ్‌సిరీస్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సిరీస్ మొత్తం బూతులు, అసాధరణ అశ్లీల దృశ్యాలు ఉన్నాయని, ఇలాంటి సిరీస్‌లో మంచి ఫ్యామిలీ ఇమేజ్ ఉన్న వెంకటేష్ ఎలా నటించారని?, అసలు అలాంటి బూతులు ఆయన నోటి నుంచి ఎలా వచ్చాయని సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. వీటికి స్పందించి రానా ఇప్పటికే క్షమాపణలు తెలిపారు. ఈ సిరీస్‌పై నెటిజన్లే కాదు సీనియర్ నటీనటులు సైతం తీవ్రంగా మండిపడుతున్నారు.

ఇటీవలే విడుదలైన ఓ తెలుగు ఓటీటీ సిరీస్ చూసిన తర్వాత.. ఓటీటీలలో వచ్చే కంటెంట్‌కి కూడా కఠినమైన సెన్సార్ విధానం ఉండాలని అర్థమైంది. మహిళా వ్యతిరేకత తీవ్రమై ఉద్యమాల చేసే వరకు తెచ్చుకోకుండా ఉంటారని అనుకుంటున్నా. **- విజయశాంతి**

నేను ఓటీటీలో రీసెంట్‌గా ఓ సిరీస్ చూశాను. ఆల్ మోస్ట్ అది బ్లూ ఫిల్మే. ఓటీటీల్లో ఇలాంటివి అవసరమా?, పైగా మంచి ఇమేజ్ ఉన్న నటీనటులు నటించడమేంటి?, చెత్త కంటెంట్‌లతో మన సంస్కృతి, సాంప్రదాయాలు ఖూనీ చేస్తున్నారు. ఈ సిరీస్‌ని ఓటీటీ నుంచి తొలగించాలని కోరుతున్నా. ఓటీటీకి కూడా కచ్చితంగా సెన్సార్ చేయాల్సిందే. **- శివకృష్ణ**

దాని గురించి ఇప్పుడే.. చెప్పకూడదు

రవితేజ తాజాగా నటిస్తున్న చిత్రం 'రావణాసుర'. సుధీర్ వర్మ దర్శకుడు. యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్, ఆర్ టీ టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 7న సమ్మర్ స్పెషల్‌గా ఈ సినిమా గ్రాండ్‌గా థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రంలోని కథానాయికల్లో ఒకరైన దక్షా నాగర్కర్ మీడియాతో ముచ్చటించారు. 'ఈ సినిమా కోసం నన్ను నిర్మాత అప్రోచ్ అయ్యారు. నా పాత్ర, లుక్ గురించి చెప్పారు. చాలా ఎగ్జైటింగ్‌గా అనిపించింది. దర్శకుడు సుధీర్ వర్మ వర్క్ అంటే నాకు చాలా ఇష్టం. రవితేజ సినిమాలో భాగం అవ్వడం హ్యాపీ. ఇందులో నా పాత్ర గురించి ఇప్పుడే చెప్పకూడదు. ఇప్పటికైతే సస్పెన్స్. నటన విషయానికి వస్తే.. పెర్ఫార్మెన్స్‌కి చాలా స్కోప్ ఉండే పాత్ర చేశాను. క్రైమ్ థ్రిల్లర్ చేయడం నాకు కొత్త. 'హోరాహోరి'లో మెంటల్ డిస్టర్బ్‌గా ఉండే అమ్మాయిగా, 'హుషారు'లో దిల్ చాహ్‌తా హై తరహా పాత్ర, అలాగే 'జాంబిరెడ్డి'లో చేసిన పాత్రలతో పోలిస్తే ఇందులో చేసిన పాత్ర చాలా భిన్నంగా ఉంటుంది. ఇందులో నా పాత్రని చూసి సర్‌ప్రైజ్ అవుతారు. సుధీర్ వర్మ చిత్రాలు చాలా డిఫరెంట్‌గా ఉంటాయి. ఆయన ఈ కథని నెరేట్ చేస్తున్నప్పుడే ఒక మంచి సినిమా చూసిన అనుభూతి కలిగింది. ఇందులో చాలా మంది హీరోయిన్స్ ఉన్నారు కదా..! మీ పాత్రకు సరైన ప్రాధన్యత ఉందా అని చాలా మంది అడుగుతున్నారు. అయితే నాకు మాత్రం అలా ఏం అనిపించలేదు. నాకు ఒక పాత్ర ఇచ్చారు. ఆ పాత్రకి ఎంత న్యాయం చేయగలనో అనే దానిపైనే ఫోకస్ చేశాను. నా పాత్రని బాగా ఇన్వాల్వ్ అయి చేశాను. నా పాత్రకు మంచి పేరొస్తుంది.



దక్షా నాగర్కర్

థ్రిల్ చేసే అన్వేషి

విజయ్ ధరణ్ దాట్ల, సిమ్రాన్ గుప్తా, అనన్య నాగళ్ల హీరో, హీరోయిన్లుగా రూపొందుతున్న చిత్రం 'అన్వేషి'. అరుణ శ్రీ ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై వి.జె.ఖన్నా దర్శకత్వంలో టి.గణపతి రెడ్డి నిర్మిస్తున్నారు. సోమవారం ఈ సినిమా నుంచి 'ఏదో ఏదో కలవరం' అనే పాటను భీమ్స్ సిసిరోలియో రిలీజ్ చేశారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలోని ఈ పాటను చైతన్య వర్మ రాశారు. అనురాగ్ కులకర్ణి, దీప్తి ప్రశాంతి పాటను ఆలపించారు.

ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, 'ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో నడిచే సినిమా ఇది. చైతన్ భరద్వాజ్ సంగీతపరంగా మంచి ఎఫర్ట్ పెట్టారు' అని తెలిపారు. 'మా డైరెక్టర్ మంచి కథ, స్క్రీన్‌ప్లేతో చేశారు. షూటింగ్ అంతా పూర్తయ్యింది. మే రెండో వారంలో రిలీజ్ చేస్తాం. చైతన్ భరద్వాజ్ అద్భుతమైన పాటను ఇచ్చారు. ప్రేమ్ రక్షిత్ చక్కటి డాన్స్ కంపోజ్ చేశారు. మా బ్యానర్‌కి ఈ సినిమా మైల్ స్టోన్‌గా నిలుస్తుంది' అని నిర్మాత తెలిపారు.



విజయ్ ధరణ్, సిమ్రాన్ గుప్తా

అద్భుతమైన ప్రేమకథ

బ్లాక్ ఏంట్ పిక్చర్స్, శ్రీనాథ కథలు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'ప్రభుత్వ జూనియర్ కళాశాల'. ప్రణవ్ సింగంపల్లి, షగ్న శ్రీ వేణున్ జంటగా శ్రీనాథ్ పులకురం దర్శకత్వంలో భువన్ రెడ్డి కొవ్వూరి నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర గ్లింప్స్‌ను తెలంగాణ మంత్రి మల్లారెడ్డి ఆన్‌లైన్‌లో రిలీజ్ చేశారు. అనంతరం ప్రసాద్‌ల్యాబ్‌లో హీరో సాగర్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ,'దర్శకులు శ్రీనాథ్‌తో నా జర్నీ 'కృష్ణారావ్ సూపర్‌మార్కెట్' సినిమాతో ప్రారంభమైంది. మంచి ప్యాషన్ ఉన్న దర్శకుడు శ్రీనాథ్. ఇదొక అద్భుతమైన ప్రేమ కథ.. అందరినీ కదిలించే కథ' అని చెప్పారు. 'ఇది రాయలసీమలోని పుంగనూరు అనే గ్రామం బ్యాక్ డ్రాప్‌గా జరిగే ఇంటర్మీడియట్ టీనేజర్స్ బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ. కో-డైరెక్టర్ వంశీ, సంగీత దర్శకుడు కార్తిక్, మా నిర్మాత నాకెంతో సహకరించారు' అని దర్శకుడు చెప్పారు.



ప్రణవ్, షగ్న శ్రీ వేణున్

తొలిసారి ఇలాంటి పాత్ర చేశా..

హీరో విశ్వక్ సేన్ నటించిన తొలి పాన్ ఇండియా చిత్రం 'దాస్ కా ధమ్కీ'. ఈ చిత్రానికి దర్శకుడు, నిర్మాత కూడా ఆయనే. నివేదా పేతురాజ్ నాయికగా నటించిన ఈ చిత్రం ఈ నెల 22న ఉగాది కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ నివేదా పేతురాజ్ మీడియాతో ఈ సినిమా విశేషాలను షేర్ చేసుకున్నారు.

- విశ్వక్‌తో 'పాగల్' చేస్తున్నప్పుడే 'ఓరి దేవుడా'కి కాల్ వచ్చింది. కానీ ఆ పాత్ర నాకు సరిపోదని భావించాను. తర్వాత ఈ స్క్రిప్ట్ విన్నాను. చాలా నచ్చింది. చాలా యూనిక్ కథ. విశ్వక్ సేన్ డైరెక్షన్ చేయడంతో మరింత స్పెషల్‌గా మారింది.
- ఇలాంటి పాత్రలో నేను గతంలో కనిపించలేదు. కెరీర్‌లో మొదటిసారి ఇలాంటి పాత్ర చేశాను. డ్యాన్సులు చేయడం కొత్తగా అనిపించింది. చాలా గ్లామరస్ రోల్. బాగా ఇష్టపడి చేశాను.
- హీరో, నిర్మాత, దర్శకత్వం ఇలా మూడు బాధ్యతలను విశ్వక్ తీసుకుని పూర్తి న్యాయం చేశారు. ఇక దర్శకుడిగా అయితే విశ్వక్ ఎనర్జీ చాలా గొప్పగా అనిపించింది. త్రివిక్రమ్ శ్రీనివాస్ తర్వాత అంత ఎనర్జీ ఉన్న దర్శకుడిని విశ్వక్‌లోనే చూశాను.
- ఇదొక మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్. విశ్వక్ కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ వచ్చే సినిమా అవుతుంది. అలాగే తన కెరీర్‌లో మైల్ స్టోన్ మూవీగానూ నిలుస్తుంది. ఈ సినిమాకి ప్రధాన బలం కథ. తర్వాత నటీనటులు. రావు రమేష్ చాలా అద్భుతంగా చేశారు. అలాగే మ్యూజిక్ కూడా ప్రధాన బలం. ఇప్పటికే పాటలు సూపర్ హిట్ అయ్యాయి.నాకూ దర్శకత్వం చేయాలనే ఉంది. అయితే ఇప్పుడే కాదు. నటనతో పాటు బిజినెస్‌పై కూడా దృష్టి పెడుతున్నా. చెన్నైలో ఓ రెస్టారెంట్‌ని ఇప్పటికే ప్రారంభించా.



నివేదా పేతురాజ్

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886